ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, ఆగస్టు 27, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము VI నంబరు 6

విరోధినామ సంవత్సర బాధ్రపద శు.7

**THURSDAY, THE 27TH AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME VI, NO.6**

**5 BHADRA, 1931 S.E.**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### గురువారం, ఆగస్టు 27, 2009

విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః
విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

4. సభా సమక్షంలో పెట్టిన పత్రాలు ః

5. లఘుచర్చ ః
విషయము: తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్వహణ, తీర్థయాత్రీకులకు సౌకర్యాలపై చర్చ (అనుబంధము)ః

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు 27వ తేది, గురువారము**

తొమ్మిదవ సమావేశపు పద్దెనిమిదవరోజు

( సభ ఉదయం **10.00** గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )

## సభాకార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు, దాడి వీరభద్రరావు గారు, మరికొంతమంది సభ్యులు తమ అడ్జర్నమెంట్ మోషన్స్ చర్చకు తీసుకోవల్సిందిగా కోరసాగారు.)

మిస్టర్ ఛైర్మన్ :- నాగేశ్వరరావు గారూ, I have seen. No adjournment motion deserved discussion. It has become a routine. వీరభద్రరావు గారూ, ఈ రోజు 5 అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) :- అధ్యక్షా, మరో 3 రోజులలో సెషన్స్ అయిపోతున్నాయి ఇంకా చర్చించవలసిన సబ్జెక్ట్స్ చాలా ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు మెన్షన్ చేస్తే కనీసం ఏదో ఒక రూపంలో అయినా మీరు అనుమతిస్తారన్న ఆశతో మేము మెన్షన్ చేస్తున్నాము. అధ్యక్షా, ప్రస్తుత ప్రభుత్వం అవినీతి నిర్మూలన గురించి చాలా కట్టుబడి ఉందని అంటున్నారు. ఏసీబీ, విజిలెన్స్, లోకాయుక్త సంస్థలన్నింటిని ఇంకా పటిష్టం చెయ్యాలి. ప్రతి డిపార్టుమెంట్‌లో విజిలెన్స్ డిపార్టుమెంట్లు ఉన్నాయి. వాటిని కూడా పటిష్టం చేయడానికి తగినటువంటి చర్యలు తీసుకోవాలని గతంలో మేము ప్రశ్న వేయడం జరిగింది. అనివార్య కారణాలవలన ఆ ప్రశ్నని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది.

MR. CHAIRMAN :- At your request.

శ్రీ దాడి వీరభద్రరావు :- అవునండి. విశాఖపట్టణం వెళ్ళడం వలన ఆ రోజు ...

మిస్టర్ ఛైర్మన్ :- మీ రిక్వెస్ట్ వలన క్వశ్చన్ పోస్ట్ పోన్ అయింది. ఇప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్‌తో వచ్చారు... మీరే చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు :- సార్, నేను విశాఖపట్టణం వెడుతున్నానని తమతో చెప్పాను. మీరు అనుమతించారు. దానిని ఏదో విధంగా...

మిస్టర్ ఛైర్మన్ :- నేను అనుమతించాను. I will allow LCQ.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్‌ని తిరిగి పోస్ట్ చెయ్యాలి, ఏ కారణం చేతో ఆ క్వశ్చన్ పోస్ట్ అవలేదు. కావున ఏదో ఒక రూపంలో చర్చకు అనుమతించండి. ప్రభుత్వానికి కూడా ఈ సబ్జెక్టు మీద ఇంట్రెస్ట్ ఉంది. ఎందుకంటే అవినీతి నిర్మూలన కోసం వీటన్నింటిని strengthen చెయ్యాలంటున్నారు కావున వారు ఎలా strengthen చేస్తున్నారో ఒకసారి చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) :- అధ్యక్షా, గత 4,5రోజులుగా వర్షాలు పడుతున్నాయి, చాలా సంతోషం. కానీ కరవు మండలాలు, జిల్లాలు ప్రకటిస్తామని ప్రభుత్వం పదే పదే చెప్పడం జరుగుతోంది. క్యాబినెట్ సమావేశాలలో కరవుకు సంబంధించి చర్చించారు కానీ, కరవు మండలాలను ప్రకటించలేదు. తద్వారా మనకు కేంద్రం దగ్గర కొంత నష్టం జరుగుతుందనేటటువంటి అభిప్రాయంతో ఉన్నాము. దయచేసి ఇప్పుడైనా ప్రకటన చేస్తే మంచిదని మా కోరిక.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) :- అధ్యక్షా, నేను కూడా అవినీతికి సంబంధించిన అంశాలే చర్చించాలని కోరుతున్నాను. ఈ సెషన్స్‌లో అవినీతికి సంబంధించిన విషయం ప్రస్తావనకే రాలేదు. అవినీతి లేకుండా ఏ పనీ జరగడం లేదు. అవినీతి దేశ ప్రతిష్టకు మచ్చ అనేది మన దేశ ప్రధానే అన్నారు.

మిస్టర్ ఛైర్మన్ :- ప్రతి ఇంట్లోనూ ఉంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, అవినీతి మీద నిరంతరం చర్చ జరగాలి. చర్చ జరిగితే అవినీతిని నివారించడానికి అవకాశం కల్గుతుంది. క్రిందటి శాసన సభ సమావేశాలలో శ్రీ ఎలుగుబండి సూర్యనారాయణ, శ్రీమతి సరసాదేవి అవినీతికి సంబంధించి చర్చలు జరిగాయి. అధ్యక్షా, కావున అవినీతికి సంబంధించి చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) :- అధ్యక్షా, కరవు గురించి మేము కూడా ఇచ్చాం. రెండవది కరవుకు సంబంధించి మన వంతు సహాయం చెయ్యాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ :- అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి చెప్పండి.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, సభలో ప్రొసీడింగ్స్‌ను సస్పెండ్ చేసి, టీచర్లకు సంబంధించి చర్చించాలి. ఇది సుమారు 3 లక్షల మంది టీచర్లకు సంబంధించిన విషయం. శ్రీ రాజశేఖర్‌రెడ్డిగారు అండగా ఉన్నా మాకు ఇలా జరిగితే, ఎలా పనిచేస్తాము? అధ్యక్షా, క్రొత్త ఉద్యోగాలు ఇవ్వకపోయినా, ఉన్నవాటిని తీసివేస్తామంటే ఎవరన్నా ఒప్పుకుంటారా? 302 జీవో ప్రకారం ఎన్నో సంవత్సరముల నుంచి జూనియర్ లెక్చరర్స్‌కు ప్రమోషన్లు ఇవ్వాలని, జీవో ఉన్నది. క్రొత్త జీవో కోసం నిన్న సభలో విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రిగారి అనుమతితో ఆర్డర్ ఇస్తామని చెప్పారు. కానీ అధికారులు తప్పుదోవపట్టిస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) :- అధ్యక్షా, మంత్రిగారు నిన్నటిరోజునే టీచర్లకు సంబంధించిన విషయమ్మై రిప్లై వస్తుందన్నారు కానీ ఇంతవరకూ రిప్లై రాలేదు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ :- నిమిషాల మీద ఎక్కడవుతుంది? We will take up that matter. First of all you allow the business later we will discuss.

(అంతరాయం)

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, టీచర్లకు సంబంధించి నష్టం జరుగుతున్నదని అడుగుతుంటే, నిమిషాల మీద అంటారేమిటి?

శ్రీ పి. సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) :- అధ్యక్షా, సెప్టెంబరు 2008వ సంవత్సరంలో టీచర్లకు సంబంధించిన విషయమ్మై ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, మా హక్కులను ఎందుకు తీసివేస్తారు? క్రొత్తవి ఇవ్వకపోయినా ఫరవాలేదు, ఉన్నవాటిని తియ్యకండి.

ఉ.10.10

MR.CHAIRMAN : We will take up this matter, but not now. Please take your seat.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మేము వెల్‌లోకి వస్తాము. మమ్మల్ని సస్పెండ్ చేయండి. రాత్రంతా నిద్ర పట్టలేదు. మాకు ఆవేదన ఉంది.

శ్రీ పి.సుధాకర్ రెడ్డి : నిన్న మూడు గంటలకు సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. సమావేశం జరపలేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మేము ప్రభుత్వానికి అండగా ఉన్నాము. అయినా, మాకు న్యాయం చేయడం లేదు. అధికారులు మంత్రుల్ని తప్పు దోవ పట్టిస్తున్నారు. ఇది ప్రివిలేజ్ కిందకు వస్తుంది. మమ్మల్ని సస్పెండ్ చేసి, సభను నడుపుకోండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. ఎందుకంటే మంత్రిగారు నిన్న చాలా స్పష్టంగా సమాధానం చెప్పారు. మధ్యాహ్నం మూడు గంటలకు మీటింగ్ పెడతామన్నారు. అబెయన్స్ ఆర్డర్స్ ఈవేళ ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. మరి ఏ కారణం చేతనో మీటింగ్ పెట్టలేదు. ఆ కారణం తెలుపవలసి ఉంది. వారు ఇచ్చిన హామి ప్రకారం ఆ అబెయన్స్ ఆర్డర్స్‌ను ఈవేళ ఈ హౌజ్‌లో పెట్టాలి. అలా పెట్టలేదు కాబట్టి సభా హక్కుల ఉల్లంఘనగా ట్రీట్ చేయవలసిందిగా కోరుతున్నాను. లేదా మంత్రిగారి చేత

స్టేట్‌మెంట్ ఇప్పించండి. అబెయన్స్ ఆర్డర్స్‌ను ఈరోజు ఇష్యూ చేయించి, దాన్ని హౌజ్‌లో సర్క్యులేట్ చేయమనండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (వ్యవసాయ శాఖామంత్రి) : మీ ద్వారా గౌ.సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. నిన్న నేను హౌజ్‌లో లేను కాబట్టి మంత్రిగారు ఏం చెప్పారో తెలియదు. అయితే నేను సంబంధిత మంత్రితో మాట్లాడుతాను. ఇప్పటికే పదిహేను నిమిషాలు వృధా అయింది. అజెండాలోని అంశాల్ని మనం చర్చించుకోవలసిన అవసరం ఉంది. అయితే సభ్యులు చెప్పిన అంశాన్ని ఏ రూపంలో మీరు అలా చేసినా, డిస్కస్ చేయడానికి ప్రభుత్వం తయారుగా ఉంది. నిన్నటి రోజున మంత్రిగారు ఏదయితే కమిట్ అయ్యారో దానికి సంబంధించి సంబంధిత మంత్రిగారితో మాట్లాడిస్తాము. దయచేసి అజెండాలోకి పోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : మినిస్టర్‌గారిని టీ బ్రేక్‌లో పిలిపించండి.

## <u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు</u>

## <u>గుంటూరు జిల్లా, మంగళగిరిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి</u>

ప్రశ్న నంబరు 161 (2909)

సర్వశ్రీ డా.రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు), కె.ఎస్.లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) :

గౌ.వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ)గుంటూరు జిల్లా మంగళగిరిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా;

(ఆ)అయితే, దానిని ఎప్పటిలోగా ఆరంభించడమవుతుంది?

వైద్య, విద్యా శాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి):

(అ) అవునండీ.

(ఆ) ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్య విధానాన్ని అనుసరించే సాధ్యాసాధ్యతలను పరిశీలించడమవుతున్నది.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారికి మంగళగిరిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయబోతున్నందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అయితే దాన్ని ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యంలో ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్లుగా చెప్పారు. ప్రభుత్వ–ప్రయివేటు భాగస్వామ్యంలో కాకుండా, ప్రభుత్వ రంగంలోనే దాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే అక్కడ ప్రభుత్వానికి చెందిన దాదాపు 200 ఎకరాల విలువైన భూమి ఉంది. నేషనల్

హై వేకు దగ్గరగా ఉంది. కాబట్టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రభుత్వ రంగంలోనే అక్కడ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడిగేది, మంగళగిరి వద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కడతామని ముఖ్యమంత్రిగారే స్వయంగా హామి ఇచ్చారు. అయితే దాన్ని ఖచ్చితంగా ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని కోరుతున్నాను. అక్కడ 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది.

శ్రీ మహమ్మద్ జానీ (డిప్యూటీ చైర్మెన్) : అధ్యక్షా, సి.ఎం.గారు ప్రామిస్ చేశారు అక్కడ ప్రభుత్వ రంగంలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తామని. అక్కడి స్థలం ప్రభుత్వానిది. అక్కడ హాస్పిటల్ నిర్మించినట్లయితే, విజయవాడ, తెనాలి, గుంటూరు పట్టణాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పక్కనే హెల్త్ యూనివర్సిటీ కూడా ఉంది. కాబట్టి ప్రభుత్వ రంగంలో వస్తే బాగుంటుంది, ఆ విధంగా చేయమని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి) : అధ్యక్షా, మంగళగిరి వద్ద టి.బి. హాస్పిటల్ ఉంది. అది చాలా ప్రసిద్ధి చెందిన హాస్పిటల్. అందులో అనేక ఎకరాల భూమి ఉంది. ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ భూమి మీద ఇంతవరకు ఎవరూ కన్ను వేయకపోవడానికి కారణం, ఎప్పటికైనా ఆ స్థలంలో పెద్ద హాస్పిటల్ వస్తుందనే ఆశతో అక్కడి ప్రజలు ఉన్నారు. అలాగే ముఖ్యమంత్రిగారు పలు దఫాలు గుంటూరు జిల్లా పర్యటనకు వచ్చినపుడు పార్టీలకతీతంగా గుంటూరు జిల్లా ప్రజలు కోరుతూ వచ్చారు అక్కడ ప్రభుత్వ రంగంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టమని. కాబట్టి మీరు ఆ విలువైన భూమిని ప్రయివేటు పరం చేయకండి. ఎవరికో కట్టబెట్టే ప్రయత్నం చేయకండి. ఆ స్థలంలో ప్రభుత్వమే హాస్పిటల్ కట్టాలి, అది ప్రజలకు ఉపయోగపడాలి. ఆ స్థలం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని కోరుకుంటున్నాము. ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడానికి వీల్లేదు. ఒకవేళ అటువంటి ప్రతిపాదన కనుక ప్రభుత్వం దగ్గర ఉంటే, దాన్ని ప్రతిఘటిస్తామని చెపుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, గుంటూరు చెస్ట్ హాస్పిటల్‌లో 120 ఎకరాల స్థలం ఉంది. అందులో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి 30 ఎకరాల ఇవ్వాలని, మిగిలిన భూమిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. అవసరమైన నిధుల సేకరించి, దీని ప్రభుత్వ –ప్రయివేటు భాగస్వామ్యంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలనే ప్రతిపాదన ఉంది. ఈ పద్ధతిలో హాస్పిటల్ నిర్మిస్తే, మేయిన్‌టెనెన్స్ బాగుంటుంది. వాళ్లు బాగా ఇంటరెస్టు, కేర్ తీసుకుంటారనే ఉద్దేశ్యంతో బహుశా ఇటువంటి ప్రతిపాదన చేసి ఉండొచ్చు. ఈనాడు ప్రజలకు కావలసింది మంచి హెల్త్ కేర్, దానితోపాటు తక్కువ రేట్లతోనే వైద్యం అందించడం. ఆ విధంగా ఉండే విధంగా నిబంధనలు పెడతాము.

శ్రీ మహమ్మద్ జానీ : మేము అడిగింది ఒకటి, మీరు చెపుతున్నది ఒకటి. ప్రభుత్వ రంగంలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టాలని మేము అడుగుతున్నాము. 200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఒక్కొక్క ఎకరం అయిదు కోట్ల రూ.ల వరకు విలువ చేస్తుంది.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : ప్రస్తుతం ఉన్న హాస్పిటల్‌కు సంబంధించి మొత్తం ల్యాండ్ మనం తీసుకోవడం లేదు. ఎంత అవసరం ఉందో, అంతే ల్యాండ్ తీసుకుంటున్నాము. అయితే ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్యంలో హాస్పిటల్

నిర్మించినా, అది ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుంది. ప్రభుత్వమే మేనేజ్‌మెంట్ చేస్తుంది. కాకపోతే ఆ హాస్పిటల్‌లో మన పేషెంట్లకు కావలసింది సౌకర్యాలు. ఆ హాస్పిటల్‌కు వెళ్లిన ప్రతి పేషెంటుకు మంచి ట్రీట్‌మెంట్ అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ ఆలోచన తప్ప, మరో ఉద్దేశ్యం లేదు. మీరు చెపుతున్నట్లుగా 200 ఎకరాలు అక్కడ లేదు, 120 ఎకరాలు మాత్రమే ఉంది.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, అక్కడ ప్రస్తుతం చెస్ట్ హాస్పిటల్ పనిచేస్తున్నదా? బెజవాడలో ఉన్న హెల్త్ యూనివర్సిటీకి అక్కడ ల్యాండ్ ఇచ్చుకోవాలి కాని, ఇక్కడ ఇవ్వవలసిన అవసరం ఏమిటి? అలాగే 120 ఎకరాలు ఉన్నా, దాన్ని ఇతర ప్రయోజనాలకు వాడకుండా, కేవలం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కే కేటాయించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారికి తమకు ఇష్టమైన సమాధానం చెప్పే హక్కు ఉంది. నేనేమి కాదనడం లేదు. కాని ప్రభుత్వ రంగంలో కాకుండా, ప్రయివేటు వ్యక్తుల్ని ఇన్‌వాల్వ్ చేస్తే బాగుంటుంది, మేనేజ్‌మెంట్ బాగుంటుంది, ఇతర సౌకర్యాలు బాగుంటుయని మంత్రిగారు చెపుతున్నారు.

ఉ.10.20

దయచేసి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవడానికే ఇటువంటి ఆలోచనలు చేస్తున్నదా ? ఎందుకింత ప్రేమ ప్రైవేటు వారంటే ?

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, 4 సంవత్సరాల క్రితం కృష్ణా జిల్లాలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పెడతామని అన్నారు. కాని ఇంత వరకూ పెట్టలేదు.

MR.CHAIRMAN: I am not allowing. ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఎట్లా ? క్వశ్చన్ మంగళ గిరికి సంబంధించింది.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : నేను చెప్పేది కొంచం వినండి. కృష్ణా జిల్లాకు సంబంధించిన ఆసుపత్రినే గుంటూరు జిల్లాలో పెడతారని అంటున్నారు. అట్లా కాకుండా ఎవరి జిల్లాలో వారికి సెపరేటుగా పెట్టమనండి. మాకు మా జిల్లాలో సెపరేటుగా పెట్టమని అడుగుతున్నాము.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ, ఆసుపత్రి ఎవరు కట్టినా, ప్రభుత్వ ఆధీనంలోనే వుంటుందని చెప్పారు. గవర్నమెంట్ ఆధీనంలో వుండి, ప్రైవేటు భాగస్వామ్యంలో వున్నపుడు, వారు వార్డులు క్లీన్ చేయడం వంటివి రైల్వే స్టేషన్‌లో పెట్టినట్లుగా భావించడానికి కాదు. గవర్నమెంటులో వుండాలి. మన నిమ్స్ కాని, స్విమ్స్ కాని, గుంటూరు ఆసుపత్రి కాని, అద్భుతంగా పని చేస్తున్నాయి. ఢిల్లీలో వుండే ఎఐఐఎంఎస్ అద్భుతంగా పని చేస్తున్నది. గవర్నమెంటులో వుంటే బాగా పని చేయవనే భావనను ముందర వదిలిపెట్టండి. ప్రైవేటు వారు మీకు కావాలనుకుంటే, రూమ్స్ కట్టి ఇవ్వమనండి, మెషినరీని ఇవ్వమనండి.

శ్రీ పి. సుదర్శన రెడ్డి : ఇది సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి. జిల్లాకు ఒకటని కాకుండా అక్కడ అవసరాన్ని బట్టి పెడుతున్నది ఇది. ప్రతి జిల్లాలో హాస్పిటల్స్ వున్నాయి. అది కాకుండా అదనంగా మనం ఇస్తున్నాము. దానిని

దృష్టిలో పెట్టుకుని, అక్కడ వున్న పాప్యులేషన్‌ను బట్టి మంగళగిరిలో పెడితే బాగుంటుందని డిసైడ్ చేసారు. చెస్ట్ ఆసుపత్రిలో అవుట్ పేషంట్లను మాత్రమే చూస్తున్నారు. ఇప్పుడు మెరుగైన సేవలు అందించడం కోసం పిపిపి ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతున్నది. ఏది ఏమైనా ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్యం కోసం, ఆసుపత్రి బాగా పని చేయడం కోసం ఆ ప్రతిపాదనలను పెట్టడం జరుగుతున్నది. దానిని గవర్నమెంట్ మేనేజ్ చేస్తుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, మీరు శాటిస్‌ఫై అయితే మేము వదిలేస్తాము.

మిస్టర్ చైర్మన్ : అది గవర్నమెంటు పాలసీ. గవర్నమెంటు కావాలని ప్రైవేటు పార్ట్‌నర్‌ను తీసుకుంటున్నది.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : గవర్నమెంటు కంటే ప్రైవేటు వారు బాగా చేస్తారని చెప్పమనండి.

మిస్టర్ చైర్మన్ : మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రి గారు పిపిపి ని సరిగ్గా చూసారో లేదో తెలియదు. పిపిపి పద్ధతిలో అంటే, 25 సంవత్సరాలకు, 30 సంవత్సరాలకు యాజమాన్యం ఇచ్చి, ఆ తరువాత తీసేసి, ట్రాన్స్‌ఫర్ చేసే విధానం వుంటుంది. మంత్రి గారు చెప్పేది వెంటనే ప్రభుత్వానికి ఏ మాత్రమూ అజమాయిషీ వుండదు. మరొక పదేళ్లయిన తరువాత ఆ ల్యాండ్ వాల్యూను కట్టి తీసేసుకుంటామని అని వారు తీసేసుకునే ప్రమాదం వుంది, మనకు టోటల్‌గా పోయే ప్రమాదం కూడా వుంది. మంత్రి గారి సమాధానంలో వారికే క్లారిటీ లేదు. ప్రభుత్వానికి అజమాయిషీ చేయడానికి అవకాశం వుంటుందని మంత్రి గారు అనుకుంటున్నారు. ఈ పిపిపి ని ఏ కండిషన్స్‌లో అగ్రిమెంట్ కుదుర్చుకున్నారో చెప్పమనండి.

డా. రాయపాటి శ్రీనివాస్ : సర్, ఈ ప్రపోజల్‌కు సంబంధించినంత వరకూ పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోనే చేస్తే బాగుంటుందని మా అందరి అభిప్రాయం . ప్రైవేటు సెక్టారులో ప్రక్కనే ఎన్ఆర్ఐ ఆసుపత్రి వుంది. అక్కడ సూపర్‌స్పెషాలిటీస్, కార్డియక్ సర్జరీ అన్నీ జరుగుతున్నాయి. అక్కడ విలువైన చాలా పెద్ద భూమి వుంది. కాబట్టి ఇది గవర్నమెంటు కంట్రోలులో వుండేలా కార్యక్రమాన్ని రూపొందిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. నాగేందర్ (ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామంత్రి) : థాంక్ యు సర్. మంగళగిరి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి, దాని మోడాలిటీస్ ఏమిటి, గవర్నమెంట్ కుదుర్చుకున్న పిపిపి అగ్రిమెంట్ కండిషన్స్ ఏమిటని అడుగుతున్నారు. ఇదెలా వుందంటే, ఆలూ లేదు, చూలూ లేదు, కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా వుంది.

(శ్రీమతి నన్నపనేని రాజకుమారిచే అంతరాయం)

This is an initial stage only. Let me complete.

(తిరిగి అంతరాయం)

So far we have not finalized anything. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. In the larger interest of the public we are trying to get that Hospital. ఇంకా మొడాలిటీస్ ఫైనల్ కాలేదు. ఫైనల్ కాక ముందే మీకు చెప్పాలంటే, బయటకు రాంగ్ సిగ్నల్స్ వెళతాయి. We are trying to get such a big Hospital in a particular district, let all the Hon'ble Members cooperate for this.

(తిరిగి అంతరాయం)

ఎందుకంటే, in the larger interest of the public ఇది కడుతున్నారు. ఇప్పుడే మంత్రి గారు చెప్పారు. 30 సంవత్సరాల తరువాత బిఒటి అనే పద్ధతిలో ఏదయితే చేస్తున్నారో ..

(తిరిగి అంతరాయం)

When I am saying something you should have some patience. ఈ మోడాలిటీస్ ఫైనల్ కాలేదు కాబట్టి, definitely he will bring to the notice of each and every Hon'ble Member. అందువల్ల ప్రతి దానినీ పొలిటికలైజ్ చేసే యాంగిల్‌లో చూడకండి.

(తిరిగి శ్రీమతి నన్నపనేని రాజకుమారిచే అంతరాయం)

That is what we are trying. బిఒటి సిస్టమ్ ఏదైతే వుందో, 30 సంవత్సరాల తరువాత, there is every possibility గవర్నమెంట్ ఏ మొడాలిటీ పెట్టిందో, దాని ప్రకారం, definitely the Government will take over అల్టిమేట్‌గా క్లాజెస్ పెట్టినపుడు if you want any specific clauses to be put into that, we will definitely put.

శ్రీ మహ్మద్ జానీ : అందరం అడిగింది, ప్రైవేటు భాగస్వామ్యం వద్దు, ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని. ప్రక్కనే ఎన్ఆర్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వుంది, చాలా చక్కగా పని చేస్తున్నది. ముఖ్యమంత్రి గారు ఏదైతే ప్రామిస్ చేసారో, దాని ప్రకారంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అక్కడ వుండాలి. 200 ఎకరాల భూమి వుంది. ఒక్కొక్క ఎకరం రూ. 5 కోట్లు ఖరీదు చేస్తుంది. అందువల్ల ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. మాకు ప్రైవేటులో అక్కరలేదు. జిల్లాలో అందరు ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు అదే అడుగుతున్నాము. గవర్నమెంటు ఆసుపత్రి కావాలి, ప్రైవేటు ఆసుపత్రి అక్కరలేదు.

SRI D.NAGENDER: Money has to be released from the Health & Family Welfare Department.

మిస్టర్ చైర్మన్ : మీరు పరిశీలించండి.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి. ఏది బాగుంటే అది చేస్తాము. ఇంకా దాని గురించి ఆలోచిస్తున్నాము. ఇది పెద్దల సభ. మీరందరూ మంచి సలహాలు ఇచ్చినట్లయితే వాటిని పరిగణనలోకి తీసుకుంటాము.

శ్రీ మహ్మద్ జానీ : సారీ సర్. ' పెద్దల సభ ' అని సభనే వెక్కిరిస్తున్నారు. మొత్తం సభనే మంత్రి గారు అగౌరవ పరుస్తున్నారు. ఇది సభకే అగౌరవం . మేము అడ్వైజ్ చేసాము. మీరు పరిశీలించండి. అంతే కాని పెద్దల సభ అని అగౌరవ పరచకూడదు.

శ్రీ డి. నాగేందర్ : పెద్దల సభ అనన్న మాటలో తప్పేముంది ?

MR.CHAIRMAN: The total issue is being diverted.

ఉ. 10.30

(అంతరాయం)

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి: పెద్దల సభలో ఇంకా సూచనలు ఇస్తారు. పరిశీలన చేస్తామంటాము. వారు చెప్పింది పరిశీలిస్తామన్నాము.

(అంతరాయం)

MR. CHAIRMAN: No...I am going to the next question. Indrasain Reddy Garu, promise was given to examine the whole issue.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రి ముఖేష్‌గారు లేచి డెప్యూటీ ఛైర్మన్‌గారిని సంబోధిస్తూ, ' ఏందయ్యా, అదేందయ్యా 'అని అంటున్నారు. ఇది సభా మర్యాదా? ఒక డెప్యూటీ ఛైర్మన్‌ని సంబోధించే విషయం ఇదా? ఒక మంత్రిగారు సమాధానం చెప్పలేక, మరొక మంత్రి ఇంటర్‌ఫేర్‌అయ్యారు. ఆ మంత్రి సమాధానం చెప్పలేక ఇది ఏమిటి? డెప్యూటీ ఛైర్మన్‌గారికి వార్నింగ్ ఇస్తారా? వారు అందుకుగాను అపాలజీ చెప్పాలి.

(ఈ సందర్భంలో గౌ. తెలుగుదేశం పార్టీ సభ్యురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారి పోడియం వద్దకు చేరుకొని మాట్లాడసాగారు)

మిస్టర్ ఛైర్మన్: నేను మాట్లాడతాను. మీరు మీ సీటుకు వెళ్లండి

(గౌ. తెలుగుదేశం పార్టీ సభ్యురాలు శ్రీమతి నన్నపనేని రాజకుమారి పోడియం వద్ద నుండి తమ స్థానాన్ని చేరుకున్నారు.)

( అంతరాయం )

శ్రీ మహమ్మద్ జానీ: ఆయనకు ఏమి సంబంధం? ఇది మెడికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన సమస్య. తప్పో, ఒప్పో మంత్రిగారు చెబుతున్నారు. మేము వింటున్నాము. వెనక నుండి ఆయన ఎవరు మాట్లాడడానికి?

( అంతరాయం )

శ్రీ ఎం. ముఖేష్‌గౌడ్: నేను అనలేదు. ఇంత మందిలో ఎవరయినా విన్నారా?

శ్రీ దాడి వీరభద్రరావుః ఆయన ‘ఏందయ్యా’ అని అంటున్నారు. అది పార్లమెంటరీ లాంగ్వేజా?

శ్రీ మహమ్మద్ జానీ (వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామంత్రి) : ఆ బిహేవియర్‌ని ఖండించవలసిన అవసరం ఉంది. మిస్‌బిహేవియర్ సభకు పనికి రాదు. ప్రభుత్వం అంటే నేను కాదు, అటువైపు కాదు, ఇటువైపు కావచ్చు. ఇలా అయితే తమరు సభ నడపడం ఎలా?

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రిగారిని పశ్చాత్తాపాన్ని తెలియచేయమనండి. ఇది పద్ధతి కాదు. నేను విన్నాను.

( అంతరాయం )

శ్రీ మహమ్మద్ జానీ : తమరు రూలింగ్ ఇవ్వండి. నేను కూర్చుంటాను. ఆ బిహేవియర్ మంచిది కాదని అంటున్నాను. తమరు చెబితే నేను కూర్చుంటాను.

మిస్టర్ ఛైర్మన్ : నేను మిమ్ములను పిలుస్తాను. ఆయన అనలేదని అంటున్నారు. నేను మాట్లాడతాను. ఆయన అనలేదని అన్నారు. అది అంటే తప్పు. అలా అనవలసినది లేదు. తప్పది. అది రికార్డ్‌లోకి వెళ్లదు.

( అంతరాయం )

మీరు కూర్చోండి. I will call you. Now, he is satisfied. Indrasain Reddy Garu, please sit down.

(గౌ. సభ్యులు శ్రీ మహమ్మద్ జానీ తమ స్థానంలో కూర్చున్నారు)

<u>తెలంగాణాలో వైద్య విజ్ఞాన విశ్వవిద్యాలయం</u>

Q.No. 162 (2979)

SRI KAPILAVAI DILEEP KUMAR (WARANGAL, KHAMMAM, NALGONDA)

Will the Minister for Medical Education be pleased to state:

a) Whether it is a fact that Government is establishing Medical Colleges in each District; and

b) If so, whether there is any proposal to establish separate university of Medical Sciences in Telangana?

MINISTER FOR MEDICAL EDUCATION (SRI P. SUDARSHAN REDDY):

a) The Government is ensuring that atleast one Medical College is established either in Government or Private Sector in each District.

b) No Sir

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : అధ్యక్షా, మంత్రిగారు పాజిటివ్ రిప్లై ఇచ్చారు. ప్రతీ జిల్లాలో కాలేజ్ ప్రైవేట్‌కానీ, ప్రభుత్వానిది కాని పెట్టడానికి అవకాశం ఉందా అంటే పరిశీలిస్తామన్నారు. హెల్త్ యూనివర్సిటి తెలంగాణాలో పెట్టడానికి అవకాశం లేదన్నారు. ఇప్పుడున్న హెల్త్ యూనివర్సిటి విజయవాడలో ఉన్నదానికి వర్క్

లోడ్ పెరిగింది. గతంలో రెండు సార్లు అక్కడ పేపర్ లీక్ అయింది. ఒకసారి అయిందని అంటే రెండవ సారి కూడా అయింది. ఒక్కరిని కూడా సస్పెండ్ చేయలేదు. హెల్త్ యూనివర్సిటీలో అక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పి.జి. సీట్ల అలోకేషన్‌లో ఉస్మానియా యునివర్సిటీలో 15 శాతం నాన్ లోకల్‌తో భర్తీ చేయాలంటే నాన్ లోకల్ మొత్తం క్లినికల్‌వారికి ఇస్తున్నారు. హైదరాబాద్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ రేడియాలజిస్ట్‌కి సీట్ రాకుండా పోయింది. నాన్ క్లినికల్ పోస్టులు మాత్రమే కేటాయిస్తున్నారు. హైదరాబాదు, రాయలసీమ వారికి ఆంధ్రలో ఏ కాలేజీలో క్లినికల్ పోస్టులు రావడం లేదు. వర్క్‌లోడ్ పెరిగింది . గతంలో వైభవంగా ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటి పని చేసింది. ఈ రోజు ఆ పరిస్థితి లేదు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ పెట్టమంటున్నారు కాబట్టి వర్క్‌లోడ్ దృ ష్టిలో పెట్టుకొని చేయాలి. ఇక్కడ నిమ్స్ ఉంది. దానికి మంచి చరిత్ర ఉంది. స్టేటస్, హోదా, గౌరవం ఉంది. హెల్త్ యూనివర్సిటీగా మార్చమనండి. రాయలసీమలోనూ హెల్త్ యూనివర్సిటీని నెలకొల్పాలని కోరుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిదామాబాద్) ః అధ్యక్షా, నిజామాబాద్‌లో ఆల్‌రెడి కాలేజ్‌కి ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. ఇంతవరకూ ప్రారంభం కాలేదు. ఎందుకు ప్రారంభం కావడం లే దు. ల్యాండ్ ఏమైనా ఛేంజ్ చేస్తు న్నారా? దాని మీద చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) ః ఎన్‌టిఆర్., యూనివర్సిటి పెట్టినప్పుడు ఎన్ని మెడికల్ కాలేజీలు ఉన్నాయి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి? ఇతర అఫీలియేటింగ్ కాలేజీలు ఇప్పుడు ఎన్ని ఉన్నాయి? ఒకే యూనివర్సిటిలో జరపడం కష్టం. రాష్ట్ర రాజధాని మినహా తెలంగాణాలో నాకు తెలిసినంతవరకూ ఒక్క స్టేట్‌వైడ్ యూనివర్సిటి లేదు. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటిలో వర్క్‌లోడ్ పెరిగింది కాబట్టి తెలంగాణా ప్రాంతంలో ఖచ్చితంగా పెట్టడానికి అవకాశం ఉందని అడుగుతున్నాను.

శ్రీ కె. ఎన్. లక్ష్మణరావుః తెలంగాణాలో ప్రతీ జిల్లాలో ప్రభుత్వంలోకానీ, ప్రైవేట్‌లోకాని కాలేజీలు స్థాపించా లని ప్రభుత్వం యోచిస్తోందని చెబుతున్నారు. అదనంగా మరొకటి పెడుతున్నారా, లేనిచోట్ల పెడుతున్నారా, ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎన్ని రోజులకు పూర్తి చేస్తారో తెలియచేయాలని కోరుతున్నాను.

MR CHAIRMAN: Let others also take part. I will call you. 11 'O clock, I will close.

(అంతరాయం )

I will get the list and call all the 87 Members.

శ్రీ డి. రాజేశ్వరరావు (నామినేటెడ్) ః నిజామాబాద్‌లో మెడికల్ కాలేజ్‌కి ఫౌండేషన్ స్టోన్ వేశారు. సిఎస్ఐ కాలేజ్ క్యాన్సిల్ అయింది. సదరు బిల్డింగ్, కాలేజ్, హాస్పటల్ ఉంది. ఎప్పటిలోగా దానిని తీసుకొని మెడికల్ కాలే జ్‌ని ప్రారంభం చేస్తారు.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు ః విజయవాడలో హెల్త్ యూనివర్సిటి ఉంది. విపరీతిమైన వర్క్‌లోడ్ ఉంది. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, తెలంగాణా ప్రాంతం, రాయలసీమ ప్రాంతంలో రెండు హెల్త్ యూనివర్సిటీలు పెడితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః ప్రభుత్వం ఆలోచన చేసేటట్లు నిమ్స్‌ని హెల్త్ యూనివర్సిటిగా చేస్తే, తిరుపతిలో స్విమ్స్ ఉంది దానిని కూడా హెల్త్ యూనివర్సిటిగా డిక్లేర్ చేయడానికి అవకాశం ఉందా?

శ్రీ పి. సుధాకర్‌రెడ్డిః గతంలో పిజి సీట్ల అలొకేషన్‌లో రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగా సీట్లు అలొకేషన్ జరిగినట్లు ఆలోచన ఉంది. అది వాస్తవం కాదాఅని అడుగుతున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు (అసెంబ్లి) ః నిమ్స్‌లో అన్ని తెలంగాణ విద్యార్ధులకే అడ్మిషన్స్ జరుగుతున్నాయి. స్విమ్స్‌లో ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమకి కోటా ఉంది. అదే విధంగా నిమ్స్‌లో రీజనల్ కోటా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.40

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు మెడికల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతి జిల్లాలో ప్రభుత్వ కాలేజీని కాని, ప్రయివేట్ కాలేజీని కాని పెట్టాలని తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా గత నాలుగు సంవత్సరాలలో ఎక్కడైతే కాలేజీలు లేవో అక్కడ రిమ్స్‌ను కడప, ఆదిలాబాద్, శ్రీకాకుళం, ఒంగోలు జిల్లాల్లో ఏర్పాటుచేయడం జరిగింది. మిగతా జిల్లాల గురించి రాజేశ్వరరావు గారు, నర్సారెడ్డి గారు అడిగినదానికి, నిజామాబాద్ జిల్లాలో మెడికల్ కాలేజీని పెట్టడానికి ఈ మధ్యనే శంకుస్థాపన చేయడం జరిగింది. అదే విధంగా, తిరుపతిలో కూడా ఒక కొత్త కాలేజీని నిర్మించడం జరుగుతోంది. ఈ విధంగా కొత్త కాలేజీలను పెడుతున్నాం. కాలేజీలు ఎన్ని ఉన్నాయి అవి ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నాయని అడిగిన దానికి, రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 13 ఉంటే, ప్రయివేట్ మెడికల్ కాలేజీలు 20 ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీలలో 1800 సీట్లు ఉంటే, ప్రయివేటు కాలేజీలలో 2600 సీట్లు ఉన్నాయి. పీజీకి సంబంధించి, ప్రభుత్వ కాలేజీలలో 791 సీట్లు ఉంటే, ప్రయివేట్ కాలేజీలలో 648 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో పీజీ సీట్లు తక్కువ ఉన్నాయనే ఉద్దేశంతో ఈ మధ్యనే అదనంగా 395 పీజీ సీట్లను పెంచాలనే ఉద్దేశంతో 294 కోట్ల రూపాయల అంచనాతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడానికి ముఖ్యమంత్రి గారు అనుమతించడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని కాలేజీలను ఇంకా బలోపేతం చేయాలని నిర్ణయించాం. అదే విధంగా, డాక్టర్లు తక్కువగా ఉన్నారు కాబట్టి పీజీ కోర్సులను పెంచాలనే ఉద్దేశంతో ప్రయివేట్ కాలేజీలలోను, ప్రభుత్వ కాలేజీలలోను పీజీ సీట్లకు అనుమతిని మంజూరు చేయడం జరుగుతోంది. అదే విధంగా, హెల్త్ యూనివర్సిటీ విషయానికి వస్తే, రాష్ట్రంలో ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఒక్కటే ఉంది కాబట్టి దాని స్థాయిని పెంచడానికి ప్రతిపాదనలు చేయమని యూనివర్సిటీ యాజమాన్యాన్ని కోరడం జరిగింది. అప్పటి వరకు విద్యార్థులు కాని, తల్లిదండ్రులు కాని విజయవాడ వరకు పోకుండా అప్లికేషన్లు ఏమైన ఉంటే హైదరాబాద్‌లోనే తీసుకుంటున్నాం. అదే విధంగా, రెండు జోనల్ ఆఫీసులను ఒకటి హైదరాబాద్‌లోను, రెండవది రాయలసీమ ఏరియాలోని తిరుపతిలోను పెట్టాలని కొత్తగా ప్రతిపాదనలు చేస్తున్నాం. సర్టిఫికేట్లను విద్యార్థులు ఈ జోనల్ ఆఫీసులలోనే తీసుకునే విధంగా ప్రతిపాదనలు చేయడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు హెల్త్ యూనివర్సిటీలో ఏమైన పని ఉంటే హైదరాబాద్ నుండి, తిరుపతి నుండి విజయవాడ వరకు పోకుండా ఈ జోనల్ ఆఫీసుల ద్వారా పని పూర్తి చేసుకొనేటట్లు తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాం. ప్రభుత్వ కాలేజీలల్లో లెక్చరర్లను నియమించడం మొదలైనవన్నీ డీఎంఈ చూస్తోంది. అలాగే ప్రయివేట్ కాలేజీలలో ఈ ప్రక్రియను ప్రభుత్వానికి సంబంధం లేకుండా లెక్చరర్ల నియామకం వంటివి ప్రయివేట్ కాలే జీ యాజమాన్యాలే చూచుకుంటారు. ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఓన్లీ ఇంటర్‌నల్ ఎగ్జామ్స్, కౌన్సిలింగ్, అడ్మిషన్లు సంవత్సరాంతపు పరీక్షలు నిర్వహించడం లాంటివి చూచుకొంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని మనకు

యూనివర్సిటీలు అవసరముందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ఈ మధ్యనే మూడు కొత్త యూనివర్సిటీలకు అనుమతిని మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు అనుమతి ఇస్తున్నారు.

మిస్టర్ చైర్మన్ : సుదర్శన్ రెడ్డి గారూ, డిస్కషన్ అవుతోంది.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, మనకున్న గైడ్ లైన్స్ ప్రకారం ప్రతి 1500 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉండాలి. యావత్ భారతదేశంలో ఈ నిష్పత్తిని చూస్తే ప్రతి 1700 జనాభాకు ఒక డాక్టరు ఉంటే మన రాష్ట్రంలో ప్రతి 1370 జనాభాకు ఒక డాక్టరున్నారు. మన అవసరాలను బట్టి డాక్టర్లను నియమించడంలోను, యూనివర్సిటీలను పెట్టడంలోను మన ముఖ్యమంత్రిగారు తగిన సమయంలో ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, డీమ్డ్ యూనివ ర్సిటీ కింద నిమ్స్ ఉంది. దీనిని హెల్త్ యూనివర్సిటీగా మార్చే ఆలోచన ఏమైనా ఉందా? అలాగే, పీజీ సీట్ల అలోకేషన్‌లో అవకతవకలు జరుగుతున్నాయి కాబట్టి కుప్యూటర్ ద్వారా వెబ్ కౌన్సిలింగ్ విధానాన్ని నిర్వహించి సీట్లు ఎలాట్ చేసే విధానాన్ని ప్రవేశపెడతారా లేదా? ఈ రెండు ప్రశ్నలకు స్ట్రెయిట్ రిప్లయి ఇవ్వమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, జెఎన్‌టీయూను మూడు ప్రాంతాలలో మూడు యూనివర్సిటీలు చేసినట్లే ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీని కూడా మూడు ప్రాంతాలలో మూడు యూనివర్సిటీలుగా చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

మిస్టర్ చైర్మన్ : ఇక్కడ వచ్చినటువంటి ప్రశ్న ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీని ఏర్పాటుచేస్తున్నారా? రెండవది, తెలంగాణకు హెల్త్ యూనివర్సిటీని ఇస్తున్నారా? అవే కదా రెండు పాయింట్లు. వీటికి సమాధానం మంత్రి గారు ఇచ్చారు.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు దిలీప్ కుమార్ గారు పీజీ సీట్ల గురించి అడిగిన దానికి అవసరాలను బట్టి పెంచడం జరుగుతోంది. అదే విధంగా, జెఎన్‌టీయూలో మూడు యూనివర్సిటీలున్నట్లే ఎన్‌టీఆర్ యూనివర్సిటీని కూడా మూడు యూనివర్సిటీలుగా చేస్తారా అని గౌరవ సభ్యులు సుబ్బారెడ్డి గారు అడిగిన దానికి జెఎన్‌టీయూ పరిధిలో చాలా కాలేజీలు, చాలా మంది విద్యార్థులున్నారు కాబట్టి అక్కడ అనుమతి ఇచ్చాం. దీనికి కూడా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

<u>మైనం పూతగల యాపిళ్లు</u>

ప్రశ్న నం. 163 (3015)

శ్రీ బి. చంగల్ రాయుడు

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) మైనం పూసిన ఆపిల్స్‌ను బహిరంగ మార్కెటులో విక్రయిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) మైనం పూసిన ఆపిల్స్‌ను తినడం ఆరోగ్యానికి చాలా హానికరమన్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి. నాగేందర్) :

అ) అవునండీ.

ఆ) లేదండీ.

బీస్ వేక్స్, కార్నబావేక్స్, షెల్లాక్ వేక్స్‌తో ఆపిల్స్‌పై పూసే మైనాన్ని (తాజా పండ్లు కూరగాయలు) 1955, ఆహార పదార్థాల కల్తీ నివారణ నియమావళిలోని నియమం–48 ఇ ప్రకారం అనుమతిచడమయింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ చైర్మన్ : యాక్స్ కోటెడ్ ఆపిల్ ఆరోగ్యానికి సంబంధించినది కాబట్టి అందరి సభ్యులకు చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా, డాక్టర్ కె. నాగేశ్వర్ గారికి ఆపిల్ అంటే చాలా ఇష్టం.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, ఎలాంటి మైనం ఆరోగ్యానికి హానికరమో తెలుపవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొయ్య బొమ్మలకు ఉపయోగించే మైనాన్ని కూడా ఈ ఆపిల్‌కు ఉపయోగిస్తున్నారని నాకు తెలిసింది. ఇది ఎంతవరకు హాని చేస్తుందో తెలియచేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత, ఇతర దేశాల నుండి వస్తున్నటువంటి యాపిల్స్ మీద ఎక్కువ మైనాన్ని కోట్ చేస్తున్నారు. అది చాలా హానికరంగా ఉంది కాబట్టి వాటిని దిగుమతి చేసుకొనేటప్పుడు ప్రభుత్వం దగ్గర ఏమైనా టెస్టింగ్ ఏజెన్సీ ఉందా? ఆ టెస్టింగ్ ఏజెన్సీల పేర్లు ఏమైనా బయటపెట్టకలుగుతారా? ఈ మధ్య 9 వ తరగతి చదివే విద్యార్థి ఇతర దేశాల నుండి వచ్చిన ఆపిల్‌ను గీరితే యూఎస్ఏ అని దాని మీద ఉందని, ఆ ఆపిల్‌ను గీరితే వచ్చిన మైనాన్ని టెస్ట్ చేయిస్తే ఆరోగ్యానికి చాలా హానికరమని రిపోర్టు వచ్చినట్లు హిందు పేపర్‌లో ఒక ఆర్టికల్ వచ్చింది. కాబట్టి ఈ టెస్టింగ్ ఏజెన్సీలకు ఏవైనా గుర్తింపులుంటే వాటిని బయటపెట్టవలసిందిగా ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, యాపిల్ రంగురంగులలో కనిపించడానికి దాని పైన కలర్ పూసి కల్తీ చేస్తున్నారని గౌరవసభ్యులన్నారు. అదే విధంగా, పాలను ఎలా కల్తీ చేస్తున్నారనే దానిని 'ఐ' న్యూస్ అనే ఛానల్‌లో కళ్లకు కట్టినట్లు బహిరంగంగా చూపించారు. ఈ విధంగా ఆపిల్ నుండి పాల వరకు అత్యంత భయంకరంగా కల్తీ

జరుగుతోంది కాబట్టి దీనిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమైనా కఠిన చర్యలు తీసుకుంటుందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

ఉ.10.50

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, పుచ్చకాయలలోపల పదార్థం గట్టిగా ఉండడానికి, ఎర్రగా ఉండడానికి మరియు ఎక్కువకాలం ఉండేందుకు గాను ఒకరకమైన ఇంజెక్షన్ ఇస్తున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా, దానిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని తమద్వారా అడుగుతున్నాను.

డా. కె. రాజ్యలక్ష్మి (నామినేటెడ్) : అధ్యక్షా, ఆహార కల్తీ గురించి చాలామంది సభ్యులు చెప్పారు. మనకు తెలిసినంతవరకు అనేక ఆహారపదార్థాలలో కల్తీ జరుగుతున్న మాట వాస్తవము. ఆపిల్ పండ్లపై వాక్స్ వాడడం కరక్టే. ప్రస్తుతం ఉన్న డ్రగ్ రూల్స్ ప్రకారం వాక్స్ ఆరోగ్యానికి హానికరం కాదు. సభ్యులు నాగేశ్వరరావుగారు చెప్పినట్లు పాలల్లో టెట్రాసైక్లింగ్ ఇంజెక్షన్ చేస్తారు. అంటే పాలు పాడవకుండా ఉండడానికి యాంటీబయొటిక్ ఇంజక్షన్ చేస్తారు. యాపిల్ పండ్లకు , మిర్చికి ఎర్రరంగు రాయడం జరుగుతోంది. అది మాత్రం ఆరోగ్యానికి హానికరం. Wax is not harmful.

శ్రీ డి. నాగేందర్ : గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు వేయడం జరిగింది. పండ్లలో తేమ ఇంకిపోకుండా, రవాణాలలో మరకలు పడకుండా మరియు తాజాగా ఉంచడానికి యాపిల్ పండ్లపై వాక్స్ కోటింగ్ చెయ్యడం సర్వసాధారణం. అయితే 1995వ సంవత్సరం ఆహార కల్తీ నిరోధక చట్టం ద్వారా పండ్లపై మరియు కూరగాయలపై మూడు రకాల వాక్స్ కోటింగ్‌ను అనుమతించబడినది. ఇది తేనెతుట్టెలనుండి వచ్చిన వాక్స్. దీనిని బీస్ వాక్స్ అంటారు. కాబట్టి వీటిని వాడేటప్పుడు శుభ్రపరచుకొని, కేర్‌ఫుల్‌గా వాడాలని చాలాసార్లు చెప్పడం జరిగింది. ఇతర దేశాలనుండి వచ్చేపండ్లకు కస్టమ్స్‌వారు క్లియరెన్స్ ఇచ్చిన తరువాత, అంటే వారు ఏ వాక్స్‌కు అయితే పర్మిజబుల్ ఉన్నదో దానిని చూసి సర్టిఫై చేసిన తరువాతనే మార్కెట్‌కు పంపడం జరుగుతుంది. The fresh fruits and vegetable shall be free from wax coating, mineral, oil and colour, provided the fresh fruits may be quoted with Bees wax. తేనె తుట్టెలనుండి వచ్చే వాక్స్‌ను వాడడానికి పర్మిషన్ ఉన్నది. ఒక పిల్లవాడు ఇటువంటి పండ్లను తినడం వల్ల అనారోగ్యానికి గురయ్యాడని హిందూలో ఒక ఆర్టికల్ వచ్చింది. అలాంటి స్పెసిఫిక్ కేసులు వచ్చినప్పుడు we will initiate the action. ఈ విషయమై మార్కెట్ కమ్యూనిటీకి సంబంధించిన మంత్రిగారు, మేము కోఆర్డినేట్ చేసుకొని తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము.

## <u>జి.హెచ్.ఎం.సి లో బి.సి. డివిజన్లు</u>

ప్రశ్న నెం. 164 (2927)

సర్వశ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి (అసెంబ్లీ), యలమంచిలి వెంకటబాబు రాజేంద్రప్రసాద్, బోదకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లీ)

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనులో వెనుకబడిన తరగతులకు సంబంధించిన జనాభాను లెక్కించారా:

ఆ) ముస్లింలు ప్రత్యేక రిజర్వేషన్‌ను కలిగి ఉన్నారా:

ఇ) వెనుకబడిన తరగతుల కోసం చేసిన డివిజన్ల రిజర్వేషన్లపై ఏవైనా ఫిర్యాదులు ఉన్నాయా:

ఈ ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి) :

అ) అవునండీ.

ఆ) 1955, గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను చట్టంలోని నిబంధనల ప్రకారం, వెనుకబడిన తరగతులకు వార్డుల రిజర్వేషన్‌ను చేయాలి. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన ముస్లిం గ్రూపులను వెనుకబడిన తరగతుల ' ఇ ' కేటగిరీలో చేర్చడమయింది.

ఇ) అవునండీ. వెనుకబడిన తరగతులకు చేసిన డివిజన్ల రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ, గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సమక్షంలో ఒక సెట్ రిట్ పిటీషన్లు దాఖలు అయ్యాయి.

ఈ) గౌరవ హైకోర్టు సమక్షంలో కౌంటర్లను దాఖలు చేయడమయింది. రిట్ పిటీషన్లు పరిష్కారమయ్యేంతవరకు రాష్ట్ర ఎన్నికల కమీషను జారీ చేసిన ఎన్నికల నోటిఫికేషను విషయంపై స్టే ఇస్తూ 29-7-2009 తేదీన సాధారణ మధ్యంతర ఉత్తరువులను గౌరవ హైకోర్టు జారీ చేసింది.

جناب ابراہیم بن عبداللہ مسقطی : جناب چیرمین صاحب ! جس وقت ہم نے یہ سوال داخل کیا تھا اس وقت سپریم کورٹ کا کوئی آڈر نہیں آیا تھا ۔ اس سوال میں ایک ضروری بات یہ ہیکہ .B.C والے یہ کہہ رہے ہیں کہ مسلمانوں کو جو چار پرسنٹ کا کوٹا دیا گیا ہے وہ .B.C کوٹے میں سے نکالکر مسلمانوں کو دیا گیا ہے ۔جس کی وجہ سے باہر سب گڑبڑی کر رہے ہیں ۔ BJP والے دھوم مچائے ہوئے ہے ۔ حکومت کو اس بات کی وضاحت کرنی چاہئے کہ چار پرسنٹ کوٹا جو مسلمانوں کو دیا گیا ہے اس سے .B.C کے کوٹے میں کچھ بھی نقصان نہیں ہورہا ہیں یا ہورہا ہیں‘ دونوں باتوں کی وضاحت کرنا چاہئے‘ یہ حکومت کا کام ہے ۔ دوسری بات یہ ہیکہ جو ڈیویژنس قائم کئے گئے تھے .B.C کیلئے اسی ڈیویژنس پر الکشن ہوگا؟ یا دوسرے ڈیویژنس تبدیل کر کے ہوگا؟ یا آپ پھر اس کو ریوائز کرینگیں؟ یا لیڈیس اس پر بدلے جائنگیں؟ ۔آخر میں ایک ضروری بات یہ ہیکہ ہم میں آپس میں جو جھگڑا ہورہا ہے کہ .B.C کے اندر سے مسلمانوں کو چار پرسنٹ دیا گیا ہے، یہ بات غلط ہے حکومت کو اس بارے میں صاف وضاحت کرنی چاہئے ۔

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, సుప్రీంకోర్టు ఎన్నికలపై ఆర్డర్ ఇవ్వడం జరిగింది. దానిగురించి సమాధానంలో ఏమీ మెన్షన్ చెయ్యలేదు. బిసి కమీషన్ ఉండగా జిహెచ్ఎంసి వారు ఏ విధంగా బిసి గణన చేశారు? అంతేకాకుండా రిజర్వేషన్ నిర్ణయించడంలోనూ, వార్డుల పరిధులు, జనాభాను నిర్ణయించడంలో చాలా అవకతవకలు జరిగాయి. వాటిపై మంత్రిగారేమన్నా చర్యలు తీసుకుంటున్నారా? ఓల్డ్

సిటీలో తక్కువ జనాభాతో ఎక్కువ వార్డులను ఏర్పాటు చేశారు. అదే సిటీ శివారు ప్రాంతాలలో ఎక్కువ జనాభాతో తక్కువ వార్డులను ఏర్పాటు చేశారు. అదే రకంగా 11 డివిజన్లు రెండేసి నియోజకవర్గాలలోకి వచ్చాయి. మోతీనగర్ డివిజన్ పరిధిలో 89 వేల ఓట్లు ఉంటే అతి తక్కువగా చాంద్రాయణగుట్ట డివిజన్‌లో 12 వేల ఓట్లు మాత్రమే ఉండడం జరిగింది. ఈ తేడాకు కారణాలేమిటో మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను. అదేరకంగా అమీర్‌పేటలో ఉన్న బాపూ నగర్‌లో 0.33 శాతం ఎస్టీలు ఉన్నారు. ఆ బాపూ నగర్‌ను తీసుకెళ్లి బల్కంపేట డివిజన్‌లో కలపడం జరిగింది. కానీ, ఆ ఎస్టీల శాతాన్ని బల్కంపేటను మరల అమీర్‌పేటలో చూపెడుతూ దాన్ని ఎస్టీ కింద రిజర్వ్ చేశారు. ఇదెంత సిగ్గు చేటు. హైదరాబాదులో ఉన్న అమీర్‌పేట ఎస్టీ రిజర్వ్ అవుతుందా? దీనిపై తగు వివరణ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

( అంతరాయం)

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, సభలో ఉర్దూలో మాట్లాడితే తెలుగులోకి, ఇంగ్లీషులోకి అనువదించే అవకాశం ఉండాలి. ఈ విషయాన్ని గతంలో కూడా మీ దృష్టికి తీసుకువచ్చాను. ఇంతవరకు తగు చర్యలేమీ తీసుకోలేదు. ఇందాక గౌరవ సభ్యులు ఏం మాట్లాడారో, మంత్రిగారు ఏం సమాధానమిచ్చారో మాకైతే అర్థం కాలేదు. ఈ విషయాన్ని ఈజీగా తీసుకుంటున్నారు, సీరియస్‌గా తీసుకోండి. దీనికి తగ్గ అరేంజ్‌మెంట్ చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ముస్కతిగారు అడిగినట్లు బిసిల రిజర్వేషన్‌లో నాలుగు శాతం రిజర్వేషన్ ముస్లిములకు కల్పించారు. దీనివల్ల బిసిల యొక్క నాలుగు శాతం రిజర్వేషన్ తగ్గిపోతోంది. వాస్తవంగా ఈ రోజు మామూలు జనాభాలో బీసీల యొక్క శాతం యాభైనుండి అరవై శాతం ఉన్నది. అటువంటిది కేవలం 33 శాతం మాత్రమే రిజర్వేషన్ ఉన్న బిసీల నుండి ఈ నాలుగు శాతాన్ని ముస్లిములకు కేటాయించడం అన్యాయం. వాళ్లకు సెపరేట్‌గా కేటాయించవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ. 11.00

అదే విధంగా హైద్రాబాదు డివిజన్‌లల్లో ఒక దగ్గర 90 వేల మంది ఓటర్సు, ఒక దగ్గర 12 వేల మంది ఓటర్సు ఉన్నారు. డివిజన్లు వర్గీకరణ చేసినప్పుడు 20 నుంచి 30 శాతం తేడా ఉండాలి తప్ప అబ్‌నార్మల్‌గా డిఫరెన్సు వున్నది. 12 వేల మంది ఎక్కడ, 90 వేల మంది ఎక్కడ, దీనిని సరిచేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మన ఎన్నికలు అయిపోయి కూడా ఇప్పటికే చాలా కాలం గడిచిపోయింది. త్వరితగతిని ఇవి అన్నీ పూర్తి చేసి పద్ధతి ప్రకారం చేసి ఎన్నికలు జరపించవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు గ్రేటర్ హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన బి.సి.రిజర్వేషన్‌పైన ప్రశ్నలు, ఉపప్రశ్నలు వేయడం జరిగింది. ప్రభుత్వం ప్రస్తుతానికి ఇవ్వగల్గిన సమాధానం రిటెన్ ఆన్సర్ గౌరవ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు హైకోర్టులో రిట్‌పిటీషన్ బహుశ ఇవాళే అది టేకప్ చేస్తున్నారు. గతంలో ఇచ్చిన హైకోర్టు ఆర్డర్‌పైన ప్రభుత్వం కాని, గ్రేటర్ హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ కాని, అలాగే కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కాని సుప్రీం కోర్టును ఆశ్రయించడం జరిగింది. సుప్రీం కోర్టు కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇవాళ ఇక్కడ హైకోర్టులో జరిగే రిట్‌పిటీషన్‌కు అనుబంధంగా దాని మీద నిర్ణయాలు తీసుకోవాలని సూచన కూడ సుప్రీం కోర్టు చేయడం జరిగింది. కాబట్టి ఇవాళ హైకోర్టులో వాదనలు జరుగుతు

న్నాయి కాబట్టి ఇప్పుడు దీని మీద మంచిచెడ్డలు దాని పూర్వపరాలు, దాని మీద లోతుగా మనం చర్చించడం అంత సబబు కాదని మీ ద్వారా తెలియచేస్తున్నాను. తమరు ఆదేశిస్తే ఇది సబ్‌జ్యుడిస్ కాదని అనుకుంటే దీని మీద వివరాలు చెప్పమంటే అన్ని వివరాలు తమ ద్వారా గౌరవ సభకు తెలియచేయడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్: సప్లిమెంటరీ కూడాఎలౌ చేశాను. I know that the matter is pending before the High Court and today it is coming up before the High Court. Still I have allowed supplementaries.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, అది మీరు ఎలౌ చేశారు, వాటి సమాధానంలో ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్: ఎలౌ కాదండి, ఇప్పుడు ఎలౌ చేసినా, వారు చెప్పారు so that the Government will come to know about your feelings. To that extent the House is with you. Let us not go into more details.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ముస్లీంలు కూడా ఇన్‌క్లూడ్ అయినదా లేదా, లేదు అది సపరేట్‌గా ఇచ్చారా? కోర్టుకు సంబంధంలేని ఇష్యూ వారు చెప్పగల్గేవి ఏమైనా వుంటే ఆన్సర్ ఇవ్వమని చెప్పవచ్చు.

MR. CHAIRMAN: The Hon'ble Minister has said that he is prepared to give answer but that would be subject to the outcome of the High Court. He has given his answer also. Today the matter is coming up before the High Court. Let us not go into more details.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి: అధ్యక్షా, ఈ బిసి ఎన్యూమరేషన్‌లో ముస్లీంలను చేర్చడం జరిగిందా అని వీరభద్రరావుగారు అడగడం జరిగింది. ముస్లీంలకు సంబంధించి 4 శాతం రిజర్వేషన్ అనేది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికల సందర్భంలో చెప్పిన విధంగా దానిని అమలు చేసే పద్దతిలో 4 శాతం రిజర్వేషన్ పెట్టడం జరిగింది. ఆ తరువాత ఎన్యూమరేషన్ జరిపేటప్పుడు బి.సి. ఇ గ్రూపు క్రింది వారిని తీసుకోవడం జరిగింది. బి.సి. ఇ గ్రూపు క్రింద ఈ వర్గాలను తీసుకున్నప్పుడు బి.సి. అనే కేటగిరికి రిజర్వేషన్ చేయాలో, ఈ బి.సి. కేటగిరి క్రింద ఎ,బి.సి.డి. ఇ . ఇవి అన్నీ కూడా బిసి కేటగిరి క్రింద తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటివరకు జరిగినస్థానిక సంస్థల ఎన్నికల్లో వేటిల్లో కూడా ఈ వర్గీకరణ అనేది లేదు. బి.సి. అన్నప్పుడు బిసి కేటగిరి క్రింద అందరు వస్తారు. ప్రత్యేకించి ముస్లీమ్‌లను కలిపారు మరొకరిని కలిపారు అనేది లేదు. బిసి కేటగిరి క్రింద వచ్చే రిజర్వేషన్ ప్రాతపదిక మీద ఎన్ని సీట్లు రిజర్వు చేయబడ్డాయో అందులో 1/3 వంతు సీట్లు రిజర్వు చేయబడ్డాయి. హైద్రాబాదుకు సంబంధించి 150 డివిజన్స్ ఉన్నాయి అందులో 50 డివిజన్సు బిసి వర్గాలకు కేటాయించడం జరిగింది. అదే విధంగా బిసి అనే రిజర్వేషన్ ప్రాతపదిక మీద ఏ వర్గాలు ఉన్నాయో వారు అందరు కూడా బిసి కేటగిరి క్రిందనే రావడం జరుగుతుంది. ఈ ప్రక్రియ జరిగినప్పుడు ఏ విధంగా జరిగిందని అడిగారు. ఎన్యూమరేషన్ చేసే దాంట్లో జూన్ 10 తారీఖు నుంచి జూన్ 27 వరకు, 2009లో డోర్ టు డోర్ సర్వే కండక్టు చేయడం జరిగింది. అలాగే publication జూన్ 30 తేదీన చేయడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా,ప్రభుత్వం జి.ఒ.ఎం.ఎస్. నెం.407 M.A & U.D. (ELECTIONS.2) DATED 26.6.2009 ద్వారా బి.సి.ఓటర్సు ఐడింటిఫికేషన్‌కు ఒక ఆదేశం గ్రేటర్ హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కి ఇవ్వడం జరిగింది. ప్రభు

త్వం ఈ ఆదేశం ఇచ్చేదానికి కారణం బిసి ఓటర్సును ఎన్యూమ్‌రేషన్ చేయాలని చెప్పి హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జి.హెచ్.ఎం .సి.కి ఈ జి.ఒ.విడుదల చేసింది. జి.ఒ. విడుదల చేసిన తరువాత జి.హెచ్.ఎం .సి. అధికారులు మాకు వున్న స్టాట్యుటరీ ప్రొవిజన్సు ప్రకారం చట్టబద్దంగా జూన్ 10 నుంచి జూన్ 27 వరకు డోర్ టు డోర్ సర్వే చేయడం జరిగింది. జూన్ 30 నాడు ఈ సర్వే చేసిన ఎలక్టరోల్సు అన్నీ కూడా పబ్లికేషన్ చేయడం జరిగింది. అలాగే 30.6.09 నుంచి జులై 7, 2009 వరకు అబ్జక్షన్సు తీసుకోవడం జరిగింది. తీసుకున్న అబ్జక్షన్సు 10.7.2009 వరకు అవి డిస్‌పోజ్ చేస్తూ ఫైనల్ పబ్లికేషన్ 13 జులై, 2009 ఇవ్వడం జరిగింది. అబ్జక్షన్సు నాదగ్గర వున్నాయి చెబుతాను. 878 టీమ్‌లను మేము డోర్ టు డోర్ సర్వేకి ఇవ్వడం, అందులో 413మంది సూపర్‌వైజరీ ఆఫీసర్సు కూడా 878 టీమ్‌లు మీద వెళ్లడం జరిగింది. ఎన్యూమరేషన్ ప్రాసెస్ అంతా అయిన తరువాత 761 క్లైమ్స్ ఎలక్టరోల్స్ మీద బిసి రిజర్వేషన్ ఓటర్సుకు ఇవ్వడం జరిగింది. అందులోలో 574 మందిని మేము యాక్సెప్టు చేయడం 187 మందిని రిజక్టు చేయడం జరిగింది. ఈ 177 అబ్జక్షన్సు ఎలక్టరోల్సు వచ్చిన తరవాత 73 మందిని యాక్సెప్టు చేశాము.

ఉ.11.10

అధ్యక్షా, 104 ను ఫైనల్ పబ్లికేషన్‌లో మనం మార్పు చేస్తూ తేదీః 13.07.2009న మేము ఈ పబ్లికేషన్ ఇచ్చాం. అయితే గౌరవ సభ్యులు ఈ ప్రాసెస్‌లో ఏ విధంగా జరిగిందనే విషయం ప్రస్తావన చేశారు. దీనిలో ఒక విషయం ఈ ప్రాసెస్ జరిగేటప్పుడు చాలా ట్రాన్స్‌పరెంట్‌గా చేశామనే దానికి నిదర్శనం. తేదీః 03.06.2009 ఒకసారి, తేదీః 19.06.2009 ఒకసారి, తేదీః 26.07.2009 ఒకసారి జి.హెచ్.ఎం.సి., అధికారులు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు.

MR. CHAIRMAN: This matter is also under the scrutiny of the court.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అవును సార్.

MR. CHAIRMAN: Then why are you going into the details?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా మీరు ఆదేశించిన మేరకే చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః వారు ఎల్.ఓ.పి ఏమి అని అడిగారు? The Leader of the Opposition has asked to give reply to the extent which is not prejudicing the proceedings of the High Court.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః అధ్యక్షా ఇది ఆ పరిధిలో రాలేదు. దీనిలో ఈ విధంగా మూడు దఫాలుగా అల్ పార్టీలతో మీటింగ్ పెట్టాం. అన్ని పక్షాల వారు హాజరయ్యారు. ఈ ప్రాసెస్ గాని, ప్రొసిజర్ గాని తప్పు అని ఏ ఒక్కరూ కూడా ఆ సమావేశాలలో చెప్పిన పరిస్థితి లేదు. హైకోర్టు ముందు ఇచ్చినటువంటి ఆదేశాలలో కూడా ఈ బీసీ రిజర్వేషన్ చేసిన ప్రక్రియ చాలా ఖచ్చితంగా, కరెక్ట్‌గా వున్నదనే కూడా ఇచ్చింది. దీనిని ఎక్కడ హైకోర్టు కూడా తప్పు పట్టలేదు. కాబట్టి ఈవాళ మిగతా విషయాలన్నీ కూడా హైకోర్టు పరిధిలో నడుస్తున్నాయి. ఈ విషయాలను తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, దాని గురించి కానే కాదు.

MR. CHAIRMAN: Let us not go further into the details. Any decision of the Government is subject to the outcome of the High Court. So there is no use in discussing it more on this question.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, గతంలో బీసీలకు ఎంతైతే రిజర్వేషన్ వుందో ఆ రిజర్వేషన్‌లోనే ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇన్‌క్లూడ్ చేయడం జరిగిందని చెప్పారు. దీని వల్ల ఏమి అవుతుందంటే బీసీలకు ఎప్పుడు ఇచ్చేటటువంటి రిజర్వేషన్‌లోనే వీరు కూడా రావడం వల్ల అదనంగా ఇతరులకు వచ్చేటటువంటి ఛాన్సెస్ తగ్గిపోయ్యాయి. కాబట్టి బీసీ రిజర్వేషన్స్ పెంచుతూ, ఎవరికైతే 4 శాతం రిజర్వేషన్‌లు ముస్లిమ్‌లకు ఇస్తున్నారో, దీనిని అదనంగా బీసీలకు ఇచ్చే రిజర్వేషన్‌లకు ప్లస్ చేసి రిజర్వేషన్స్ పెంచుతారా?

MR. CHAIRMAN: He will examine it after the outcome of the High Court Judgement.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా గౌరవ ప్రతిపక్షనాయకులకు ఈ ప్రోసీజర్ గురించి చాలా బాగా తెలుసు. బి.సి. రిజర్వేషన్ 1/3 వంతు ఫిక్స్ అయిన తర్వాత, బి.సి. క్యాటగిరీలలో ఎవరెవరైతే వుంటారో వారందరూ కూడా దీనిలో అర్హులు అవుతారు. ఏ ఒక్కరిని మనం తప్పించడానికి అవకాశం లేదు. బి.సి.- (ఇ) వర్గంలో వచ్చిన మైనారిటీలు కూడా ఈవాళ మైనారిటీ వర్గాలే. ప్రత్యేకించి బి.సి. వర్గాలలో కాదు, వాళ్లకు వేరే రిజర్వేషన్‌లు ఇవ్వండని చెప్పడానికి అవకాశం లేదు. ఈవాళ రాజ్యాంగ పరంగా కూడా 50 శాతాన్ని దాటి రిజర్వేషన్‌లు ఇవ్వకూడదనేటటువంటి నిబంధన కూడా వుంది. ఈవాళ లేని ప్రశ్నను ప్రతిపక్షనాయకులు తెలిసి అడగడం అంటే ఇది సరైనది కాదు, వారికి అన్ని విషయాలు తెలుసు. వారి సభ్యులకు దీని మీద అంత సరైన అవగాహన లేకుంటే వారైనా చెప్పి దీన్ని సరిచేయవల్సిన అవసరం వుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## <u>పేదలకు ఇళ్ల పట్టాలు</u>

ప్రశ్న నెం.165 (2792)

శ్రీ బి. వెంకటరావు (నామినేటెడ్) :

గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస, యుఎల్‌సి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) అసైన్డ్ భూములు, గ్రామ కంఠం భూములు, బంజర భూములలో శాశ్వతంగా గృహాలను నిర్మించుకున్నట్టి పేద ప్రజలకు పట్టాలను మంజూరు చేస్తున్న విషయం వాస్తవమేన;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) మంజూరు చేయని వారి సంఖ్య ఎంత; వారికి ఎప్పటిలోగా పట్టాలను మంజూరు చేస్తారు?

రెవిన్యూ, సహాయ, పునరావాస, యుఎల్‌సి శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):

అ) అవునండీ.

గ్రామ కంఠం భూములు, బంజర భూముల విషయంలో పట్టాలను జారీ చేయడమయింది. అసైన్డ్ భూముల విషయంలో, ఇంటి స్థల పట్టాల పంపిణీ కోసం అట్టి భూములు అవసరమైన చోట అసైనీలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం ద్వారా 23.12.1993 తేదీ గల రెవెన్యూ (అసైన్.1) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 1307 ప్రకారం వాటిని సేకరించడమయింది.

ఆ) 11,12,684 దరఖాస్తులు అందాయి. 10,79,763 పట్టాలను జారీ చేయడమయింది. 32,921 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి.

ఇ) తనిఖీ కోసం 32,921 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. అర్హత గల కుటుంబాలకు పట్టాలు ఇవ్వడమవుతుంది.

శ్రీ బి. వెంకటరావు: అధ్యక్షా, గ్రామ కంట్రోల్‌లోని బంజరు భూములలో స్వంత ఇళ్లు కట్టుకున్నటువంటి పేద ప్రజలందరికీ కూడా పట్టాలు ఇచ్చామని అన్నారు. అసైన్డ్ భూములలో స్వంత గృహాలు నిర్మించుకున్న వాళ్లకు భూమి మాత్రం తీసుకున్నామని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద 11,12,684 దరఖాస్తులు అందాయని అన్నారు. దాంట్లో 10,79,763 మందికి పట్టాలు ఇచ్చామని అన్నారు.

మిస్టర్ ఛైర్మన్: ఆయన చెప్పింది మీరు మరల రిపీట్ చేస్తున్నారు.

శ్రీ బి. వెంకటరావు: అధ్యక్షా, ఇంత పెద్దఎత్తున పేద ప్రజలకు పట్టాలు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. తర్వాత 32,921 మందికి ఇంకా పట్టాలు ఇవ్వాలంటే ఈ పట్టాలు ఎందుకోసం ఆగినాయి, what is the criteria for eligibility? అర్హత కలిగిన వాళ్లకు విచారణ చేసి ఇస్తామని అన్నారు. విచారణ ఎప్పటిలోగా పూర్తి అయి వీరికి పట్టాలు ఇస్తారు? What is the criteria for eligibility అనేది కూడా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ప్రభుత్వం ఈ రాష్ట్రంలో వుండే ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు ఇచ్చే ఇన్‌ప్రిన్సిపల్ డెసిషన్, పాలసీ డిసిజన్ తీసుకున్నది. ఇది గౌరవ సభ్యులందరికీ తెలుసు. క్వశ్చన్ కూడా అంత స్పెసిఫిక్‌గా లేకపోవడం వల్ల, నేను మరింత సమాచారం గౌరవ సభ్యులకు ఇవ్వలేకపోయాను. ఇప్పుడు వారు ఇంకా కొన్ని దరఖాస్తులు పెండింగులో వున్నాయని అన్నారు. ఈ హౌస్‌లెస్ పూర్ అనేది టైమ్ టు టైమ్ మారిపోతుంటుంది. పెరిగినటువంటి కుటుంబాలు వచ్చినప్పుడు, ఆ కుటుంబం వేరే కుటుంబాన్ని ప్రారంభించినప్పుడు, ఇళ్లు లేకపోవడం వల్ల వారిని తీసుకోవడం జరుగుతుంది. మూడు ఫేజ్‌లలో ఇందిరమ్మ ప్రోగ్రాంలో ఇప్పటికే పెద్ద ఎత్తున తీశాం. అది సభ్యులకు కమ్యూనికేట్ చేశాం. ఇంకా చేయాల్సినటువంటివి కూడా పేర్కొన్నాం.

మిస్టర్ ఛైర్మన్: ఎప్పటిలోగా పెండింగు కేసులకు మంజూరు చేస్తారని వారు అన్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇది కంటిన్యూయింగ్ ప్రాసెస్. మూడు ఫేజ్‌లలో కంప్లీట్ అవుతుంది. కొన్ని ప్రాంతాలలో ల్యాండ్ ఆక్విజెషన్ ఏమో కోర్టులలో పడింది. ప్రభుత్వ భూములు వుండే దగ్గర ఇమిడియేట్‌గా జరుగుతుంది. ల్యాండ్ ఆక్విజెషన్‌లో లీగల్ హర్డిల్స్ వున్నప్పుడు అవి క్లియర్ అయితే తప్ప చేయలేకపోతున్నాం. సభ్యులు ఏదైనా స్పెసిఫిక్‌గా ఫర్టిక్యులర్ విలేజ్ గానీ, మండలానికి సంబంధించిన క్వశ్చన్ ఏదైనా అడిగితే మరింత సమాచారం తెప్పించుకుంటాం, ఎక్స్‌పిడైట్ చేయడానికి కూడా ప్రయత్నం చేస్తాం. వారిని అన్ని విధాలుగా సంతృప్తిపరచడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ బి. వెంకటరావు: అధ్యక్షా, ఇప్పటి వరకు పెండింగులో వున్న దరఖాస్తులు 32,921 అన్నారు. ఇవి ఎప్పటిలోపల కంప్లీట్ అవుతాయి? రెండవది అర్హత కలిగిన వాళ్లకు ఇస్తామని అన్నారు. We would like to know about the criteria for eligibility.

మిస్టర్ ఛైర్మన్: చెప్పారు కదండీ, డెడ్‌లైన్ పెట్టలేదు తర్వగా అని చెప్పారు కదా !

శ్రీ బి. వెంకటరావు: అధ్యక్షా, ఎలిజిబిలిటి కూడా చెప్పాలి కదా! విచారణ చేసి అర్హత కలిగిన వాళ్లకు ఇస్తామని అన్నారు. అర్హత ఏమిటి? What is a base for it?

మిస్టర్ ఛైర్మన్: దానికి రూల్స్ వున్నాయి. జి.వో.లు వున్నాయి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఒకటి ఏమిటంటే ఇందులో బ్రాడర్ లైన్‌లో ఇళ్లు లేనటువంటి నిరుపేద అయి వుండాలి. ఇన్‌కం గ్రూప్ మన దగ్గర వుంది. ఆ ఇన్‌కం గ్రూప్ క్రింద మనం ఐడెంటిఫై చేస్తున్నాం. వాళ్లందరికి ఎలిజబిలిటి వుంటుంది.

మిస్టర్ ఛైర్మన్: నెక్స్టు క్వశ్చన్ నెంబర్: 166 (2707)

<u>విశాఖ మహానగర పురపాలక సంస్థ విస్తరణ</u>

ప్రశ్న నెం.166 (2707)

సర్వ శ్రీ దాడి వీర భద్రరావు, మల్లుల లక్ష్మీ నారాయణ(పశ్చిమగోదావరి), సిద్ధా రాఘవరావు (అసెంబ్లి) :

గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గ్రేటర్ విశాఖపట్నం కార్పొరేషన్ పరిమితులను విస్తరింప చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;
ఆ) అయితే, దానిలో చేర్చడానికి ప్రతిపాదించిన ప్రాంతాలు ఏవి?

మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ ఛైర్మన్: దాడి వీరభద్రరావు గారు పుట్ యువర్ సప్లిమెంటరీస్, మీరు ఎప్పుడు వైజాగ్ మీద కాన్సన్ట్రేట్ చేస్తున్నారు. You are Leader of the Opposition.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, హైదరాబాద్ తరువాత మరి విశాఖపట్నమే ప్రాముఖ్యత గల పట్టణంగా కావాలని మా కోరిక. మా జిల్లా నుంచి ఎక్కువగా అడుగుతున్నారని వారంటున్నారు. సార్, మంత్రిగారి వద్ద ఇంకా ఎక్కువ సమాచారం వుండి వుండవచ్చు. కానీ, వారు ప్రిలిమినరి సమాధానమే ఇచ్చారు. ఈమధ్య కలెక్టర్ గారు కూడా పరిశీలన చేశారు. కొన్ని ప్రాంతాలను కలపాలని చెప్పి. భీమిలి, అనకాపల్లి తదితర చుట్టూ వున్న ప్రాంతాలను గ్రేటర్ విశాఖ క్రిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో, వాటిని కలిపితే ఎట్లా వుంటుందనేటటువంటి అభిప్రాయాన్ని తీసుకుని వాటిమీద ఎక్సర్‌సైజ్ చేసినట్టుగా కూడా తెలిసింది. దానికి సంబంధించిన వివరాలు ఏమైనా మంత్రిగారి వద్ద వుంటే, వాటిని తెలియజేస్తారని నేను ఆశిస్తున్నాను. తరువాత ఇంకా ఏమైనా, చుట్టుప్రక్కల వుండేటటువంటి అర్బన్ ఏరియాస్‌లో అభివృద్ధి కార్యక్రమాలు పెద్దఎత్తున జరగాలన్నా, ఇంకా జెఎన్ఎన్‌యుఆర్‌యం గ్రాంట్స్ వచ్చి, దాని ద్వారా అభివృద్ధిచేయాలన్నా స్కోప్ వుండాలన్నా, అలాగే దాని తాలూకు జ్యూరిస్‌డిక్షన్ పెంచితే, మంచి ఫలితాలుంటాయని తెలుస్తుంది. అందుచేత దానిమీద ప్రభుత్వ వైఖరి ఏమిటో మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు, శ్రీ దాడి వీరభద్రరావు గారు మాట్లాడుతూ, ఇప్పుడు వున్నటువంటి గ్రేటర్ విశాఖపట్టణం మున్సిఫల్ కార్పొరేషన్‌కు అదనంగా కొన్ని పట్టణాలు గానీ, కొన్ని గ్రామాలు గానీ కలిపేటటువంటి అవకాశం వుందా అని అడిగారు. అధ్యక్షా, గతంలోనే జి.వో. ఎం.ఎస్.నెంబర్. 938, మున్సిఫల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవెలప్‌మెంట్ డిపార్టుమెంటు ద్వారా 21.11.2005లో దాదాపు 533 sq.kms. వున్నటువంటి గ్రేటర్ విశాఖను ఏర్పాటు చేయడం జరిగింది. అది చేసినప్పుడే 32 ప్రాంతాలను, అలాగే గాజువాక మున్సిపాలిటిని ఇందులో చేర్చడం జరిగింది.

ఉ. 11.20

ఇవన్నీ చేర్చిన తరువాత గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అయ్యింది. పెద్దలు వీర భద్ర రావుగారు అడిగేది భీమిలి, అనకాపల్లిని కూడా వీటిలో చేర్చే అవకాశం ఉందా అని. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదనలు ఏమీ లేవు. అర్బన్ డెవలప్‌మెంట్ మున్సిపాలిటీలకు, ఇప్పుడున్నటువంటి ప్రాంతానికి అదనంగా మూడు కిలోమీటర్ల పరిధిలో ఏ గ్రామాలైనా, పట్టణాలైనా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిసిపోయేటటువంటి ప్రతిపాదనలు ఉన్నట్లయితే వాటిని పంపించమని ఇంతకుముందే జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇంతవరకూ అటువంటి ప్రతిపాదనలు రాలేదు. మరొకసారి ప్రభుత్వం జిల్లాకలెక్టర్లకు రిమైండర్లు పెట్టి, కటాఫ్ డేట్ కూడా ఇచ్చి, ఆ తేదీలోగా ప్రతిపాదనలు రావాలని వారికి ఆదేశాలు జారీ చేస్తాము. అటువంటి ప్రతిపాదనలు ప్రభుత్వానికి వచ్చినప్పుడు వాటిని పరిశీలించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, జీవిఎంసి పరిధిలో గాజువాక, గోపాలపురం విలేజ్‌లు పెరిగాయి. Staffing pattern పెంచవలసినవసరం ఉంది. స్టాఫ్ లేక అడ్మినిస్ట్రేషన్ చాలా కష్టమైపోతోంది. ప్రభుత్వం గెజిటెడ్ ఆఫీసర్లకే జీతాలు ఇస్తోంది తప్ప, మిగిలినవారందరికీ జీవిఎంసి ఓన్ ఫండ్ నుంచే వారికి జీతాలు ఇవ్వడం జరుగుతోంది. అంతేకాక అడిషనల్ స్టాఫ్‌ని ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించారు. ఆ ప్రతిపాదనలను ఆమోదించి, వారికి పర్మిషన్ ఇచ్చినట్లయితే, అడ్మినిస్ట్రేషన్ ఇంకా బాగా జరగడానికి అవకాశం ఉంటుంది. త్వరలోనే వీటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆనం రామనారాయ రెడ్డి :- అధ్యక్షా, స్టాఫింగ్ ప్యాట్రన్ గురించి అడిగారు, ఇప్పటికే ఇది ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది. దీనిమీద డీటైల్డ్ స్టడీ చేయడం జరిగింది. ప్రాసెస్‌లో ఉన్నాము. త్వరలోనే మున్సిపాలిటీలలో, కార్పొరేషన్లలో కూడా స్టాఫింగ్ ప్యాట్రన్ ఫిక్స్ చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది. త్వరలోనే ఉద్యోగస్తులకు సంబంధించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

## హెచ్.ఎం.డి.ఎ.కు బృహత్ప్రణాళిక

ప్రశ్న నెం. 167 (2400)

శ్రీ కె.ఆర్. ఆమోస్ (అసెంబ్లి) :

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ బృహత్ ప్రణాళికను రూపొందిస్తున్న విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, ఎప్పటిలోగా దీనిని అమలుచేయడమవుతుంది ;
ఇ) పాటించే విధానం దాని ఖరారు నిమిత్తం పెండింగులో వున్నదా?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం. రామనారాయణ రెడ్డి):

అ) అవునండీ.
హైదరాబాదు మహానగర అభివృద్ధి సంస్థ (i) హెచ్ఎండిఏ అధికార పరిధి క్రింద పూర్వపు హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ ప్రాంతపు విస్తరణ ప్రాంతానికి (4800చ.కి.) బృహత్ ప్రణాళికను, (ii) హెచ్ఎండిఏ కోర్ ప్రాంతానికి (పూర్వపు హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను) సవరించిన బృహత్ ప్రణాళికను, రూపొందిస్తున్నది.
ఆ) విస్తరించిన ప్రాంతం విషయంలో ప్రణాళిక 2010, ఆగస్టు నాటికి సిద్ధంగా ఉంటుంది. హైచ్ఎండిఏ కోర్ ప్రాంతం విషయంలో సవరించిన బృహత్ ప్రణాళిక 2009, డిసెంబరు నాటికి సిద్ధంగా ఉంటుంది.

ఇ) కోర్ ప్రాంతం విషయంలో గతంలో మంజూరైన బృహత్ ప్రణాళికను అనుసరించడమవుతున్నది. కొత్తగా చేర్చిన ప్రాంతం విషయంలో బృహత్ ప్రణాళిక ఖరారు పెండింగులో ఉన్నందున పట్టణ, గ్రామీణ ప్రణాళికల నియమాలను అనుసరించడమవుతున్నది.

శ్రీ కె.ఆర్. అమోస్ :- అధ్యక్షా, Extended areas plan August 2010 కు రెడీ అవుతుందని అన్నారు. మాస్టర్ ప్లాన్‌ని ఎన్ని సంవత్సరములకు ఒకసారి టేకప్ చేస్తారు? క్రొత్తగా మున్సిపాలిటీలు జాయిన్ అవుతున్నాయో, వాటికి సంబంధించి ఇంత గ్యాప్ వదిలితే, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ప్లాన్ తయారైనప్పుడు, దీనికి, దానికి అడ్జస్ట్‌మెంట్ ఎలా అవుతుంది? మంత్రిగారు దీనికి క్లారిఫికేషన్ ఇవ్వవలకిందిగా కోరుతున్నాను. ఎగ్జిస్టింగ్ మున్సిపాలిటీలు ఏవైతే ప్రక్కనున్నాయో, వాటన్నింటిని ఇష్టంవచ్చినట్లుగా చేసి, తరువాత మెర్జి చేసి, హైదరాబాద్ మెయిన్ మాస్టర్ ప్లాన్ వచ్చినప్పుడు ఏవిధంగా అడ్జస్ట్ అవుతుంది. దీనిలో ఓవర్ ల్యాపింగ్ ఉంది. దీనిని క్లారిఫై చెయవలసిందిగా కోరుతున్నాను. రెండవ విషయం రెగ్యులరైజేషన్‌కి సంబంధించి చాలా పెండింగులు ఉన్నాయి. వీటన్నింటిని ఏ ప్లాన్ ప్రకారం చేస్తారు, ఉన్న ప్లాన్ ప్రకారమా లేక వేరే ప్లాన్ ఏమైనా ఉందా, ఏ ప్లాన్ ప్రకారం చేసినా గ్యాప్ వస్తుంది కదా. మాస్టర్ ప్లాన్ అన్నప్పుడు దానికి తగినట్లుగా దీనికి extend చేసుకుంటూ, రెగ్యులరైజేషన్ కూడా అదే పద్ధతిలో చేసుకుంటే బాగుంటుంది కానీ, వేరే విధంగా చేయడం ద్వారా మళ్ళీ మొదటికి వచ్చే అవకాశం ఉంటుంది కావున దీనిని సరైన పద్ధతిలో వర్కవుట్ చేస్తే బాగుంటుందని నా ఆలోచన.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు హెచ్ఎండిఏ గురించి, ఇప్పుడున్న మాస్టర్ ప్లాన్ విధానం గురించి అడిగారు. ఇప్పుడున్నటువంటి దానిలో ఒకసారి హుడా ప్లాన్‌ని తయారు చేయడానికి ప్రయత్నం చేశాం. ఇంతకుముందున్న మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదుకు సంబంధించి కోర్ ఏరియాలలో మాస్టర్ ప్లాన్ ఉంది. దానిని పట్టుకుని ఈ హుడాకి సంబంధించి మాస్టర్ ప్లాన్ తయారు చెయ్యాలని, హెచ్ఎండిఏ అయిన తరువాత దీనిని పెద్ద ఎత్తున మాస్టర్ ప్లాన్ తయారు చెయ్యాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ రోజు జిహెచ్ఎంసి ఏరియా 625.50 స్క్వేర్ కిలోమీటర్లు ఉంది. భువనగిరి మున్సిపాలిటీ -9.6 స్క్వేర్ కి.మీ., సంగారెడ్డి మున్సిపాలిటీ – 13.6 స్క్వేర్ కి.మీ ఉన్నాయి. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాలలో 849 గ్రామాలను కలుపుకుంటే, మొత్తం మీద ఇప్పుడున్నటువంటి హెచ్ఎండిఏ యొక్క పరిధి సుమారు 7,146 స్క్వేర్ కి.మీ. ఉంది. దీనికి ఖచ్చితమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్న ఉద్దేశ్యంతో, దీనిని తయారు చేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న మేరకు మెస్సర్స్ అడాప్ట్ టెక్నాలజీ కన్సల్టెన్సీని కూడా అపాయింట్ చేయడం జరిగింది. ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ తయారు చేయమని ఆగస్టు, 2008లో ఈ కన్సల్టెన్సీకి చెప్పడం జరిగింది. ఆ కార్యక్రమం జరుగుతున్నది. గౌ.సభ్యులడిగిన దానికి సమాధానంగా ఇప్పటికే ప్రభుత్వంలో డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంట్ ఉంది. ఈ డిపార్టుమెంట్‌లో ఉన్నటువంటి నిబంధనలను అనుసరించి కోర్ ఏరియా నెట్‌వర్క్‌లో ఉన్నటువంటి మాస్టర్ ప్లాన్‌కి అనుసంధానంగానే, పర్మిషన్లు ఇవ్వడం జరుగుతున్నది. హెచ్ఎండిఏ ప్లాను పూర్తి అయిన తరువాత ఇబ్బందికర పరిస్థితులు వస్తాయేమోనని ముందుగా గుర్తించాము కనుకనే ఎంసిహెచ్‌లో ఉన్నటువంటి మాస్టర్ ప్లాన్ ప్రకారం దీనికి అనుసంధానంగా హెచ్ఎండిఏ ప్లాన్ రావాలని, సక్రమమైన క్రమబద్ధీకరణ జరగాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. 2010 ఆగస్టునాటికి మాస్టర్ ప్లాన్‌ని పూర్తిచేసి, పబ్లిష్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తు న్నాను.

## సహకార వ్యవసాయ వ్యవస్థను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 168 (2681)

సర్వశ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం), ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం), పువ్వాడ నాగేశ్వరరావు:

గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ టెక్నాలజి మిషన్, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, ఆర్ఎస్ఎడి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) మన రాష్ట్రంలో సహకార వ్యవసాయ పద్ధతిని ప్రవేశపెట్టడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా ;
ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి ;
ఇ) సహకార వ్యవసాయాన్ని విజయవంతం చేసేందుకు అట్టి ఆదర్శవంతమైన పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నాయని భావిస్తున్నారా ;
ఈ) సహకారం పేరుతో వ్యవసాయ రంగంలోకి ప్రవేశించే కంపెనీలు, కాంట్రాక్టర్లను అడ్డుకునే అవకాశం ఏదైనా వుందా ;
ఉ) అయితే, రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

వ్యవసాయ, వ్యవసాయ టెక్నాలజి మిషను, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, ఆర్ఎస్ఎడి శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి):

అ) ప్రభుత్వం, గ్రామంలోని భూ కమతాలన్నింటినీ ఏకీకరణకు ప్రోత్సహిస్తూ, ఆధునిక వ్యవసాయ పద్ధతులను వినియోగించడం ద్వారా సమగ్ర సమిష్టి వ్యవసాయ సేద్యాన్ని చేపట్టడం కోసం పథకాన్ని రూపొందించే పనిలో ఉంది.
ఆ) ఇంకా పథకాన్ని రూపొందించాల్సి వుంది.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చుక్కా రామయ్య :- అధ్యక్షా, 60 సంవత్సరముల క్రితం ఈ ప్రాంతంలో చారిత్రాత్మకమైన భూ పోరాటం జరిగింది. ప్రజలలో చాలా ఆందోళన ఉందని మీకు మనవి చేస్తున్నాను. ఎన్నో రకాలుగా క్యాబినెట్ నిర్ణయాలు బయటకు వస్తున్నాయి, అవి నిజమో కాదో నాకు తెలియదు కానీ, బయటకు వచ్చాయి. ఆ నిర్ణయాలకు స్పష్టత లేకపోతే మాత్రం ప్రజలలో ఇంకా అపోహలు ఎక్కువగా పెరగడానికి అవకాశం ఉంది. దీనికి సంబంధించి కొన్ని ప్రశ్నలు మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 11.30

భూకమతాల ఏకీకరణ వల్ల రైతులు తమ భూములపై హక్కును కలిగి ఉంటారా, ఉండరా? రెండవది, అసైన్డ్ భూముల్ని సాగు చేసుకోవడానికి రైతులకు హక్కు ఉంటుందా ఉండదా? అసలు ఇది సమష్టి వ్యవసాయమా? లేకుంటే, సహకార వ్యవసాయమా దీనికి కంపెనీ రూల్స్ వర్తిస్తాయా సహకార చట్టం యొక్క రూల్స్ వర్తిస్తాయా? చిన్న కమతాల్ని ఎలా ప్రోత్సహించాలో మీరు చెపుతున్నారు. చిన్న కమతాలను చేయడం వల్ల రష్యా, చైనాలో ఏమి జరిగిందో మీ అనుభవంలో ఉందా? వీటికి సమాధానం చెప్పి, ప్రజల్లో ఉన్నటువంటి ఆందోళనను తొలగించవలసిందిగా ప్రార్థన.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇది ముఖ్యమైన విషయం. పెద్దలు చుక్కా రామయ్యగారు అయిదారు ప్రశ్నలు వేశారు. వాటికి ఎలబరేట్‌గా సమాధానం చెప్పాలంటే, చాలా సమయం పడుతుంది. ఇప్పటికే పదకొండున్నర అయింది. ఇంకొక రూపంలో దీన్ని మీరు అలౌ చేస్తే, పూర్తిగా నేను సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. అయితే నేను ఒకటి మాత్రం చెప్పదలచుకున్నాను. ఏ రైతు కూడా భూమిపై తన హక్కును కోల్పోడు. ప్రభుత్వం భూమిని తీసుకోదు. ఒక ఊరిలో రెండొందల మంది, మూడొందల మంది కలిసి ఒక సంఘంగా ఏర్పడి, ఆ భూమి కమతాలన్నింటిని ఒక చోట పెట్టి, వాటన్నింటిని కలెక్టివ్ ఫార్మింగ్ కింద సేద్యం చేసుకునే విధంగా చేయాలన్నది ఆలోచన. అయితే రాష్ట్రంలో ఉన్నటువంటి ఒక కోటి ఇరవై లక్షల రైతు కుటుంబాలకు ఈ విధానాన్ని వర్తింప చేస్తామని కూడా లేదు. జిల్లాలో కేవలం రెండు గ్రామాల్లో మాత్రమే మేము చేయాలనుకుంటున్నాము. అందులో ఎన్ని ఎకరాలు వస్తే అన్ని ఎకరాల్లో చేస్తాము. ఇప్పటికే ఒక అవుట్‌లైన్‌తో ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చాము. ఇప్పటికే కొన్ని అప్లికేషన్లు, కొన్ని ఎంక్వయిరీలు అగ్రికల్చర్ కమీషనర్ దగ్గరకు వచ్చాయి. ఇప్పటికే మా అధికారులంతా in consultation with legal luminaries ఒక చట్టాన్ని కూడా రూపొందిస్తున్నారు. వారు చట్టాన్ని రూపొందించే ముందు ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన వాళ్లతో, అదే విధంగా పెద్దలు ఎం.వి.రావు, స్వామినాథన్ వంటి వారందరీ సలహాలు కూడా తీసుకోవడం జరిగింది. రైతుల్ని మరింతగా మెరుగుపరచాలన్నదే మా లక్ష్యం. కేవలం, 20, 40 గ్రామాల్లో చేసే ప్రయత్నం ఇది. ఇందులో ఎవరూ భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదు. అనుమానానికి, భయానికి మందు లేదు. నేను ఇందాక కూడా ముఖ్యమంత్రిగారితోనూ, అధికారులతోనూ మాట్లాడాను. వారి అభిప్రాయాలు తీసుకున్నాము. చట్టాన్ని తీసుకుని వచ్చే ముందు, దానికి సంబంధించి ముందుగా బిల్లును సభలో ప్రవేశపెడతామా, లేక ఆర్డినెన్స్ రూపంలో తీసుకుని వస్తామా, అప్పటి పరిస్థితులను బట్టి తీసుకుని వస్తాము, before that also, డ్రాఫ్ట్ బిల్లును వెబ్‌సైట్‌లో ఉంచుతాము. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీల లీడర్లకు, ఇతర ఫ్లోర్ లీడర్స్‌కు పంపిస్తాను. దాని మీద మీ కామెంట్స్ పంపండి. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలోనే చేస్తాము, there is no compulsion. ఎక్కడయితే రైతులు స్వచ్ఛందంగా వస్తారో అక్కడే ఉంటుంది, లేకుంటే లేదు.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, కంపల్సరీ కాదని మంత్రిగారన్నారు. బాగానే ఉంది. అయితే ఒక పెద్ద రైతు దగ్గర నుండి వేయి ఎకరాలు తీసుకుని, దాని పక్కనే ఒక ఎకరం భూమి మాత్రమే ఉన్న నాబోటి వాడు ఇవ్వడానికి ఇష్టపడడు. అటువంటప్పుడు నాకు దారి గాని, నీళ్లు గాని ఎలా కల్పిస్తారు. నా హక్కును ఎలా కాపాడతారు? నా భూమిపై నాకు భద్రత ఎలా ఉంటుంది? ఎలా గ్యారంటీ ఇవ్వగల్గుతారు? చుట్టూ అందరూ కోఆపరేటివ్ వ్యవసాయం చేస్తారు. అటువంటప్పుడు నా ఒక్కడి భూమిని మీరు ఎలా రక్షిస్తారు?

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడే మాట మార్చారు. ఇందాక అందరూ సహకరిస్తేనే చేస్తామన్నారు. ఇప్పుడేమంటున్నారు జాయింట్ ఫార్మింగ్ అంటున్నారు. అది ఏ రకమైన ఫార్మింగ్ అయినా గాని, భూమిపై తాము హక్కును కోల్పోతామనే భావన ప్రజల్లో ఉందని మీకు మనవి చేస్తున్నాను. భూమి హక్కును పోగొట్టి, బినామీ పేర్ల మీద షేర్లను కొనే విధంగా మీరొక సొసైటీని ఫార్మ్ చేసినట్లయితే, తెలంగాణ ప్రాంతంలో వెనుకటి రోజుల్లో ఉన్న తెల్లదొరతనపు రోజుల్ని తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తున్నారనే భావన ప్రజల్లో ఉందనే విషయాన్ని మాత్రం మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది ముఖ్యమైన విషయం. నిన్న బిఏసిలో మనం డిస్కస్ చేసుకున్నది ఏమిటంటే, సమావేశపు పని దినాలు తక్కువుగా ఉన్నాయి, టైమ్ సరిపోవడం లేదు కాబట్టి ఈ అంశాన్ని టేకప్ చేయడానికి అవకాశం లేదని అనుకున్నాము. కాబట్టి ఇప్పుడు క్వశ్చన్ అవర్‌లో అయినా కొంత సమయం ఇస్తే బాగుంటుంది...

మిస్టర్ చైర్మన్ : అడగండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కోఆపరేటివ్ ఫార్మింగ్ కానివ్వండి, కంపెనీ ఫార్మింగ్ కానివ్వండి, జాయింట్ ఫార్మింగ్ కానివ్వండి, ఏదయినా సరే, గవర్నమెంట్ ఇచ్చే గైడ్‌లైన్స్ ఏవయితే ఉన్నాయో, వాటి వల్ల రైతులు తమ భూములపై హక్కుల్ని కోల్పేయే విధంగా ఉన్నాయి. వారు తమ యాజమాన్యపు హక్కుల్ని కోల్పోయి, షేర్స్ కింద వాటిని కన్వర్ట్ చేసుకోవలసి వస్తుంది. కోఆపరేటివ్ సంస్థల్లో కాని, కంపెనీల్లో గాని షేర్లుగా ఎప్పుడైతే పెట్టుకుంటారో, అప్పుడు, ఎప్పుడైనా భూముల్ని అమ్ముకోవాలనుకొన్నప్పుడు, షేర్లను అమ్ముకోవాలి. ఎవరూ కూడా భూముల్ని అమ్ముకోవడానికి ఈ విధానం వల్ల అవకాశం ఉండదు. Once for all he is losing. కాబట్టి ఈ విధానాన్ని తీసుకుని రావడం వల్ల అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు ప్రభుత్వానికి కూడా చాలా నష్టం వచ్చే పరిస్థితి ఉంది. ఈ పార్టీ అని గాని, ఆ పార్టీ అని గాని కాదు. ఈ విధానం సద్వినియోగం అవుతుందని అనుకోవడానికి వీల్లేదు. కోఆపరేటివ్ ఫార్మింగ్ కింద ఎవరికో అప్పజెప్పుతాం. లేకపోతే కంపెనీలకు భూములు అప్పజెప్పుతాం. అంటే భారమంతా కంపెనీల మీద పడుతుంది. ఆ మేనేజ్‌మెంట్‌లో ఎవరో ఒకరు దుర్వినియోగం చేసే పరిస్థితి రావొచ్చు. అప్పులు చేస్తారు, గవర్నమెంట్ కొంత లోన్ ఇస్తుంది. వాటన్నింటిని తీర్చలేనపుడు, భూమిని వేలం వేస్తారు బ్యాంకర్లు వచ్చి, అప్పుడు ఓనర్‌షిప్ ఎవరికీ ఉండదు. అందులో భాగస్వామి అయిన ఏ ఒక్క రైతుకు కూడా సెంటు భూమి మీద హక్కు ఉండదు. కావాలంటే మీరు అయిదారు సంవత్సరాల పాటు వెనక్కి తీసుకోకుండా ఒక టైమ్ ఫిక్స్ చేయండి. కాని భూమిపై హక్కులు కోల్పోకుండా చేస్తారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం అస్పష్టంగా ఉంది. ముఖ్యమంత్రిగారేమో జిల్లాకు రెండు గ్రామాల్లో మాత్రమే ప్లాన్ చేస్తున్నట్లుగా నిన్నటి క్యాబినెట్‌లో చెప్పినట్లుగా మాకు ఉన్న సమాచారం. కాని నాకు ఉన్న అభిప్రాయం ప్రకారం, కార్పొరేట్ లేదా కంపెనీ వ్యవసాయం వల్ల ప్రజలకు, రైతాంగానికి నష్టం జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ విధానాన్ని ఉపసంహరించుకోనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా? ఉపసంహరించుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను. నేను పేపర్ అడ్వర్టైజ్‌మెంట్ చదివాను. ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. కాని

అడ్వర్టైజ్‌మెంట్‌లో చాలా స్పష్టంగా ఉంది. రైతులు షేర్లు కొనుక్కోవాలని, రైతులకు హక్కులు ఉండవని చెప్పారు. ఇప్పుడు మంత్రిగారు చెప్పిందే కరెక్టు అయితే, ఆ అడ్వర్టైజ్‌మెంట్‌ను విత్‌డ్రా చేసుకోమనండి. ప్రజల్లో ఉన్న అపోహల్ని తొలగించే విధంగా, కేవలం డ్రాఫ్ట్ స్టేజ్‌లోనే ఉందనే విషయాన్ని ప్రజలకు చెపుతారా? పేపర్లో ఇచ్చిన సి.ఎం. గారి స్టేట్‌మెంట్ చదివాను. I do not know, Minister has to say whether it is true or not ? సహకార వ్యవసాయం ఎట్టి పరిస్థితుల్లో ఆగేది లేదన్నట్లు పేపర్లో వచ్చింది. దాన్ని క్లారిఫై చేయండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఆగుతుంది అని నేను చెప్పలేదే ! ఖచ్చితంగా జరుగుతుంది, ఇంప్లిమెంట్ అవుతుంది. ఏదో ఒక గ్రామంలో, రెండు గ్రామాల్లో లేకపోతే 40 గ్రామాల్లో ఎక్కడయితే రైతులు స్వచ్ఛందంగా ప్రభుత్వ విధానాల్ని ఒప్పుకుని ముందుకు వస్తారో, అక్కడ ఖచ్చితంగా అమలుపరుస్తాము. Nothing can stop.

ఉ.11.40

వీరేదో భూ పోరాటాలు జరిగాయనే మాట చెప్పారు. నిజమే, చరిత్రను ఎవరూ కాదనరు. Congress Party is committed to that. ఇప్పటికే 6 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని గత 5 సంవత్సరాలలోనూ పంచాము. దాదాపు 10, 15 లక్షల ఎకరాల అటవీ భూములను గిరిజనులకు ఇవ్వడం జరిగింది. పేద వారి దగ్గర భూమి వుండాలనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది.

నేను వారిని ఇన్‌సల్ట్ చేయాలని చెప్పడం లేదు, ఒక్క కంపారిజన్ గురించి చెబుతున్నాను. మేము ప్రభుత్వంలోకి రాక ముందు ఎలక్ట్రిసిటీ సబ్సిడీ, ఇరిగేషన్, హార్టీకల్చర్, అన్నీ కలుపుకుని రూ.7200 కోట్లను 2003-04లో రైతు రంగానికి బడ్జెట్ నుంచి ఖర్చు పెడితే, ఇప్పుడు మేము రూ.32000 కోట్లు ఖర్చు పెట్టాము. That is our concern. టైమ్ ఎక్కువగా లేదు కాబట్టి నేను ఎక్కువగా చెప్పను కాని, ఒక్క మాట చెబుతాను.

శ్రీ పి. యాదగిరి (అసెంబ్లి) : ఇప్పుడు టోటల్ బడ్జెట్ ఎక్కువ వుంది కదా.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : ఆ రోజు అది మీ బడ్జెట్, ఈ రోజు ఇది మా బడ్జెట్. అంతే తేడా.

శ్రీ చుక్కా రామయ్య : మీకు రైతుల పట్ల సానుభూతి లేదని నేను అనడంలేదు. మీకు రైతుల పట్ల సానుభూతి వున్నది, వారిని సానుభూతితో చూస్తున్నారు. అయితే అసలు రైతులే వుండకుండా చేయడానికి కొత్త పద్ధతులను అవలంభిస్తున్నారు. మాకు అది బాధగా వున్నది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మీరు పెద్ద వారు, దయచేసి అపార్థం చేసుకోవద్దు. వారి ఇంటరెస్ట్స్ ప్రొటెక్ట్ చేయడానికే మేము అనేక కార్యక్రమాలను చేపట్టాము. మీకు తెలుసు అధ్యక్షా, మీరు కూడా గ్రామాల నుంచి వచ్చారు. మేము ఎంఎస్‌పి ఇచ్చినా, ఉచిత విద్యుత్ ఇచ్చినా, ఉత్పాదకత పెంచినా, పావలా వడ్డీకే రుణాలు ఇచ్చానా, ఇన్ని చేసినా, గతం కంటే రైతు పరిస్థితి మెరుగైంది కాని, ఇతరులతో పోల్చినపుడు, చిన్న పల్లీలు అమ్ముకునే వారితో పోల్చినా కూడా అంత సమానంగా వారి ఆర్థిక వనరులు పెరగలేదనే మాట వాస్తవం . ఈ రోజు ప్రధానంగా ప్రస్తుతం వున్న రైతు ఆదాయం కనీసం రెండు మూడు రెట్లు పెంచాలి అనే ఆలోచనతో అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాము. I do not think no one can disagree with us.

ఉన్న వాటిని బలోపేతం చేస్తూనే కొన్ని గ్రామాలలో వీరికి ఉపయోగపడేలా ప్రయోగాత్మకంగా చేయాలి, బయట కంపెనీల వారు రారు, ఆ ఊళ్లో వుండే 100, 200 మంది ఆ భూమికి సంబంధించిన వారే వస్తారు కాబట్టి మెకనైజేషన్ వస్తుంది, అధునాతనమైన టెక్నాలజీని పెడదాము., మార్కెటింగ్ టై అప్ పెడదాము, గోడౌన్స్‌ను పెడదాము అని అనుకుంటున్నాము. ప్రభుత్వం డబ్బు ఖర్చు పెడుతుంది. 40 గ్రామాలలో రూ.1000 కోట్లు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నాము. రైతు కోసం ఎవరైనా ఖర్చు పెడతామంటే దయచేసి అబ్జెక్షన్ పెట్టకండి.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

మేమైతే ఇది ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని అనుకుంటున్నాము. మీలో అందరూ అనను కాని, కొంతమంది ఫెయిల్ కావాలని అనుకుంటున్నారు. ఒకవేళ ఆ విధంగా ఫెయిల్ అయినా నష్టమేముంది ? రైతు కోసం ఖర్చు పెడతాము. రైతు కోసం రూ.1000 కోట్లే కాదు, రైతు కోసం అవసరమైతే ఈ ప్రభుత్వాన్నే కుదువ పెట్టడానికి కూడా సిద్ధంగా వున్నాము. It is a farmer's Government. మేము చేసే ప్రయత్నం మేము చేస్తాము.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మీరు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు ? భుజాలు తడుము కోవద్దు.

(తిరిగి అంతరాయం)

నేను కొంతమంది అన్నాను. దయచేసి భుజాలు తడుముకోవద్దండీ.

(ప్రతిపక్ష సభ్యులందరూ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు)

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం)

(పిడిఎఫ్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీ దాడి వీరభద్ర రావు : సర్, డిస్కషన్‌కు టైమ్ చాలదు కాబట్టి నేను క్లుప్తంగా ముగిస్తాను. మంత్రి గారు చాలా స్పష్టంగా ఫెయిల్ అయిపోతే అవనివ్వండి, చూద్దామని అన్నారు. అట్లా ఫెయిల్ అవనిస్తే రైతులు పూర్తిగా నష్టపోతారు. యజమానులైన రైతులు బికార్లయిపోతారు. మా స్టాండ్ మాది, మీ స్టాండ్ మీది అనే ధోరణిలో మాట్లాడుతున్నారు కాబట్టి, ప్రభుత్వం క్రిందకు వచ్చే పరిస్థితి ఎక్కడా కనిపించలేదు కాబట్టి, ఓనర్‌షిప్ పోకుండా చూడడానికి వారు సిద్ధంగా లేరు కాబట్టి ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : సర్, రికార్డులను సెట్ చేయడానికి ఒక మాట చెబుతాను. ప్రతిపక్ష నాయకులు వాకౌట్ చేస్తూ ఏమన్నారంటే ఫెయిలైతే అవనివ్వండి అని నేను అన్నానని అన్నారు. నేను అట్లా అన్నానా ? ఫెయిల్ కావాలని మీలో కొంత మంది కోరుకుంటున్నారని అన్నాను. రైతు కోసం మేము అనేకమైన కార్యక్రమాలు చేస్తున్నాము. ఖచ్చితంగా సక్సెస్ అవుతుంది, సక్సెస్ చేసి తీరుతాము. That is the will of Mr. Y.S.Rajayasekhara Reddy's Government.

ఒకవేళ మీ కోరిక ప్రకారం ఫెయిల్ అయినా, రూ.1000 కోట్లు రైతు కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టడం తప్పా ? నేను ఏమన్నాను, రైతు బాగు కోసం ఇప్పుడు వున్న ఆదాయం కంటే 2, 3 రెట్లు పెంచడానికి, వారి జీవితాలు బాగు పడడానికి 40 గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేస్తున్నాము. తిప్పేస్వామి గారి ఊళ్లో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని అంటున్నారు. వద్దని అంటామా ? వీరెవరైనా సేద్యం చేసే వారేనా ?

ఉ.11.50

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లి) : ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సహకార వ్యవసాయం మా గ్రామంలో చాలా మందిని ఆకర్షించింది. దాదాపు 200 మంది రైతులు రెండు వేల ఎకరాలలో వ్యవసాయం చేయడానికి రెడీగా ఉన్నారు. ప్రభుత్వం ద్వారా సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

## ఆసుపత్రులలో వృద్ధ సంరక్షక వార్డులు

ప్రశ్న నెం: 169 (2413)

సర్వశ్రీ వాసిరెడ్డి వరద రామారావు (విజయనగరం), శ్రీ కె.ఆర్. ఆమోస్:

గౌ వైద్య విద్యాశాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) వృద్ధులకు మరింత వైద్య సంరక్షణను విస్తరింపచేయడానికి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక వృద్ధాప్య వైద్య సంరక్షణ వార్డులను ప్రారంభించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

ఆ ) అయితే, వాటిని ఎప్పటిలోగా అమలు పర్చడమవుతుంది?

వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ పి. సుదర్శన్ రెడ్డి):

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు : మొదటి జవాబు ' నో సార్ ' అన్నారు. ఓల్డ్ ఏజ్ హోమ్స్ పెడుతున్నారు. ఆసుపత్రులలో సెపరేట్ వార్డులు పెడుతున్నారు. దీనివల్ల వృద్ధులు కష్టాలు అనుభవిస్తున్నారు. తమ ద్వారా ఏదైనా ఒకటే సెపరేట్ వార్డ్ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డిః వృద్ధులకు గుండె జబ్బులు, ఊపిరి తిత్తులకు సంబంధించినవి, కంటి జబ్బులు ఇతరత్రా సమస్యలు వస్తున్నాయి. ఒక్కో ఫ్లోర్‌లో ఒక్కో డిపార్ట్‌మెంట్ ఉంటోంది. డాక్టర్లకుకానీ, నర్సులకుగాని వీటికి సంబంధించి వేరే వార్డ్ చేస్తే ఇబ్బంది అవుతుందని ఆలోచిస్తున్నాము. వృద్ధులకు ఈ రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని అనుకున్నారు. అదే విధంగా చేస్తున్నాము. తప్పకుండా మళ్లీ డాక్టర్లతో చర్చించి కొద్దిగా అవకాశం ఉన్నా తప్పకుండా చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావుః వార్డ్స్ గురించి సెపరేట్‌గా ప్రయత్నం చేయమనండి

శ్రీ పి. సుదర్శన్‌రెడ్డిః ప్రయత్నం చేద్దాము.

<u>భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం</u>

Q.No. 170 (2412)

SRI POCHIM REDDY SUBBA REDDY, SRI K.R.AMOS.

Will the Hon'ble Minister for Labour and Employment, be pleased to state:

a) The number of workers identified as Building construction Workers;
b) The Welfare Programme implemented though the construction workers welfare Board;
c) total amount collected from contractors as cess and utilized towards the welfare of workers?

MINISTER FOR LABOUR EMPLOYMENT, TRAINING & FACTORIES (SRI R.VENKAT REDDY)

a) 21.15 lakh persons have been identified as buidling & other construction workers, out of which 11.388 workers have been registered under the pilot project.
b) The A.P. Building and Other Construction Workers Welfare Board, has worked out certain Welfare Schemes for the Building and Other Construction Workers such as Maternity Benefit Schemes, Accident Insurance Scheme, Scholarships to Children, coverage under Rajiv Arogya Sri Scheme and Training Schemes for Safety & Health of the Workers.
c) R.202 Crores has been collected as Cess as on 30-6-2009 and an amount of Rs.1,90,000 has been disbursed under the Welfare Schemes only in respect of the registered workers in the last two months.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్ష, ఒకే బోర్డ్ పెట్టారు. ఆన్సర్‌లో రూ.202 కోట్లు మాత్రమే సెస్ వసూలు అయిందని చెప్పారు. రూ.500 కోట్లు వసూలు అయినట్లు మా దృష్టికి వచ్చింది. అది నిజమా, కాదా? ఏ ఏ గ్రేడ్స్‌కి సంబంధించిన వారిని ఈ బిల్డింగ్ వర్కర్స్‌గా నమోదు చేస్తున్నారు. బిల్డింగ్ వర్కర్స్‌గా నమాదు చేయడానికి రూ.50 అప్లికేషన్‌కే పెట్టారు. మినిమం అప్లికేషన్‌కి రూ.10 పెడితే బాగుంటుంది. వారు అంతా కార్మికులు, దానిని తగ్గించవలసిన ఆలోచన చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సంక్షేమ బోర్డ్‌లో కార్మిక సంఘాల ప్రతినిధులను చేర్చే అవకాశం ఉందా? ఇది స్టేట్ గవర్నమెంట్ నియంత్రణలో ఉంటుందా? సెంట్రల్ గవర్న

మెంట్‌కి ఇందులో ప్రమేయం ఉంటుందా? ఉంటే రైల్వే, ప్రాజెక్ట్ వర్కర్స్‌ని సదరు బోర్డ్‌లో చేర్చుకునే అవకాశం ఉందా?

శ్రీ కె.ఆర్. ఆమోస్‌: మంత్రిగారు జవాబులో మొత్తం 21 లక్షల మంది ఉంటారని ఐడెంటిఫై చేశారు. పైలెట్ ప్రాజెక్ట్‌లో మాత్రం 11 లక్షల వర్కర్స్‌ని ఐడెంటిఫై చేశామన్నారు. 21లక్షల మంది కవర్ కావడానికి ఎన్ని సంవత్సరాలు అవుతుంది? రెండవది, మామూలుగా ఈ బిల్డింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ని మూతామేస్త్రీలు సప్లై చేస్తారు. వీరు వర్కర్స్‌ని సప్లై చేసినప్పుడు వారి షేర్ వారు తీసుకొంటే వీరికి మినిమం వేజ్ కూడా రాదు. కాంట్రాక్టర్స్ మినిమం వేజ్ ఇవ్వరు. వారికి మినిమం వేజ్ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా? మూడవది, ఇఎస్ఐ., ప్రొవిషన్స్ వర్కర్స్‌కి ఎక్స్‌టెండ్ చేయడానికి ఉంటుందా?

శ్రీ ఆర్. వెంకటరెడ్డి: ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 15 ఆగస్టు కాబట్టి ఆగస్టు 15 నుండి అన్ని జిల్లాల్లో కూడా అక్టోబరు 2వ తేదీ వరకు ఆ ప్రాంతంలోని శాసనసభ్యులను ఇన్‌వైట్ చేసి అక్టోబరు 2వతేదీ వరకు ఇవ్వాలని మంచి ధృక్పథంలో చేస్తున్నాము, ప్రత్యేకంగా మొదటిసారిగా ఏలూరులో 2009లో రిజిస్ట్రేషన్ చేసి 11,380 మందిని గుర్తించడం జరిగింది. వీరికి సుబ్బారెడ్డిగారు చెప్పినట్లుగా రిజిస్ట్రేషన్ ఫీజు రూ.50 పెట్టాము. నెలకు కేవలం ఒక్క రూపాయి మాత్రమే పెట్టడం జరిగింది. దీనిలో బెనిఫిట్స్ కూడా ఉన్నాయి. రిజిస్ట్రేషన్ చేసిన కార్మికులు మరణిస్తే రూ.2 లక్షలు ఇస్తారు. ఆక్సిడెంట్ వల్ల అంగవైకల్యం అయితే రూ.50,000, సహజ మరణమయితే రూ.30,000, మెటర్నిటి బెనిఫిట్స్ ఇద్దరు పిల్లలవరకూ రూ.5,000 ఇచ్చే కార్యక్రమం ఉంది. సెస్ కూడా 1 శాతంతో వసూలు చేస్తున్నాము. రూ.500 కోట్లు కాదు. ఇప్పటివరకూ రూ202 కోట్లు రావడం జరిగింది. ఒకవేళ ఇప్పటివరకూ ఎంత మంది అంటే జిల్లాలవారీగా కావాలంటే లిస్ట్ పంపిస్తాను. ఈ లిస్ట్ అందరికి సబ్మిట్ చేయడం జరుగుతుంది. మినిమం వేజెస్ ప్రకారంగా కార్మికులకి వర్తింప చేయడం జరుగుతుంది. ఇప్పటివరకూ దాదాపు 15 ఆగస్టు నుండి 97,743 మందిని గుర్తించడం జరిగింది. కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా గాంధి జయంతివరకూ చూసి ఆ ప్రాంతంలో అక్కడున్న జిల్లా శాసనసభ్యులతో కార్డ్‌లు ఇచ్చే కార్యక్రమం చేపడతాము.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

## అటవీప్రాంతంలో సెల్ టవర్ల నిర్మాణం

SNQ . No. 24-E(170 A)

SRI B.CHANGAL RAYUDU, SRI T.BHANU PRASAD RAO AND SRI S.INDRASAIN REDDY;

Will the Minister for Forest, Environment, Science and Technology be pleased to state:

a) Whether it is a fact that the Forest Department is allowing the construction of Cell Towers in Forest Area;
b) if so, the number of towers constructed in the forest area; and
c) whether it is also a fact that honey bees and birds are vanishing in the forest area thereby the production of honey has become down in the State?

MINISTER FOR FOREST, ENVIRONMENT, SCIENCE AND TECHNOLOGY
( SRI P. RAMACHANDRA REDDY)

a) No Sir,
b) Does not arise
c) No Sir,

శ్రీ బి. చెంగల్‌రాయుడుః మంత్రిగారు సమాధానం ఇచ్చారు అటవీ ప్రాంతంలో నిర్మించలేదనీ, విశాఖప ట్టణం నుండి అరకు దారిలో సెల్ టవర్స్ ఆథరైజ్ ఏరియాలో ఉన్నాయని ఈ ప్రశ్న వేయడం జరిగింది. ఏ ఏరి యాలో కట్టబడ్డాయో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. దీని వల్ల అల్ట్రావైలెట్ రేస్ వచ్చి చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఉన్న తేనెటీగలను నాశనం చేస్తున్నాము. సన్నసన్నని పక్షులు దెబ్బతింటున్నాయి. ఇన్ అండ్ అరౌండ్ అనేబదులు అరౌండ్ అండ్ సరౌండ్ ప్లేసెస్‌లో ఉన్న టవర్స్ అన్నీ కూడా తీయించే ప్రయత్నం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్‌కి ఒకే మంత్రిగారు కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించా లని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డిః నాన్ ఫారెస్ట్రీ ఆక్టివిటి చేపట్టాలంటే ఫారెస్ట్ ఏరియాలో సెక్షన్ 2 ఫారెస్ట్ కన్జర్వేషన్ ఆక్ట్ 98 ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం అనుమతి కావలసి ఉంటుంది. అలాంటి టవర్స్ ఈ మధ్యన కట్టలేదు. విశా ఖపట్టణం నుండి అరకు రోడ్డు మీద నేను ప్రయాణించడం జరిగింది. అక్కడ ఫారెస్ట్ ఏరియాలో టవర్స్ లేవు. ప్రభుత్వ ల్యాండ్‌లో కడితే, అది ఫారెస్ట్ ల్యాండ్‌అనే ఆలోచన సభ్యులకు కలిగి ఉండవచ్చు. ఈ పక్షులు, తేనెటీగలు మొదలైనవాటి మీద ప్రత్యేకమైన సర్వే చేపట్టలేదు. ఈ పక్షులు, తేనెటీగలు తగ్గుతున్నాయని కొన్ని చర్యలు తీసు కున్నాము. జిసిసి వారు విశాఖపట్టణంలో సేకరించిన వివరాల ప్రకారంగా అది కూడా వర్షం బాగా పడితే ఫ్లవరింగ్ ఎక్కువ వస్తే తేనెటీగలు ఎక్కువగా వస్తాయి, లేదా గిరిజన కార్పొరేషన్‌లో డబ్బు ఉంటే ఎక్కువ తేనెను కలెక్ట్ చేస్తారు, డబ్బులు తక్కువ ఉన్నప్పుడు తక్కువ కలెక్ట్ చేస్తారు. 2004 నుండి 2009 వరకూ పెద్ద తేడా లేదు. తేనె రూ.3,000 నుండి రూ.2,700 వరకూ క్వింటాల్ ఉంది.

ఇక పక్షుల గురించి చెప్పుకోవాలంటే, మన రాష్ట్రంలో చెప్పుకోదగిన రెండు రకాల పక్షులున్నాయి. 1) కలిమికోడి (2) బుట్టమేక పిట్ట.
కలిమికోడికి లంకమల్లేశ్వరరావు వైల్డ్ లైఫ్ శాంక్చురీ కడపలో పెట్టి వాటిని సంరక్షిస్తున్నాము. (2) బుట్టమేకపిట్టలను రాళ్లపాడు వైల్డ్ లైఫ్ శాంక్చురీ, కర్నూలులో పెట్టి వాటిని కాపాడడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

మ.12.00

**<u>కృష్ణా జిల్లా, కొండపల్లి ఐ.డి.ఎ. వల్ల జల కాలుష్యం</u>**

స్వల్ప వ్యవధి ప్రశ్న నం. 23–ఎం (170 బి)

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లి)

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) కృష్ణా జిల్లా కొండపల్లి ఐడిఎ ప్రాంతం నుండి దుర్వాసనతో కలుషిత మురికినీరు విడుదల అవుతున్నందున కౌలూరు, కత్తుబడాపాలెం చుట్టుప్రక్కన గల గ్రామాలలోని పంటలకు న ష్టం, పశువులు చనిపోవడం, ప్రజలకు అనారోగ్యం కలుగుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) స్థానికులు కాలుష్య నియంత్రణ మండలి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చినప్పటికీ మండలి ఎటువంటి చర్యలు తీసుకోని విషయం వాస్తవమైనా; అయితే, అందుకు గల కారణాలేమిటి;

ఇ) ఇటువంటి ప్రమాదకర పరిస్థితిని సరిచేసేందుకు తీసుకునే చర్యలేమిటి?

అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి) :

అ) లే దండీ. కొండపల్లి ఐడిఎ నుండి కలుషిత నీరు విడుదల వల్ల పంట దెబ్బతింటున్నదని, పశువులు మరణిస్తున్నాయని, ప్రజలకు అనారోగ్యం కలుగుతున్నదని, ఎటువంటి నిర్థిష్ట క్లైయిములు కాలుష్య నియంత్రణ మండలికి నివేదించబడలేదు.

ఆ) లేదండీ. కొండపల్లి ఐడిఎ నుండి వెలుపలకు ఎటువంటి ప్రమాదకరమైన వ్యర్థాలు విడుదల కాకుండా చూసేందుకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి క్రమం తప్పకుండా కొండపల్లి ఐడిఎ లోని పరిశ్రమలను తనిఖీ చేస్తున్నది. ఉల్లంఘనలు గమనించినందున 4 ఆయిల్ పునరుద్ధరణ యూనిట్లను 09-07-2008 వ తేదీన మూసివేయడమయింది. వ్యర్థాలను రీసైకిల్ చేయాలని డ్రైన్లలోకి వెళ్ళే అన్ని అవుట్‌లెట్లను మూసివేయాలనే ఆదేశాలతో వాటిని 05-09-2008 తేదీన తిరిగిప్రారంభించడమయింది.

ఇ) వ్యర్థాల విడుదల ఏదీ లేకుండా చూసేందుకు వ్యర్థాలను ఆవిరి చేయడానికి మల్టీపుల్ ఎఫెక్ట్ ఎవాపరేటరుతో కామన్ ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంటు ప్లాంటును (సిఇటిపి) నిర్మించాలని కొండపల్లి ఐడిఎలోని ఔషధ పరిశ్రమలను మండలి ఆదేశించింది. ఒకసారి సిఇటిపి పనిచేయడం ప్రారంభించిన వెంటనే ప్రస్తుతం వ్యక్తిగత యూనిట్లలో ఆవిరవుతున్న వ్యర్థాలను సిఇటిపికి ఆ పరిశ్రమలు తరలిస్తాయి. ఎలక్ట్రో కెమికల్ టెక్నాలజీని ఉపయోగిస్తూ సిఓడి /రంగు / మలినం, టిడిఎస్‌ను తగ్గించి ఆ తరువాత వడపోయడం కోసం పైలట్ ప్లాంటు అధ్యయనాలు కూడా జరుగుతున్నాయి.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, ప్రశ్నకు సంబంధించిన సమాధానాలలో ఇచ్చిన ఏ, బీ భాగాలకు సంబంధించి అవాస్తవాలు సభ ముందు పెట్టడం జరిగింది. కృష్ణా జిల్లాలోని కొండపల్లి ఐడిఎ సంబంధించిన మురుగునీటి వల్ల వాతావరణం మొత్తం కాలుష్యమైంది. ఆ ప్రాంతంలో ఉన్నటువంటి కౌలూరు, కత్తుబాడిపాలెం, కొండపల్లి గ్రామాలలో ఉన్నటువంటి దాదాపు 250 ఎకరాలలో వరి పంట నాశనమైంది. ఈ కాలుష్యం వల్ల ఆ గ్రామాలలో ఉన్న పశువులన్నీ పునరోత్పత్తి లేకపోవడం వల్ల వాటిని కబేళాలకు తరలించడం జరుగుతోంది. అలాగే, మానవులకు కూడ చర్మ వ్యాధులు, దగ్గు, గుండెజబ్బులు మొదలైనవి వాతావరణ కాలుష్యం వల్ల వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా కూడా ఏమీ లేదని ప్రభుత్వ అధికారులు మంత్రి గారి ద్వారా సమాధానం ఇప్పించారు. ఇది అవాస్తవం. అలానే, వీటి మీద నిర్ధిష్టమైన సమాచారం ప్రభుత్వానికి ఏమీ లేదని అంటున్నారు. జిల్లా మంత్రి గారు, ఎం.పీ, స్థానిక ఎం.ఎల్.ఏ అయిన దివంగత చనుమోలు వెంకట్రావు గారు, స్థానిక ప్రజాప్రతినిధులంతా గ్రామ సభల ద్వారా ఈ విషయమై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు తెలియచేసినా కూడా దాని మీద ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఇప్పటివరకు ఆ

సమస్య అలాగే ఉంది. పంటలను నష్టపోయినటువంటి 250 ఎకరాల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అలాగే, పశువులను కబేళాలకు తోలుతున్నారు కాబట్టి పశువుల యజమానులకు కూడా నష్టపరిహారం చెల్లించాలి. అలాగే, ఆ మూడూ గ్రామాలకు వైద్య బృందాలను పంపించి వారందరిని కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇబ్రహీంపట్నం పారిశ్రామిక ప్రాంతంగా డెవలప్ అవుతుంది కాబట్టి భవిష్యత్‌లో ఇటువంటి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ఖచ్చితంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పనిచేసే విధంగా ఇబ్రహీంపట్నంలో సబ్-ఆఫీస్‌ను ప్రారంభించాలని కూడా నేను ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఎన్విరాన్‌మెంట్ పొల్యూషన్‌కు అట్రాక్ట్ అయ్యే పరిశ్రమలు కొండపల్లి ప్రాంతంలో 16 ఉన్నాయి. వాటిలో ఒకటి మూత పడింది. 10 చిన్నతరహా బల్క్ డ్రగ్ యూనిట్లున్నాయి. ఫోర్స్‌డ్ ఎవాపరేటర్ ద్వారా ఆ పరిశ్రమల నుండి వచ్చే నీటిని, ఎఫ్లూయంట్స్ అన్నింటిని ఎవాపరేట్ చేయడం జరుగుతోంది. ఐడిఎకి ఉండే లే అవుట్లలో గతంలో ఈ పొల్యూషన్‌కు సంబంధించిన నీటిని వదిలేవారు. ఇప్పుడు డ్రైన్లలోకి వెళ్ళే అన్ని అవుట్‌లెట్లను మూసివేయడం జరిగింది. అదే విధంగా, అక్కడున్నటువంటి ఒక కెమికల్ ఇండస్ట్రీ వ్యర్థపదార్థాలకు అక్కడే ట్రీట్‌మెంట్ ఇచ్చి ఆ నీటిని అక్కడున్నటువంటి గార్డెనింగ్ కోసం వాడుకొంటున్నారు. ఇకపోతే, అక్కడ 4 ఆయిల్ రిక్లమేషన్ యూనిట్స్ ఉన్నాయి. ఈ 4 ఆయిల్ రిక్లమేషన్ యూనిట్స్ కూడా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను పాటించలేదని వాటిని 09.07.2008 వ సంవత్సరంలో క్లోజ్ చేయించడం జరిగింది. మరల సబ్‌స్క్వెంట్‌గా ఎఫ్లూ యంట్స్‌ను డ్రైన్‌లో వదలకూడదని, అక్కడే ట్రీట్ చేసుకొని రీ-సైక్లింగ్ చేసుకొని వ్యర్థాలను సోలార్ ఎవాపరేషన్ ద్వారా ఎవాపరేట్ చేసుకోవాలని చెప్పి నాలుగు ఆయిల్ మిల్లులను మరల ప్రారంభించడానికి 05.09.2008 వ సంవత్సరంలో అనుమతి ఇవ్వడం జరిగింది. రోజుకు 60 ఎంఎల్‌డీ అంటే మిలియన్ లీటర్స్ పర్ డే కెపాసిటీ ఉండే కామన్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ అక్కడున్న పరిశ్రమలన్నింటికి సరిపోయినా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 100 ఎంఎల్‌డీ తో ప్రొపోజ్ చేసి రూ.4 కోట్లతో నిర్మించడానికి ఈ నెలలోనే 19.08.2009న ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ కూడా ఇవ్వడం జరిగింది. అది ఒక సంవత్సరంలో పూర్తి అవుతుంది. అలాగే, ఎన్విరాన్‌మెంట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఎలక్ట్రో కెమికల్ టెక్నాలజీ గురించి మద్రాసుకు వెళ్లి స్టడీ చేసి దానిని ఉపయోగించే విధంగా ఒక పైలట్ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్ కోసం ఇవన్నీ చేస్తున్నాం. విజయవాడ రీజనల్ ఆఫీస్ అధికారులు కొండపల్లి-మైలవరం రోడ్డులో ఉన్న కల్వర్టు దగ్గర ఎప్పుడూ శాంపిల్స్ తీసి టెస్టింగ్ చేస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు పశువులు చనిపోయాయని కాని, రైతులు పంటలు నష్టపోయారని కాని ఎటువంటి సమాచారం రాలేదు. ఇబ్రహీంపట్నం దగ్గర ఒక సబ్-ఆఫీస్‌ను పెట్టమని గౌరవ సభ్యులు రిక్వెస్ట్ చేసిన దానికి విజయవాడలో రీజనల్ ఆఫీస్ ఉన్నప్పటికినీ సబ్-ఆఫీసును పెట్టే విషయాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, అక్కడున్న రైతులు పంటలు నష్టపోవడం కాని, పశువులు చనిపోవడం కాని తమ దృష్టికి రాలేదని మంత్రి గారు చెప్పారు. 250 ఎకరాలలో వరి పంట నాశనమైపోయి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. అలాగే పశువులు జబ్బులకు గురై పునరుత్పత్తి లేకపోవడం వల్ల వాటిని కబేళాలకు పంపించిన మాట వాస్తవం. అలాగే, ఇప్పటికీ జన ం చర్మ వ్యాధులతో అనేక బాధలు పడుతున్నారు కాబట్టి వైద్య బృందాలను పంపించాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నాను. పరిశ్రమల వల్ల అక్కడ రైతాంగం నష్టపోయారు కాబట్టి ఆ పరిశ్రమల యజమానుల నుండే డబ్బును వసూలు చేసి నష్టపోయిన రైతులకు ఇచ్చే ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను. ఇప్పటికే పరిశ్రమల యజమానుల నుండి కొంత డబ్బు వసూలు చేసి రిజర్వ్ ఫండ్‌లో పెట్టినట్లు తెలిసింది. కాబట్టి తగిన చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి : అధ్యక్షా, ఇలాంటి ఉపత్తులకు పరిష్కారంగా తూర్పు గోదావరి జిల్లాలో ఒక కామన్ డెడికేటెడ్ కెనాలును ఏర్పాటుచేసి అన్ని పరిశ్రమల నుండి వచ్చే వ్యర్ధపదార్ధాలను ట్రీట్‌మెంట్ చేసిన తరువాత సముద్రంలో వదలడానికి ఏర్పాటుచేయడం జరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా అలాంటి మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయాలని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ప్లాన్‌ను తయారుచేయించడానికి ప్రయత్నాలు మొదలుపెట్టాం. విజయవాడలో కూడా ఇంతవరకు మాకు స్పెసిఫిక్‌గా ఫిర్యాదులు ఏమీ రాలేదు. ఫిర్యాదులు వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. ఇప్పుడు ఏర్పాటు చేసే ఎఫ్లూయంట్ ప్లాంట్‌కు కావలసిన డబ్బును పరిశ్రమ యజమానులే రూ.4 కోట్లు కంట్రిబ్యూట్ చేసుకొని ఖర్చు పెడుతున్నారు. స్పెసిఫిక్‌గా ఫిర్యాదు ఉంటే ఆ విధంగానే పరిశ్రమల యజమానుల ద్వారానే ఖర్చుచేయించి ట్రీట్‌మెంట్ ప్లాంట్ పెట్టడానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: We have completed all the Questions. Now, item II of the agenda.

## సభా సమక్షంలో పెట్టిన పత్రాలు

A copy of the report on the decisions of the Business advisory Committee taken at its meeting held on 26th August, 2009.

MR. CHAIRMAN: Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 12.08 p.m., for tea break)

ఉ. 12.30

(THE HOUSE REASSEMBLED AT 12.35 P.M. WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Now, Item No. III short discussion on TTD facilities.

## లఘుచర్చ

## తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్వహణ, తీర్థయాత్రీకులకు సౌకర్యాలపై చర్చ

(అనుబంధం)

శ్రీ బొమ్మిడి నారాయణరావు (అసెంబ్లి) : అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగానే ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే 'బెల్ అనే అసురుడు మీ చేతిలో ఉన్నాడు.' దానిని మా మీద ప్రయోగించినప్పుడు ఆ ఖంగారులో ధన్యవాదాలు చెప్పే అవకాశం ఉంటుందో ఉండదోనని ముందుగానే తెలియచేసుకుంటున్నాను.

"లావొక్కింతయులేదు ధైర్యంబు విలోలంబయ్యె ..... "

మిస్టర్ ఛైర్మన్ : లా అంటే LAW అంటారా?

(సభలో నవ్వులు)

శ్రీ బొమ్మిడి నారాయణరావు : మీరు న్యాయశాస్త్ర నిష్ణాతులు కాబట్టి తమరేరకంగా తీసుకున్నా నాకంగీకారమే.

" లావొక్కింతయులేదు ధైర్యంబు విలోలంబయ్యె ప్రాణముల్ ఠావుల్‌దప్పెన్''..... ఈ రకంగా ఒకప్పుడు భక్తుడు భగవంతుని వేడుకున్నాడు. ఆ రోజు ఆయన అ వేడుకోలును ....

మిస్టర్ ఛైర్మన్: దాని తరువాత " సిరికించెప్పడు శంఖచక్రయుగంబు చేదోయి సంధింపడు ".... అదికూడా ఉంది.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : ఆ విధంగా ఆయన శ్రీదేవిని, పర్యంకాన్ని, అస్త్రశస్త్రాలను విడిచిపెట్టి భక్తుణ్ణి రక్షించుటకు సాక్షాత్తు భగవంతుడు వచ్చాడు. అది ఒకనాటి కథ.

మిస్టర్ ఛైర్మన్ : Starting బాగుంది, ending కూడా బాగుండాలని కోరుకుంటున్నాము.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : "దిక్కెవ్వరు నాదు గుడికి, దిక్కెవ్వరు నాది స్వర్ణాభరణములకున్, దిక్కులు కాచే నాకే దిక్కులు కరవయ్యె నేటి పాలనలోన్" అని భగవంతుడు బాధపడే రోజులలో ఇవాళ మనం ప్రయాణం చేస్తున్నామా అనే ఆలోచనను గౌరవ సభ్యులతో పంచుకుంటున్నాను. మనకు ఒక సామెత ఉన్నది. రాజుల సొమ్ము రాళ్లపాలు, సుల్తానుల సొమ్ము డేగిసాలపాలు, లోభిసొమ్ము దొంగల పాలు, దేవుడిసొమ్ము దయ్యాలపాలు.

మ.12.40

ఇవాళ వ్యవస్థ ఈ రకంగా దిగజారిపోవడానికి ప్రస్తుత పరిస్థితి కంచే చేను మేసినట్లుగా, అమ్మే విషం పెట్టినట్లుగా, నవమాసాలు మోసి కనిపించిన తల్లి అయినా విషం పెడితే కొడుకు స్వీకరించడు. అమ్మే విషం పెట్టినట్లు అర్చకుడే దేవుని నగలు అపహరించే దౌర్భాగ్యస్థితి మనకు కనిపిస్తుంది. ఏడుకొండల మీద ఉండే వెంకటేశ్వరస్వామి తరచుగా వార్తా పత్రికల్లో చోటు చేసుకోవడం చాలా దౌర్భాగ్యస్థితి. వికె అంటే కష్టాల నుండి రక్షించుకొనే వాడు అని బహుశ మంత్రిగారి పేరులో ముందు అక్షరాలు కూడా అవే. పాపం ఆయన కూడా ఏడు కొండల స్వామివారిని నా టైమ్‌లో ఏదో ఆనందంగా నిస్వార్థంగా సేవలను చేద్దామనే పరిస్థితిలలో ఇటువంటిది వచ్చింది. ఆయన కూడా సంకటస్థితిలో ఆ వెంకటరెడ్డిగారు పడ్డారేమో అని నాకు కూడా అనుమానమే. ఏమైనా భగవంతుడి మీద భక్తుడికి వుండే విశ్వాసం దెబ్బతింది. దీనిని పరిరక్షించవలసిన బాధ్యత మంత్రివర్యుల మీద వుందని మనవిచేస్తున్నాను. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి 11,12 శతాబ్దముల నుండి ఆ నాటి పాలకులు కాని, చక్రవర్తులు కాని, శ్రీకృష్ణదేవరాయల వరకు కూడా అనేక మణి, మయ, రత్న, స్వర్ణాభరణములు విలువ కట్టలేనివి వారు భక్తి శ్రద్ధలతో స్వామివారికి శ్రీదేవికి, భూదేవికి సమర్పించడం జరిగింది. వాటి విలువ ఇవాళ అంత ఇంత అని చెప్పలేము. ఆ నాటి నుంచి ఈ నాటి దాకా భక్తులు క్రింది స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు తమకు తోచిన విరాళాలు అందించడం జరిగింది. ఇవాళ దేముడు తాలుకా ఆభరాణాలు సుమారు 11.50 టన్నుల బరువు, సుమారు 52 వేల కోట్ల రూపాయలు వాటి

విలువని చెప్పి చెబుతున్నారు. అటువంటి విలువైన ఆభరణాలు పరిరక్షణలో పాలక మండలి ఘోరవైఫల్యమే . నిన్న, మొన్న, వెంకటరమణ దీక్షుతులు చర్య, అనుబంధ దేవాలయమైన కోదండరాముని యొక్క సన్నిధిలో తన కుటుంబ అవసరాల నిమిత్తం 6 లక్షల రూపాయల విలువైన ఆభరణాలు తీసుకొని వెళ్లి మరొక వడ్డీ వ్యాపారి దగ్గర కుదవపెట్టి ఆ డబ్బుతో తన కుటుంబ అవసరాలు తీర్చుకున్నట్లుగా వివిధ పత్రికల్లో కథనాలు నిన్న, మొన్న కూడా చూశాము. స్వయంగా ఆయన కూడా చెప్పారు. ఒకప్పుడు శ్రీరాముడి కోసం ఆభరణాలు చేయించి జైలుకి వెళ్లిన చరిత్ర కల్గిన ఈ భూమిలో, ఇవాళ రాముడుయొక్క ఆభరణాలు పట్టుకొనిపోయి ఇంటి అవసరాలు తీర్చుకొనే దొంగ భక్తులను, దొంగ పూజారులను చూడవలసిన పరిస్థితి మనకు ఎదురైందని మనవిచేస్తున్నాను. నెల్లూరుకు సంబంధించిన వ్యక్తి ప్రజాహిత వాజ్యం కోర్టులో వేసిన సందర్భంగా ఇవి అన్నీ బయటకు రావడం జరిగింది. దేవుడికి సంబంధించిన బంగారాన్ని ముంబాయి పంపి దానిని మేలిమిగా మార్చి డాలర్లుగా ముద్రించి భక్తులకు అందే ప్రక్రియలో 2008లో అనుకుంటా దాదాపు 300 డాలర్లు మాయం అయ్యాయని, దాంట్లో ముద్దాయి శేషాద్రి అని అతన్ని ఆ పదవి నుంచి తొలగించి మళ్లీ అదే పదవిలో కొనసాగించడం, ఉన్న రెండు తాళాలకు ఆయన్నే అధిపతి చేయడం , ఇది అంతా మనం కదనాలు కథనాలుగా వింటున్నాము. ఇది వాస్తవం అయితే ప్రభుత్వం, పాలక వర్గం బాధ్యత వహించాలి ప్రజలకు సమాధానం చెప్పవలసిన రోజు వస్తుందని చెప్పి నేను మనవిచేస్తున్నాను. నిన్న, మొన్న చూస్తే పాలక వర్గం రెండు ముక్కలు అయినట్లుగా కనిపిస్తుంది. ఇద్దరు వ్యక్తులు పరస్పర విరుద్ద చర్యలు మధ్య వెంకటేశ్వరస్వామి నల్గిపోతున్నాడని చెప్పి స్పష్టంగా తెలుస్తుంది. పాలక వర్గాన్ని ఎంత తొందరగా రద్దు చేస్తే ప్రభుత్వానికి అంత మంచి జరుగుతుందని చెప్పి నేను సభాముఖంగా తమరి ద్వారా విన్నవింఇంచుకుంటున్నాను. కొంచెము వెనక్కువెళితో శ్రీవారి ఆస్థుల పరిరక్షణకు రిజిష్టర్ కూడా చేయబడడంలేదని మనకు ఈ మధ్యనే తెలుస్తుంది. అటువంటి దుస్థితి ఎందుకు వచ్చింది. దాదాపు 1200 కోట్ల రూపాయలు విలువైన స్వామి వారికి 4 సంవత్సరాలుగా ఆడిట్ కూడా జరగడంలేదు. పెద్దలు రోశయ్యగారు ఇక్కడ వున్నారు, బడ్జెటు రచనాధీరుడు అటువంటి వారి సమర్దవంతమైన పాలనలో ఈ దారుణం ఎందుకు జరిగింది. 4 సంవత్సరాల నుంచి ఆడిట్ లేదంటే ఎంత డబ్బు ఎన్ని వస్తువులు అన్యాక్రాంతం అయినాయో ఆంధ్రప్రదేశ్, భారతదేశం, ప్రపంచంలోని ప్రతి శ్రీవారి భక్తుడు కూడా ఆంధోళన చెందుతున్న విషయం వాస్తవం కాదా? రోజు స్వామివారికి 80 వేల మంది నిత్యదర్శకులు అందులో విఐపిస్, వివిఐపిస్, ఇంకా చాలా మంది వున్నారు. వీరిలో కొంతమంది వివిఐపిస్ ద్వారా దర్శడానికి రావడం మూలంగా భక్తులకు అసౌకర్యంగా ఉన్నాయన్న విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి రావడం మనం ఈ మధ్య చూశాము. దేవస్థానంలో మరొక వైట్ఎలిఫెంట్, ఆ వైట్ఎలిఫెంట్ ఏమంటే ఎస్.వి. భక్తి చానల్, అందులో భక్తి లేదు చానల్ వుంది. అది స్వామి వారికి ఒక వైట్ఎలిఫెంట్ అయినది. దాని ద్వారా సంవత్సరానికి 53 కోట్ల రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు. ఆదాయం 3 కోట్ల రూపాయలు అంటున్నారు. అంటే స్వామి వారి కేంద్రం, వ్యాపార కేంద్రం కాదు కాని, ఆర్థికంగా ఇది కూడా చూసుకోవలసిన అవసరం వుంది. 3 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే వ్యవస్థలో 53 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రచారం చేయడం, ఆ ప్రచారం అయినా ఎక్కడికి వెళుతుంది, నిజమైన భక్తుడి గుండెల్లోకి ఆ ప్రచారం వెళుతుందా? అసలు వెంకటేశ్వరస్వామి కోసం ఎవరికి ఏమని చెప్పుకోవాలి, ప్రచార విధానాలు వున్నాయి.

ఉ. 12.50

గొప్ప ప్రవక్తలను పిలిపించి ప్రవచనాలు చెప్పించండి. ఇవన్నీ మానేసి ఇంచుమించుగా సంవత్సరానికి యాభై మూడు కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న మూడు కోట్ల జనాభా అంతా వెంకటేశ్వర స్వామి వారి దయవల్ల భోంచేస్తారు. దీని గురించి మీరు ఆలోచించండి. అంతే కాకుండా అనేక రకాల అవకతవకలు జరుగుతున్నాయని, టెండర్లలో కూడా చాలా అవకతవకలు జరుగుతున్నాయని పత్రికల ద్వారా మనం వింటున్నాం.

సంబంధిత మంత్రిగారు ఇక్కడే ఉన్నారు, వారు చాలా సమర్థులు, అపారమైన రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి కనుక వారు పాలక మండలిలో వేసే వ్యక్తుల గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. పాలక మండలిలో పని చేయడానికి ఏ పార్టీకి చెందిన వారన్నది కాకుండా అసలు వారు స్వామివారి భక్తులా, భారతీయ ఆధ్యాత్మికతను పోషించేవారా అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నియామకం చేస్తే కొన్ని అవకతవకలను అరికట్టడానికి అవకాశముంటుందని గౌరవ మంత్రి గార్కి మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అదే విధంగా అనుబంధ దేవాలయాలకు డబ్బులు ఇస్తున్నారు. అసలు ప్రస్తుత గొడవంతా అక్కడి నుండే మొదలయిందేమోనని అనిపిస్తున్నది. ఎవరో ఒకాయన మాజీ టి.టి.డి బోర్డు మెంబరుకు మరియు ప్రస్తుతం పాలకమండలిలో ఉన్న వ్యక్తికి వచ్చిన వైషమ్యాలు, ముఠా తగాదాల మూలంగా ఇవన్నీ బయట పడ్డాయని అనిపిస్తున్నది. దాని మీద కూడా ఆజమాయిషీ చేసి చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గార్కి సగౌరవంగా మనవి చేస్తున్నాను.

ఇక రెండవ విషయం ఇది హిందూ మతానికి, ఆధ్యాత్మిక లోకానికి, భక్తజన మనోభావానికి గొడ్డలిపెట్టు చర్య. దీన్ని పరిరక్షించడంలో, పరిపాలించడంలో ప్రస్తుత పాలక వర్గ వైఫల్యం సుస్పష్టం కనుక ముందు ముందైనా ఇటువంటి దౌర్భాగ్య స్థితి రాకుండా చూడాలని మీ ద్వారా మంత్రి గారిని, గౌరవ పెద్దలను సభా ముఖంగా భక్తజన లోకం తరపున నేను మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు:- అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు కల్పించవలసిన వసతులు మరియు వారి ఆస్తులను పరిరక్షించుకునే విషయంలో ఆ దేవుడు మిమ్మల్ని అనుగ్రహించి నాకు అవకాశం కల్పించినందుకు మీకు నా ధన్యవాదాలు. నమో వేంకటేశాయనమః

అధ్యక్షా, తిరుపతికి వెళ్లే భక్తులలో ఒకమ్మ తాళిబొట్లు గొలుసు పోగొట్టుకున్నది. ఆమె గొలుసు పోగొట్టుకున్నప్పుడు వేంకటేశ్వర స్వామి వారికి మొక్కుకున్నదేమంటే పోయిన తాళిబొట్టు గొలుసు కనుక దొరికితే అందులో నుంచి సగ భాగం నీ హుండీలో వేస్తానని అనుకున్నదంట. గొలుసును దొంగిలించిన దొంగ ఆ అమ్మ మెడలో ఉన్న తాళిబొట్టు గొలుసు కనుక నాకు దొరికితే అందులో నుంచి పావలా భాగం హుండీలో వేస్తాను స్వామీ అని ఆ దొంగ కూడా మొక్కుకున్నాడంట. ఇద్దరూ కలిసి హుండీ దగ్గరికి వెళ్లే సమయానికి ఆ అమ్మ మెడలో దొంగిలించిన గొలుసు నుండి పావలా భాగం గొలుసును దొంగ హుండీలో వేయడం ఆమె చూసింది. అప్పుడు ఆ దొంగను పట్టుకుని నువ్వు వేసే పావలా భాగం గొలుసు నాదేనని అన్నది. ఈ విధంగా ఇద్దరూ కలిసి బయటకు వచ్చి గొడవ పడుతుంటే అక్కడుండే విజిలెన్స్ ఆఫీసరు ఎంక్వైరీ చేస్తే ఆ గొలుసు ఆ అమ్మదేనని తెలిసింది. అప్పుడు ఆ అమ్మ అక్కడుండే లక్ష్మీదేవిని తాకి నా మంగళ సూత్రాలు గనుక దొరకకపోతే నా మొగుడు ఇంటికి రానివ్వడు కనుక నా తాళిబొట్టు గొలుసు నాకు దొరికిందని చెప్పిన సంఘటన ఉన్నదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

నేను తిరుపతిలోనే చదువుకున్నాను కాబట్టి ఇంకొక జరిగినటువంటి సంఘటనను మీ దృష్టికి తీసుకొచ్చి దేవుడు తన ఆస్తులను ఏ విధంగా కాపాడుకుంటాడనే విషయం దాని ద్వారా మీకు తెలియాలని చెబుతున్నాను. 1977-1978 సంవత్సరంలో టి.టి.డి కాలేజీలన్నింటికి నేను ప్రెసిడెంటుగా ఉన్నాను. అప్పుడు ఇ.ఓగా రాజగోపాల్

రాజు గారు ఉన్నారు. అప్పుడు ఇంత పెద్ద అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లేదు. ఉజూర్ ఆఫీస్ అని చిన్న ఆఫీసు ఉండేది. అక్కడ ఒక పెద్ద చెక్క పెట్టె పదిహేను అడుగుల పొడవు, ఆరు అడుగుల వెడల్పుతో ఉండేది, దాని మీద ఒక బిక్షగాడు పడుకునేవాడు. నేను సీరియస్‌గా వెళ్లి రాజగోపాల్ రాజు గార్కి ఒక రిప్రజెంటేషన్ ఇద్దామనే సరికి అక్కడ నా కాలుకు చెక్క తగిలి రక్తం వచ్చింది. అప్పుడు నేను రక్తం తుడుచుకుంటూ లేస్తుంటే ఇ.ఓ గారు చూసి ఏమైందని అడిగితే జరిగిన విషయం వారికి చెబితే వారు వెంటనే అక్కడున్న చెక్కపెట్టెను తీసివేయమని అన్నారు. ఆ చెక్క పెట్టె చాలా బరువైనది కనుక దాన్ని పగులగొట్టి చూస్తే అందులో బంగారు నాణేలు, వజ్రాలు, వైఢూర్యాలు, కిరీటాలు ఉన్నాయి. అందులో అంత విలువైన నగలున్నాయని ఎవ్వరికీ తెలియదు.

ఇప్పుడు ఆ ఇ.ఓ రాజగోపాల్ రాజు చనిపోయారు కాని వారి పర్సనల్ అసిస్టెంట్ బ్రతికే ఉన్నారు. ఆ యొక్క ఆభరణాలన్నీ దేవుడికి దక్కాయి. ఆ మరుసటి రోజు నుంచి చూస్తే ఆ చెక్క పెట్టె మీద ఎవరూ పడుకోవడం లేదు, బిక్షగాడు కూడా లేడు. అంటే తన ఆస్తులను తను కాపాడుకునే దానికి దేవుడు మానవ రూపంలో అక్కడున్నాడనే విషయాన్ని మీ ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను.

దేవుడి ఆస్తుల గురించి మనందరం మాట్లాడుకుంటున్నాం. దేవుడికి సంబంధించిన ఆస్తులలో ఎప్పుడూ ఎవ్వరికీ పన్నులు వేయలేదు, వ్యాట్ పెట్టలేదు. భక్తులు స్వామివారి దర్శనానికి వెళ్లినప్పుడు వాళ్ల శక్తి కొలది వారు డబ్బును హుండీలో వేస్తున్నారు. అందువల్ల స్వామి వారి ఆస్తులు విపరీతంగా పెరిగిపోయాయి.

ఈరోజు మన రాష్ట్రం ఏర్పడినపుడు ఉన్నంత బడ్జెట్ టి.టి.డి పాలక మండలికి వస్తున్నది. అందులో జరిగిన రెండు మూడు సంఘటనలను చెప్పి నా ప్రసంగాన్ని ముగిస్తాను.

భక్తి ఛానల్ గురించి దానిని white elephant అన్నారు. అన్నమయ్య గారు ప్రథమ వాగ్గేయకారుడు తాళ్లపాక నుండి నడుచుకుంటూ వచ్చి భక్తి గీతాలను రాసి దేవుడికి వినిపించాడు. తద్వారానే వేంకటేశ్వర స్వామి వారి మహిమలు అందరికీ తెలిసిపోయాయి. అప్పట్లో టెలివిజన్ ఛానళ్లు లేవు.

ఆరోజు వేంగమాంబ తరిగొండ నుంచి భూగర్భంలో నడుచుకుంటూ వెళ్లి తిరుమలకు చేరింది. ఆమె రాసిన కవిత్వం ద్వారానే దేవుడి యొక్క మహిమలు అందరికీ తెలిశాయి. భక్తి ఛానల్లో కూడా ఆదాయాన్ని చూసుకునేవారు ఉన్నారు. మారుమూల గ్రామాలలో ఉండే ప్రజానీకానికంతా టి.వి ఛానళ్ల ద్వారా భక్తిని పెంచి పోషించే విధంగా తెలుపుతుంటే ఇదేమైనా మిగతా ఛానళ్ల వంటివా, ఆసోడు, ఈసోడు, ఎపిసోడు, కిపిసోడు పెట్టి ఆదాయాన్ని పెంచుకోవడానికి. కేవలం భక్తిని పెంచి పోషించే దానికి భక్తి ఛానల్ పని చేస్తున్నదా లేదా అన్నది చూడాలి కాని మిగతావెందుకు చూసుకుంటారు? ఇదెక్కడి న్యాయమండీ.

తల్లికి అన్నం పెట్టే దాంట్లో ఆదాయం ఉందా అని ఎవరైనా కోరుకుంటారా? తల్లికి అన్నం పెట్టే దానికి కమర్షియల్‌గా నా తల్లి నాకు ఎంతవరకు ఉపయోగపడుతుందని అనుకుంటారా? గోవుకు గడ్డి వేసే విషయంలో ఆదాయం కావాలని కోరుకుంటారా? పాలిస్తేనే గడ్డి వేస్తాను లేకపోతే కసాయికి తోలేస్తాననే విధంగా వారి పంథాలు ఉన్నాయని మీ ద్వారా మిగతా సభ్యులకు తెలియజేస్తున్నాను. దేవుని యొక్క ఆదేశమేమంటే తిరుపతికి వచ్చిన భక్తులందరికీ సక్రమమైన దర్శనమివ్వడం. దేవునికి సంబంధించిన స్థిరాస్తులు తిరుపతిలో గాని మద్రాసులో గాని, బాంబేలో గాని, ఢిల్లీలో గాని ఉన్నటువంటి ఆస్తులను ఏ విధమైన పరిరక్షణ చేస్తారని, సలహా ఇస్తారని నేను ఆశపడి

ఉన్నాను. కాని తిరుపతికి వెళుతుంటే అలిపిరి గేటు దగ్గర నుండి తిరిగి వచ్చే వరకు భక్తుడికి కావలసిన వసతులను కల్పించే విషయంలో మన వంతు కృషి ఏ విధాంగా ఉండాలనేది మీ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

దేవుడికి సంబంధించిన నగలకు రక్షణ ఉండాలని చెబుతున్నారు. దేవుడి బంగారునంతా బాంబేకు తీసుకెళ్లి మెండ్ చేయిస్తున్నారు. అక్కడ కొంత పిల్ఫరేజ్ జరుగుతున్నది అంటే ప్రభుత్వానికి మి ంట్ అది. అలాంటిది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఉత్తరం రాసి అవసరమైన నిధులను తీసుకొచ్చి తిరుపతిలోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ప్రాంగణంలో తీసుకొచ్చి పెడితే మన సూపర్‌విజన్‌లో జరుగుతుందనే విషయాన్ని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

తిరుమలకు వెళ్లుతున్న ప్రతి ఒక్క భక్తుడికి ఎన్ని ట్రస్టులు వేయొచ్చు, అదే విధంగా అన్నదానం పెడుతున్నామంటే వేలకొలది డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రాణదానం అంటే డబ్బులు తీసుకొచ్చి ఇచ్చారు, గోదానమంటే డబ్బులు తీసుకొచ్చి ఇచ్చారు, తిరుపతికి వచ్చే భక్తులకు మధ్య దారిలో మినరల్ బాటిల్స్ నీళ్లు ఇస్తామంటే భక్తులు చాలా మంది డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

తిరుమలలో అలిపిరి దగ్గర ఎక్కిన దగ్గర నుంచి దిగేవరకు మచినీళ్లు, టీలు, కాఫీలు, షెల్టర్లలో ఉండే వారికి ఉచితంగా భోజనం ప్రొవైడ్ చేయాల్సిన బాధ్యత తిరుమల తిరుపతి దేవస్థానానికి ఉన్నది. తిరుమలలో ఇంకొక విచిత్రమేమంటే శని, ఆదివారాలలో రద్దీగా ఉంటుంది కనుక తిరుమలకు ఆరోజుల్లో భక్తులెవరూ రావద్దని అడ్వర్‌టైజ్‌మెంట్లను ఇస్తున్నారు. తిరుపతి వెళ్లిన భక్తులు ఒకటికి రెండు రోజులు స్వామి వారి దర్శనం కొరకు కొండ మీద ఉంటారు.

ఈ మధ్యనే జరిగిన ఒక సంఘటన గురించి చెబుతాను. ఒక పెద్ద మనిషి నాకు ఫోన్ చేసి ఒక సామాన్యుడు వస్తున్నాడు అతనికి దర్శనాలు ఏర్పాటు చేయండని అన్నాడు. నేను అధికారులకు ఫోన్ చేసి చెబితే ఆ సామాన్యుడికి వసతులు ఇచ్చినట్లు లేదు. అప్పుడు ఆ సామాన్యుడు కోనేరులో మునిగి వరాహ స్వామి వారి దర్శనం చేసుకొని మళ్లీ వెళ్లి గుండు చేయించుకొని, మళ్లీ వచ్చి కోనేరులో మునిగి వరాహ స్వామి వారిని దర్శనం చేసుకుని ఆ రాత్రి దేవుడి దర్శనం లేదు కనుక అక్కడే ఉన్న ప్లాట్‌ఫారమ్ మీద పడుకుని మరుసటి రోజు క్యూలో వెడితే నలభై ఎనిమిది గంటలకు స్వామి వారి దర్శన భాగ్యం కలిగింది.

మ. 1.00

అధ్యక్షా, ఆయన ఆస్తి సుమారు 5వందల కోట్లు. ఆయన నాతో అన్నారు దేవుడు ఎందుకో పరీక్ష పెట్టాడు. దర్శనం సక్రమంగా చేయించుకోనివ్వలేదు. ఈ రూపంలో వెళ్ళినందువలన ఇంకా ఎక్కువ ఆనందాన్ని పొందగలిగాను కావున 5 కోట్ల రూపాయలను దేవుడికి ఇవ్వగలిగానని ఆయన చెప్పారు. ఆయన పేరు చెప్పకూడదు, అజ్ఞాన భక్తుడు. అధ్యక్షా, ఈమధ్య టెర్రరిస్టు యాక్టివిటీస్ పెరుగుతున్నందువలన కార్లు, బస్సులు చెక్ చేస్తున్నారు. రావలసినటువంటి డబ్బు మూటలు సక్రమంగా రాకుండా, హుండీలలో కానుకలు వేయలేనటువంటి పరిస్థితి ఏర్పడిందన్న విషయం ఆయన ద్వారా తెలుసుకున్నాను. ప్రజలు ఎవరు ఎలాంటి తప్పులు చేసినా, దేవుని దగ్గరకు వెళ్ళేటప్పుడు పవిత్ర భావంతోనే వెడతారు కావున బాంబు బ్లాస్ట్ జరిగినా ఎవరూ చనిపోలేదన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎవరో మీకు తెలుసు. విజయవాడ కనకదుర్గమ్మ

దేవాలయంలో కిరీటం కనపడకుండా పోయినా, మళ్ళీ నకిలీ కిరీటం వచ్చిందని చెప్పినా అక్కడ ఎవరికీ ఏమీ జరగలేదు. భగవంతుడు ఎవరికిచ్చే పనిష్మెంట్ వారికిస్తారు.

మరొక విషయం గో సంపదను పెంచాలి. గో సంపద పెరగడం కోసం అవసరమైతే ప్రభుత్వం అటవీ శాఖ భూములనయినా ఇచ్చి, దాదాపు లక్ష గోవులను అక్కడ పెంచే విధంగా గట్టి ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను. గోవులను పెంచడం వలన దేవస్థానానికి ఆదాయమే వస్తుంది. ఎందుకంటే అన్నవరం సత్యనారాయణ స్వామి గుడికి వెడితే అక్కడ గోశాల ఉంది. సింహాద్రి వెడితే క్రొత్తగా గోశాలను ఏర్పాటు చేశారు. గోవుల గురించి ఒక ట్రస్టు ఏర్పాటు చేసి, కావలసిన నిధులు తీసుకువచ్చే విధంగా దేవస్థానం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఆంధ్రదేశంలోనే కాదు, భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్క గుడిని తిరుమల తిరుపతి దేవస్థానం దత్తత తీసుకుని అక్కడ ధూప దీప నైవేద్యాలను పెట్టే విధంగా ఆదేశిచవలసిందిగా కోరుతున్నాను. కొన్ని గ్రామాలలో కొంతమంది పేద బ్రాహ్మణులు స్వంతంగా దేవాలయాలు పెట్టుకున్నారు. ఆ దేవాలయాలకు టిటిడి నుండి నిధులు రాలేదు, కామన్ ఫండ్ క్రింద కూడా నిధులు రాలేదు. వారి స్వంత డబ్బుతోనే ఊరంతా పూరి గుడిశెలుంటే, రాములవారి గుడికి చందాలు వేసుకుని దేవాలయాన్ని నిర్మించారు. స్వామివారికి ఆలయం లేనిదే ఆ ఊరి ప్రజలు మిద్దెలు కట్టుకోకూడదని, పూరిగుడిశెలవారందరూ చందాలు వేసుకుని మట్టితో అయినా సరే బిల్డింగ్ కట్టి, దీపం పెట్టి తరువాత మిద్దెలు కట్టుకున్నటువంటి సంప్రదాయం, సంస్కృతి ఉన్నటువంటి దేశం మనది. అటువంటి దేశంలో దేవాలయాలకు కామన్ గుడ్ ఫండ్ క్రింద ఎన్హాన్స్ ఇవ్వాలని, టిటిడి నిధులతో ఆంధ్రదేశంలో ఉన్న అన్ని దేవాలయాలలో ధూపదీప నైవేద్యాలు జరిగే విధంగా ఏర్పాటు చేయ్యాలని, ఆ దేవాలయాలలో దీపం వెలిగించే వత్తి విలువ, నూనె విలువ, అగ్గిపెట్టెకి లెక్కలు కట్టవద్దని, దైవ భక్తికి విలువలు కట్టవద్దని మీ ద్వారా ప్రభుత్వానికి మా మిత్రులకు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభలో సభ్యుల చప్పట్లు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చెప్పదలచుకున్నాను.

(కొందరు సభ్యులు మీకు భక్తి లేదు కదా అని అన్నారు.)

భక్తి ఉన్నదా లేదా అన్న విషయం వదిలేయండి, ఎవరినీ అగౌరవం చేయడానికి మాట్లాడడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ :- అయినా చర్చకు భక్తికి సంబంధం లేదు. ఇది ఇష్యూకి సంబంధించిన చర్చ. దేవుడు రక్షించుకుంటాడని చర్చ ఆగిందా. అలా అనుకుంటూనే ఇప్పటికే పది నిమిషాలు మాట్లాడారు.

(సభ్యుల నవ్వులు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- అధ్యక్షా, తిరుపతి వెంకన్న చాలా పవర్ఫుల్ దేవుడు. ఆయనకు దేశ, విదేశాలనుంచి కూడా భక్తులు వస్తున్నారు. రోజుకు ఎన్ని గంటలు పూజ చేశాము అనే దానికన్నా దేవుని మీద భక్తితో అనేకమంది భక్తులు తమకున్నదాంట్లో కొన్ని వందల కోట్ల రూపాయలను స్వామికి కానుకలు సమర్పిస్తున్నారు. మరికొంతమంది అజ్ఞాత భక్తులు వ్యాపారంలో వచ్చిన లాభాలలో ఒక శాతం అని, పావలా వంతు అని, తమకు తోచినంత అనుకుని స్వామికి హుండీలో వేస్తూ ఉంటారు. ఆ విధంగా స్వామి వారి ఆస్థి పెరుగుతున్నది. టిటిడిలో ఉన్నటువంటి మెంబర్కి, ఛైర్మన్కి, మధ్య దేనికోసం గొడవలు పడుతున్నారు, దేవుని పేరు మీద డబ్బు ఖర్చు పెడుతూ గెస్టు హౌసులు కట్టించడం, దేవాలయానికి ఖర్చు పెట్టడం వీటి మీద ఏమి

చర్చలండీ, ఇవన్నీ దేవుని మీద నమ్మకాన్ని పెంచడానికి ఉపయోగపడే చర్చలా? లేకపోతే ఇటువంటి వ్యక్తులను కమిటీలోకి పెట్టినటువంటి గతంలో కానీ, ప్రభుత్వంలో ఎవరైనా కానివ్వండీ, వారు ఏమీ చేస్తున్నారు? చంద్రబాబునాయుడుగారి విషయంలో బాంబు పెట్టినా బ్రతికినటువంటి మాట అందరికీ తెలుసు. ఈ ఘటన కూడా అలిపిరి గేటు దాటిన తరువాత జరిగింది. బాంబు పెట్టిన వాళ్లు, దొంగతనాలు చేసిన వాళ్లు, దేవుని ఆస్తిని తాకట్టుపెట్టిన వాళ్లూ ఎవరూ భయపడలేదు. దేవుని ఆస్తిని తాకట్టు పెట్టే ధైర్యం ఎవరికి వచ్చింది? అతనొక్కడికే వచ్చిందంటారా? పరకాల దగ్గరనుంచి అంతా తేడా వస్తునే ఉన్నది. ఎవరైతే భక్తితో స్వామికి కానుకలు సమర్పించారో ఆ సొమ్మును సక్రమంగా ఖర్చు పెట్టేలా ప్రయత్నం చెయ్యాలి. స్వతంత్ర భారతదేశంలో టిటిడి ఏర్పడిన తరువాత సంజీవరెడ్డిగారి ప్రభుత్వం తరువాత వచ్చిన ప్రభుత్వాలు స్పెక్యులర్ యాంగిల్స్‌లో స్వామివారి డబ్బుని ఏ విధంగానూ ఖర్చు పెట్టడానికి వీలు లేదని అనేవారు. కానీ ప్రజల సౌకర్యార్థం ఖర్చు పెడుతున్నారు, వీటిలో కూడా కొన్ని లోపాలు జరుగుతూనే ఉన్నాయి. విద్య, వైద్యం కోసం తిరుపతి దేవస్థానం ద్వారా ఆ జిల్లాలో కానివ్వండీ, రాష్ట్ర వ్యాప్తంగా ఎంత ఉపయోగపడితే అంత ప్రజలకు మేలు చేసిన వారవుతారు. దేవుడు అందరికీ సమానమే నంటున్నారు. ప్రజలందరికీ కేవలం వైదిక విద్యే కాకుండా ఇతర విద్యలు కూడా నేర్పాలని యూనివర్శిటీలు ఏర్పాటు చేశారు. ప్రజలు స్వామి వారికి ఇచ్చిన డబ్బుని తిరిగి భక్తుల ఉపయోగానికి ఖర్చు పెట్టడంలో తప్పు లేదు. కానీ అధికారం ఉందికదా అని ఒకరికి గెస్ట్ హౌస్‌కి తీసుకు వెళ్ళారని, మరొకాయన మీ ఊరి దేవాలయానికి తీసుకువెళ్ళారని ఇంటర్నల్ తగాదాలు వస్తుంటే, ఇటువంటి వ్యక్తులను ట్రస్టుబోర్డులో నామినేట్ చేసినటువంటి పరిస్థితిని చూసి జుగుప్సాకరంగా అన్పిస్తోంది. దీనికి వెంటనే సరైన ఆలోచన చెయ్యాలి.

మ.1.10

దీంట్లో ఆలోచన చేయాలి. This Government should come to the rescue of the people. గవర్నమెంట్ దీర్ఘంగా ఆలోచన చేస్తే మంచిది కాదు. వారిద్దరు ఇంత ఓపెన్‌గా దెబ్బలాడుకుంటూ ఉంటే, ఆభరణాల్ని ఎంతో ధైర్యంగా తాకట్టు పెట్టిన తర్వాత కూడా చర్య తీసుకోకపోవడం విచారకరం. చాలా మంది చాల మాటలు చెప్పారు. In the name of God itself, భక్తి ఉన్న వాళ్లు, భక్తి లేని వాళ్లు అందరూ ఆలోచించాలి. సార్ , irregularities జరుగుతున్నాయి. దర్శనం కోసం వెళ్లే భక్తుల నుండి ఏ విధంగా డబ్బులు వసూలు చేస్తున్నారో మనం రోజూ చూస్తూనే ఉన్నాం కదా ! సాక్షాత్తు, కౌన్సిల్ ఛైర్మన్‌గా మీరు వెళ్లారు. మీరు మాకు గైడ్‌లాంటి వారు. మీరు వెళ్లారు. దేవస్థానం దగ్గర మీకు అగౌరవం జరగడేమిటండీ? ఏవయితే రూల్స్ ఉన్నాయో, అవి మీకు కూడా అప్లయ్ కావాలి కదా ! ఎవరో వచ్చి తోసేసే పరిస్థితి ఎందుకు రావాలండీ? ప్రోటోకాల్ నిబంధనలు ఉన్నాయి. వాటిని ఎందుకు అబ్జర్వ్ చేయలేదు. జరిగిందని నేను విన్నాను. I am ashamed to hear that news.

MR.CHAIRMAN: One Officer has committed mistake and I have got apology from the Officer concerned. It was not intentional. You ignore it.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : మంచిదే. మీరు సాధు స్వభావులు కాబట్టి అపాలజీతో ఊరుకున్నారు. లేకపోతే అక్కడ పెద్ద గొడవే జరిగి ఉండేది కదండీ ! ఆ తర్వాత ఏం జరిగేదో మనం చెప్పలేము. నేనేమంటున్నాను అంటే, రోజూ ఎన్నో వేల మంది భక్తులు అక్కడకు వెళుతుంటారు. వారందరికీ వీలైనంత త్వరగా దర్శనం కల్పించడానికి, వీలైనంత ఎక్కువ మంది సాధారణ భక్తులకు దేవుడిని దగ్గరగా చూపించడానికి అవకాశం కల్పించండి. ఎందుకంటే, సుదూర ప్రాంతాల నుండి అనేక కష్టాలు పడి, ఇబ్బందులు పడి అక్కడకు వెళతారు. పిల్లా జల్లలతో అష్టకష్టాలు పడుతూ వెళతారు. అటువంటి వారికి మరిన్ని సౌకర్యాలు ఇవ్వడానికి, దేవస్థానానికి వివిధ రూపాల్లో వచ్చే డబ్బును సద్వినియోగం చేయడానికి ప్రయత్నం చేయండి. అవసరమైతే మా ఆలోచనలు,

సలహాలు తీసుకోండి. I am very happy. కాని దేవస్థానానికి వచ్చే ఏ వేయి కోట్ల రూపాయలో, లేకపోతే కొన్ని వేల కోట్ల రూపాయలు ఏవయితే ఉన్నాయో, వాటిని మంచి కార్యక్రమాలకు ఉపయోగించండి. అంతేకాని, అక్కడ మనం ఎట్లా పెత్తనం చేద్దాం, లేకపోతే మన మనష్యుల్ని అక్కడకు ఎలా పంపుదాం, మన రికమండేషన్ అక్కడ ఎట్లా చెల్లుబాటు అయ్యే విధంగా చూద్దాం అని చూడకండి. అటువంటి వాటి కోసం ఇక్కడ ఇంత పెద్ద చర్చ చేయవలసిన అవసరం ఏముందండీ? నేను అడిగేది-- ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా, ఆ ధార్మిక కార్యక్రమాల్ని నిర్వర్తించడానికి ఏదయితే ఇప్పుడు చేస్తున్నారో అది చేయండి. దేవస్థానం నిధులు భక్తులకు ఉపయోగపడే విధంగా మీరు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి, లేదా ఆ జిల్లా ప్రజలకు, ఆ ప్రాంత ప్రజలకు, అట్లాగే రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు దేవస్థానం ఆదాయాన్ని ఖర్చు పెట్టండి. ఈవేళ మీరు విద్య, వైద్యం, నీటి సౌకర్యాలకు ఇస్తే, ఆ దేవుడు ప్రజల్ని మరింత చల్లగా చూడటానికి అవకాశం ఉంటుంది కదా ! లేకపోతే రమణ దీక్షితులు వంటి వారు ఆభరణాల్ని తాకట్టు పెట్టడం, లేకపోతే ట్రస్టు బోర్డు ఛైర్మన్, మెంబర్స్ ఆధిపత్యం కోసం పోరాడటం జరుగుతుంది. ముఖ్యంగా దీనిపై చర్చ వచ్చే నేపథ్యంలో మరీ దెబ్బలాడుకుంటున్నారు. Please, take action whatever is in your hands. గవర్నమెంట్ అంటూ ఉంటే, గవర్నమెంట్ చేతుల్లో ఏదైనా ఉంటే, please act on this part. నా కోరిక ఏమిటంటే, ఎవరికీ అగౌరవం జరగకుండా, భక్తులకు అగౌరవం జరగకుండా, లేకపోతే విరాళాలు ఇచ్చే భక్తులకు అగౌరవం జరగకుండా మేము ఇచ్చిన కానుకలు మంచి పనులకు ఉపయోగపడ్డాయి అనే సంతృప్తి వాళ్లకు ఉండాలి కదా ! మేము ఇచ్చిన డబ్బు దుర్వినియోగం అవుతున్నదని అనుకుంటే ఎక్కువ డబ్బులు రావు. డబ్బులు వస్తే ప్రజలకు ఉపయోగపడుతుంది, సాధారణ భక్తులకు సౌకర్యాలు పెంచడానికి ఉపయోగపడుతుంది. అక్కడ విఐపి లు కూడా వెళుతుంటారు. నాకు తెలుసు, అక్కడ ఉంటారు, ఇక్కడ ఉంటారు. వారిని కూడా దృష్టిలో పెట్టుకుని వారి సౌకర్యాలు వారికి ఏర్పాటు చేస్తూ, దుర్వినియోగం కాకుండా, ఆస్తులకు రక్షణగా, ఒక కస్టోడియన్‌గా గవర్నమెంట్ ఉండవలసిన అవసరం ఉంది. ధర్మకర్తల మండలికి సంబంధించిన వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వీల్లేదు. నాకు తెలిసి, టిటిడి ఆర్థిక వ్యవహారాలను కాగ్ చూడటానికి వీల్లేదు. కాగ్ పరిధిలోకి తీసుకుని రావాలని చాలాసార్లు రికమెండ్ చేశాము. లోకల్ బాడీస్‌ను ఏ విధంగా ఆడిట్ చేస్తామో, అదే విధంగా టిటిడి ఆడిట్ జరిపించండి. ఏదైనా అవసరం వస్తే, చర్యలు తీసుకోవడానికి అవసరమైతే చట్టంలో మార్పు తీసుకుని వద్దాం. మనమే సృష్టించుకున్న ఆగమ శాస్త్ర పండితులు చెప్పారని గాని, అక్కడ ఉన్న ఛైర్మన్ చెప్పాడని కాకుండా, గవర్నమెంట్ స్వతంత్రంగా వ్యవహరించే విధంగా చూడండి. వాళ్లు చెప్పగానే వేయి కాళ్ల మండపం తొలగించాము. వాళ్లు చెప్పిన తర్వాతే కడుతున్నాము అభ్యంతరాలు వచ్చినా. ఎవరు పండితులో, ఎవరు పామరులో నాకు అర్థం కావడం లేదు. తగువు పడవలసిన అవసరం లేదు. ఎవర్నీ అగౌరవపరిచే విధంగా మాట్లాడకుండా, భక్తులకు అలాగే ప్రజలకు వారికి కావలసిన సౌకర్యాలు చేపట్టి, ఎటువంటి అక్రమాలకు, అవకతవకలకు అవకాశం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి వెంకటరెడ్డిగారిని కోరుతూ, దేవుడిని భక్తులకు మరింత అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, టిటిడి వ్యవహారాలపై జరుగుతున్న చర్చ సందర్భంగా నాకు ఇచ్చిన అవకాశాన్ని పురస్కరించుకుని కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకుని రావాలి. యాత్రికులకు కల్పించే వసతులు ఒక టాపిక్. టి.టి.డి. ఫంక్షనింగు ఇంకొక టాపిక్. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో దేవస్థానం వాళ్లు కల్పిస్తున్న వసతుల గురించి చాలా వివరంగా చెప్పారు. వాటి గురించి నేను పెద్దగా పోయి మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. అయితే ఒకటి మాత్రం చెప్పగలను. ఎమ్.ఎల్.సి.గా మాకున్న రెండు సంవత్సరాల అనుభవం గురించి చెప్పవలసి వస్తే, చాలా మంది భక్తులు మాకు చేసిన ఫిర్యాదుల ప్రకారం అక్కడ అకామడేషన్ ఇచ్చే సందర్భాల్లో అకామడేషన్

లేదని ముందు చెప్పడం, ఆ తర్వాత డబుల్ రేట్లు బ్రోకర్లకు ఇస్తే, అప్పటికప్పుడు అకామడేషన్ ఇస్తున్నారని, మేము తీసుకున్నామని మాకు చాలా మంది చెపుతున్నారు. దీని మీద కనుక మీరు ఈవేళ ఎంక్వయిరీ వేస్తే ఏ రోజు, ఏ అకామడేషన్‌కు, ఎంత అదనపు డబ్బు తీసుకున్నారో నేను పేర్లతో సహా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. అలాగే మీరు చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాఠశాలలు నడుపుతున్నారు, హాస్పిటల్స్ నడుపుతున్నారు, ఇతరత్రా చాలా మంచి పనులు చేస్తున్నారు. దానికి వారిని అభినందిస్తున్నాను. అయితే దేవుడి దగ్గర ఉండే ట్రస్టు బోర్డు దేవుడి పవిత్రతను కాపాడటం, భక్తులకు వసతులు కల్పించడం వంటి విషయాలపై సమయం కేటాయిస్తే సరిపోతుంది. అయితే ధార్మికేతర వ్యవహారాలను కూడా ట్రస్టు బోర్డే చూడాలంటే చాలా ఇబ్బంది కల్గుతోంది. కాబట్టి పాఠశాలలు, హాస్పిటల్స్ నిర్వహణ బాధ్యతలను సెపరేట్ చేసి, వేరే వాళ్లకు అప్పజెప్పి, ధార్మిక విషయాలను ట్రస్టు బోర్డుకు అప్పజెప్పితే టిటిడి మరింత సమర్థవంతంగా పని చేయడానికి అవకాశం ఉంటుంది. రెండవ పార్ట్ విషయానికి వస్తే, నాకు అనుమానం వేస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం హిందువులకు సంబంధించి ముఖ్యమైన దేవాలయం. ఒక్క హిందూ దేవాలయాలే కాకుండా వక్ఫ్ భూముల్ని, క్రిష్టియన్లకు చెందిన భూముల్ని కూడా అమ్ముకుంటున్నారని వింటున్నాము. ఈనాడు దేవుడి మీద నమ్మకం లేనటువంటి వాళ్లను ధర్మకర్తల మండలి సభ్యులుగా వేయడం వల్ల భారతదేశంలో అనేక రకాలైన అక్రమాలకు పాడుతున్నారు. నాస్తికులు అయితే సరిగా చేయరని, ఆస్థికులైతే బాగా చేస్తారని కొంత మంది అంటుంటారు. పాపం చేసే వాడి కళ్లు పోతాయని అంటుంటాము. పాపం అంటే నాకు అర్థం కాని విషయం ఏమిటంటే, గత 30,40 సంవత్సరాల్లో దేవుడి సొమ్ము తిన్న వాడికి ఎవడికైనా కన్ను పోయిందా? ఒక్కడి కాలు అయినా విరిగిందా? మా చెంగల్‌రాయుడు తనకు లాభం వచ్చిందని చెప్పాడు. లాభం ఎంత, నష్టం ఎంత అని కాదు ఇక్కడ. రెండు రోజుల నుండి టిటిడి వ్యవహారాల మీద వస్తున్న వార్తా కథనాలను చూస్తున్నాము. అర్చకుడు దేవుడి నగల్ని తాకట్టు పెట్టాడు. మరి ఆయన కన్ను పోలేదు, కాలు విరగలేదు, ఆయన బాగానే ఉన్నాడు. అంటే దీని వల్ల ఏమి అర్థమవుతున్నది అంటే నమ్మిన వాడికి మంచి జరుగుతోంది, లేని వాడికి నష్టమేమీ లేదని. కాబట్టి దేవుడి మీద నమ్మకం ఉన్న వాళ్లను అక్కడ పెట్టి, దేవుడి ఆస్తుల్ని రక్షించండి. పిఏసి తరఫున మేము వెళ్లాము. దేవుడికున్న ఆస్తులు, డబ్బులు చూసిన తర్వాత మాకొక అనుమానం వచ్చింది. ఆ డబ్బును ఖర్చు చేయడానికి ఏదైనా మ్యానువల్ ఉందా? ఆడిటింగ్ చేయడానికి మ్యానువల్ ఉందా అని పిఏసి మీటింగులో అడిగాము. మాకు ఉన్న నిబంధనల మేరకు మేము కొన్ని చెప్పమని అన్నారు. మీకు ఎంతవరకు చెప్పగల్గుతామో అంతవరకే పై పైన ఉండే విషయాలు మాత్రమే మేము చెప్పగల్గుతాము, మీకు కావాలంటే దగ్గర ఉండి దర్శనం చేయించగల్గుతాము అన్నారు. మేము కొంచెం గట్టిగా అడిగితే, దేవుడికి సంబంధించిన కోట్ల రూపాయల విలువ చేసే పెద్ద కిరీటాలు కొన్నింటిని మాత్రమే మాకు చూపించారు. కాని చిన్న చిన్న వస్తువులు చూసే దానికి అవకాశం లేదు, వ్యవధి లేదు. ఇప్పుడు పేపర్లో రోజూ వార్తలు వస్తున్నాయి. రెండవది, సూటిగా ఒక ప్రశ్న అడుగుతాను. మీరు కేవలం తిరుపతి గురించే కాకుండా, మొత్తం రాష్ట్రంలోని దేవాలయాలన్నింటి పరిస్థితులు గురించి చర్చించండి. విధానాన్ని స్ట్రీమ్‌లైన్ చేయండి. ధార్మిక, మతాచారాల జోలికి పోవద్దు. కాని వచ్చిన డబ్బు సద్వినియోగపరిచే అధికారాన్ని ప్రభుత్వం పెట్టకోకపోతే, భవిష్యత్తులో దేవాలయాల నిర్వహణ నాశనం అయ్యే పరిస్థితి వస్తుంది.

మ.1.20

మా చంగల్‌రాయుడు గారు మాట్లాడుతూ చాలా కోరికలు నెరవేరాయని చెప్పారు. చంగల్రాయుడు గారూ, మీరు తిరుపతిలో వున్నారు. అక్కడ అవుట్‌సోర్సింగ్‌లో పనిచేసే కాంట్రాక్టర్లు చాలా మంది వున్నారు. అవుట్‌సోర్సింగ్‌లో పనిచేసే కూలీలు చాలా మంది వున్నారు. వారు అనుభవించే దుర్భరమైన పరిస్థితులు చూసినట్లయితే, మహిళలకు స్నానాలు చేయడానికి బాత్ రూమ్‌లు లేక వారు చీరలను అడ్డం పెట్టుకుని స్నానాలు చేస్తున్నారు. మేము పబ్లిక్

అకౌంట్స్ కమిటీతో వెళ్లినపుడు చూసాము. వారు అంత దరిద్రమైన పరిస్థితులలో వున్నపుడు, అందుకు కారకులైన కాంట్రాక్టర్ల కళ్లు కాని లేక కాళ్లు కాని పోగొట్టవచ్చు కదా ఆ దేవుడు. పనిచేసే వారికి తిండి పెట్టాలి.

అక్కడ పని చేసే అర్చకులకు కడుపు నిండా తిండి పెట్టండి. అక్కడ పని చేసే అర్చకుడు ఏమన్నాడు, నాకు చాలక దొంగతనం చేసానని అన్నాడు. రూ.2500 లకు పనిచేయాలంటే ఎట్లా చేస్తాడు ? అర్చకులు చాలా కష్టపడి దేవుడి దగ్గర వుండి పూజలు చేస్తారు. అందువల్ల వారికి తగినంతగా జీతాలను పెంచండి. ఇంత డబ్బు దేవస్థానానికి వచ్చినపుడు దేవుడి దగ్గర పనిచేసే అర్చకులకు జీతాలు పెంచడానికి మీకు అభ్యంతరం ఏముంది ? వారికి జీతాలు పెంచండి, పి.ఎఫ్., పెన్షన్ వంటి సౌకర్యాలను కూడా కల్పించండి.

మేము ఉద్యోగస్తులకు ఎందుకు జీతాలు పెంచమని, సౌకర్యాలు పెంచమని అడుగుతున్నాము ? వారికి సౌకర్యాలను, జీతాలను బాగా పెంచినట్లయితే అంకిత భావంతో పనిచేస్తారని. అర్చకులకు కూడా మీరు అట్లానే పెంచండి. ముఖ్యంగా నగలు కాని, ఇతర ఆభరణాల భద్రత విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. అట్లాగే దేవుడికి సంబంధించిన పొలాలు వున్నాయి. వాటి గురించి మాట్లాడితే అది పెద్ద సబ్జెక్ట్ అవుతుంది. ఏళ్ల తరబడి కౌలు ఇవ్వకుండా వున్నవారి జోలికి పోవడం లేదు. ఆస్థి అన్నపుడు ఆభరణాలైనా ఆస్థే, పొలాలైనా ఆస్థే. అందువల్ల దేవుడి ఆస్థిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

చాలా ఆశ్చర్యకరమైన విషయం, పత్రికలలో చూసాను, చంద్రగిరిలో స్టేట్ బ్యాంకులో లాకర్‌లో దేవుడి నగలు పెడుతున్నామని అర్చకులు అంటారు. అసలు మాకు లాకరే లేదని స్టేట్ బ్యాంకు వారు చెబుతున్నారు. ఎంత తమాషాగా వుందో చూడండి. మామూలుగా ఏదైనా మిస్ అయినపుడు, డిపార్ట్‌మెంట్లో కార్లు వంటివి చెడిపోయినపుడు తక్కువ రేట్లకు వేలం వేస్తారు. అట్లాగే ఏవైనా నగలు మిస్ అయినపుడు తక్కువ రేటుకు లెక్క కట్టి రైటాఫ్ చేయడమో లేకపోతే వారి జేబులోంచి కట్టించడమో జరుగుతోంది. అందుచేత స్ట్రిక్ట్‌గా వుండి నిజాయితీగా వుండే వారికి బాధ్యతను అప్పగించేలా వుండాలి.

మంత్రి గారు ఇక్కడే వున్నారు కాబట్టి ఒక్క విషయాన్ని మనవి చేస్తాను. పాలకమండలి సభ్యులు గెస్ట్‌హౌజ్‌లలో తాగి తందనాలు ఆడినట్లుగా మేము పేపర్లలో చూసాము. ఇంత కంటే అవమానం ఏముంటుంది అధ్యక్షా ? అందుచేత ఉద్యోగులకు సౌకర్యాలను, తగిన జీతాలను ఇవ్వడంతోపాటుగా అక్కడ జరుగుతున్న అవినీతిని అరికట్టండి. ఇంకా అక్కడ అనేక రకాలైన అవినీతి, సంఘ వ్యతిరేకమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. డవలప్‌మెంట్ ఎట్లా చేయాలి, ఫారెస్ట్‌లను ఎట్లా డవలప్ చేయాలి, భక్తి భావాన్ని ఎట్లా డవలప్ చేయాలనేవి వేరే విషయాలు వచ్చినపుడు చెబుతాము. ముఖ్యంగా దేవుడి ఆస్థులకు భద్రత కల్పించాలి. ఇందాక చంగల్రాయుడు గారు మాట్లాడుతూ చెప్పారు, డబ్బా మీద పడుకున్నారని. డబ్బా మీద పడుకున్నపుడు దేవుడి ఆభరణాలు బ్యాంకులలోకి ఎట్లా పోయాయి ? దేవుడికి తెలియదా ? ఆడిట్ జరిగినపుడు మాత్రం ఆ ఆభరణాలు బ్యాంకునుంచి బయటకు వస్తాయి. ఆడిట్ అయిపోయిన తరువాత మళ్లీ వెనుకకు పోతాయి.

అందుచేత స్టాట్యుటరీగా చక్కని ఆడిట్ సిస్టమ్‌ను మీరు ఏర్పాటు చేయాలి. దొంగతనం ఆరోపణలు వచ్చినపుడు వారిని నిర్దాక్షిణ్యంగా తీసివేయండి. మీరు రిటైర్ అయిన వారినే ఎందుకు వేయాల్సి వస్తోంది ? ఒకాయనే బొడ్లో తాళాలు పెట్టుకుని వున్నట్లు మనకు పేపర్లలో ఆ బొమ్మలు కూడా వచ్చాయి. ఆయన ఒక్కడేనా మనకున్నది, ఇంకెవరూ లేరా ? ఒకవేళ ఆయన అనుకోకుండా మాయమైపోతే ఆ తాళాలు వుండవు, ఎక్కడ

పెట్టారో మనకు తెలియదు. పూర్వకాలంలో మన పెద్ద వాళ్లు ఆస్థులను ఎక్కడ పెట్టారో మనకు చెప్పకుండా వారు చనిపోతే ఇప్పుడు తవ్వుకుంటుంటే మనకు బయట పడుతున్నాయి. అట్లా అవుతుంది పరిస్థితి. అందుచేత డబుల్ లాక్ కూడా కాకుండా తాళాలు ముగ్గురి దగ్గర వుండేలా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ జాగ్రత్తలు తీసుకుని తిరుపతికి వచ్చే భక్తులలో వుండే నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరుతున్నాను. ఎందుకంటే భక్తులు మన దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా వస్తున్నారు, డబ్బులు ఇస్తున్నారు. కాబట్టి ఆ రకంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఉద్ధరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ప్రభుత్వం ఒక నోట్ ఇచ్చింది. జనరల్‌గా 2, 3 రోజుల నుంచి బయట జరుగుతున్న చర్చ ఏమిటంటే, దేవుడికి సంబంధించిన నగలను కుదువ పెట్టుకున్నారన్న విషయం మీద ప్రజలలో తీవ్రమైన ఆందోళన నెలకొని వుంది. ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతోంది. భక్తులు, తాము ఇచ్చే డబ్బులకు, ఆభరణాలకు, ఇతర ఆస్తులకు భద్రత వుండాలని కోరుకుంటారు. కాని ఆ విధంగా భద్రత లేకుండా, అవినీతి చోటు చేసుకుని, లక్షలాది రూపాయల అక్రమాలు జరుగుతున్నాయి. నగలను తాకట్టు పెట్టుకుంటున్నారు.

మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో అనేకమైన అంశాలను చెప్పారు కాని, ఆస్థులు, వాటికి సంబంధించిన భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి మాత్రం ఏమీ చెప్పలేదు. ఆ విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

తరువాత దేవాలయానికి వస్తున్న ఆదాయం గురించి 6 అంశాలను చెప్పారు. హుండీ ద్వారా, టికెట్లను విక్రయించడం ద్వారా, తల నీలాలను విక్రయించడం ద్వారా, భూములు, దుకాణాలను కిరాయికి ఇవ్వడం ద్వారా, డాలర్లను విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయం గురించి చెప్పారు. అయితే ఈ ఆరు అంశాలలో కూడా అవినీతి జరుగుతోంది. నిన్న, మొన్న పత్రికలలో చూసాము. ఛైర్మన్ గారు, బోర్డు మెంబర్లు కలసి 9 లక్షల సేవా టికెట్లను అమ్మారని పేపర్లలో వ్రాసారు. సినిమా టికెట్లను బయట ఎట్లా అమ్ముకుంటారో అట్లా అమ్ముకుంటున్న పరిస్థితి వుంది. ఇది చాలా దారుణమైన విషయం . ఈ విషయంలో ప్రభుత్వం చర్యలను తీసుకున్నదా ? ఏమి ఆలోచిస్తున్నది ? వారు ఆ విధంగా ఎందుకు అమ్ముకున్నారో ప్రభుత్వం విచారించిందా ?

ఇప్పుడే పెద్దలు రామిరెడ్డి గారు చెప్పారు. మన దగ్గర లెటర్స్ తీసుకెళ్లిన వారికి రూమ్స్ అలాట్ చేయకుండా మన ఉత్తరాలను ప్రక్కన పడేస్తారు. డబ్బులు ఎవరిస్తే వారికే అలాట్ చేస్తున్న పరిస్థితి వుంది. అందుచేత ఈ నోట్‌లో మంత్రి గారు పేర్కొన్న 6 అంశాలలోనూ అక్రమాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు తలనీలాలను విక్రయించే విషయంలోనూ కుంభకోణాలు జరుగుతున్నాయి. భక్తులు ఎంతో భక్తితో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అంత దూరం వెళ్లి తలనీలాలు అర్పించుకుంటే, వాటిని విక్రయించే విషయంలో కూడా కుంభకోణాలు జరుగుతున్నాయి. దానిపైన ఎటువంటి చర్యలూ లేవు.

అట్లాగే క్షురకులకు కనీస వేతనాలు లేవు. వారికి కావలసిన సౌకర్యాలు లేవు. చాలా పోస్టులు ఖాళీగా వుంటున్నాయి. మహిళా క్షురకులు కేవలం 52 మంది మాత్రమే వున్నారు. రోజుకు 50 వేల నుంచి లక్ష మంది వరకూ భక్తులు తిరుపతికి వెళుతుంటే అందులో కనీసంలో కనీసం 10 శాతం మందైనా మహిళలు వుంటే, వారికి 52 మంది మహిళా క్షురకులు సరిపోతారా ? ఇంటి దగ్గర విత్తు పోనియ్యము కాని దేవుడి దగ్గర కిరీటాలే పోతాయి.

అందుచేత క్షురకులకు జీతభత్యాలు ఇవ్వాలి. దేవుడి దగ్గరే వుండి పూజలు చేసే అర్చకులు సంఘాలను ఏర్పాటు చేసుకుని, తమకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. భగవంతుడి దగ్గర వుండి పూజాదికాలను నిర్వహించే అర్చకులకు జీతాలను పెంచకపోయినా లేక వారి సమస్యలను పరిష్కరించకపోయినా, పాలకులకు పాపం తగులుతుంది. ఆ సమస్యలను పరిష్కరించకుండా భగవంతుని తిడితే ఉపయోగం ఏమిటి ? వారు కిరీటాలు అమ్ముకుంటున్నారు.

అందుచేత భక్తులు భగవంతునికి ఇచ్చిన డబ్బులు కాని, ఆభరణాలు కాని, ఇతర ఆస్థులను కాని కాపాడేందుకు కావలసిన చర్యలను తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అట్లాగే ఈ మధ్యకాలంలోనే పేపర్లలో చూసాను. దేవస్థానం గెస్ట్‌హౌజ్‌లో త్రాగి తందనాలు ఆడారని, మద్యం సీసాలు ఒక ప్రక్కన పడి వున్నాయని మనం పేపర్లలో చూసాము, టివిలలో కూడా చూసాము. మరి అటువంటి సంఘటనలపై మనం ఎటువంటి చర్యలు తీసుకున్నారు ? అసలు జరిగిన సంఘటనను నిర్ధారించారా లేక అది అబద్ధమా ? చర్యలు తీసుకున్నారా లేదా అనేది చూడండి.

ఈ మధ్య కాలంలో ఎక్కువగా డాలర్ శేషాద్రి పేరు వినిపిస్తోంది. ఆయనెవరో మాకు తెలియదు కాని ఆయన పేరు పత్రికలలో వస్తోంది. ఆయనపై వచ్చిన ఆరోపణలు నిజమా లేక అబద్ధాలా ? ఒకవేళ నిజమైనట్లయితే ఆయనపై చర్యలు తీసుకున్నారా లేక ఫుల్‌స్టాప్ పెట్టేసేరా ? ఎందుకంటే ప్రజలలో రోజూ చర్చ జరుగుతోంది.

మ.1.30

ఈ అవినీతిపరుల విషయంలో విచారణ జరిపి నిజ నిర్ధారణ చేసి తప్పు ఉంటే శిక్షించమనండి. లేకుంటే తప్పు లేదని తేల్చమనండి. తప్పు ఏదీ తేల్చరు. ఇలా జరుగుతూ ఉంటుంది. దీనివల్ల నాస్తికులు, భక్తులు కూడా తీవ్రమైన ఆవేదనలో ఉన్నారు. మరొక విషయం, దేవాలయాలను రాజకీయాలకు వేదికలుగా చేస్తున్నారు. అలా అయితే ఇక భక్తి ఎందుకు? శ్రీ వేంకటేశ్వరస్వామికి ఏ రంగు బట్టలు వేస్తే బాగుంటుంది, అమ్మవారికి ఏ రంగు బట్టలు కట్టిస్తే బాగుంటుందనే చర్చలు వస్తున్నాయి. శ్రీరామనవమి వస్తే రాములవారికి ఏ ధోతి కట్టారు, సీతమ్మవారికి ఏమి చీరలు కట్టించాలనే చర్చలు జరుగుతాయి. దేవాలయాలను రాజకీయాలకు వేదికలుగా ఉపయోగిస్తున్నారు. పాలకమండలి సభ్యులు రాజకీయాలతో ముడిపడి ఉంటే అటువంటి వారిని నామినేట్ చేస్తున్నారు. అంతా రాజకీయపరమవుతోంది. దేవాలయాలు రాజకీయపరం కాకుండా ఉండాలి. భక్తి కలిగిన వారితో, నిజాయితీపరులతో కమిటిని వేయమనండి. ముందుగా భక్తులకు విశ్వాసాన్ని కల్పించమనండి. ఆ విధమైన చర్యలు తీసుకోవాలని తమద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లి) : కాంగ్రెస్‌వారు ఇంత మంది ఉంటే ఒక్కరికే మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. వన్ సైడ్ వెళితే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ : టూ సైడ్ ఛానల్స్ ఉన్నాయి.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : అధ్యక్షా, నా ఇష్టదైవం కూడా వెంకటేశ్వరస్వామి. నేను రెండు మూడు అంశాలు చెప్పదలచుకున్నాను. మంత్రిగారు శాసనసభలో మాట్లాడిన స్పీచెస్ అన్నీ తెలుసు. మంత్రిగారు ఈ ఆరోపణలన్నీ నిగ్గు తెలుస్తారని ఆశిస్తున్నాను. ఈ రకరకాల కానుకల వల్ల ప్రతిరోజూ, హుండికి దాదాపు రూ.1

కోటి నగదు, రెండు ముడు కిలోల బంగారు ఆభరణాలు, ఇతరత్రా వస్తాయి. ఒక రిజిస్టర్ మెయిన్‌టైన్ చేయవల సిందిగా ఒక ఆఫీసర్ గతంలో ఒక డొనేషన్ సెల్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఏవో కొన్ని కారణాలవల్ల దానిని ఆపారు. రిజిస్టర్ మెయిన్‌టైన్ చేయకపోవడం వల్ల గిల్టు నగలు పెట్టడం, క్యారెట్ వాల్యూ తక్కువ చేసి చూపడం, కెంపులతో ఉన్న వాల్యూ తక్కువ చేసి చూపడం జరుగుతోంది. దీని మీద చర్యలు ఏమి తీసుకున్నారు? నిన్నా, మొన్నా పేపర్లో కూడా పాలకమండలి వారు 50 శాతం సేవా టిక్కెట్లను, విఐపి బ్రేక్ టిక్కెట్లను తెచ్చుకుంటున్నారని వచ్చింది. దానిని నియంత్రించడానికి చర్యలు ఏమైనా చేపడతారా? 2006లో డాలర్ కుంభకోణం బయటపడిన తరువాత ఐపిఎస్., అధికారులతో విచారణ జరిపించారు. 2008లో అధికారులు నివేదకను సమర్పించారు. ఆభ రణాలకి సంబంధించి రక్షణ విభాగం సరిగ్గాలేదని ఆ నివేదికలో వచ్చింది. దాని మీద తీసుకున్న చర్యలేమిటి? ఆభ రణాలను సరిగ్గా రక్షించగలుగుతున్నారా? మరొక విషయం, 8 నెలల నుండి తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉండవలసిన ముఖ్య ఆర్థిక సలహాదారు పోస్టు వేకెంట్‌గా ఉంది. ఎందుకు వేకెంట్ అయింది? ఆ పోస్టు భర్తీ చేయ డానికి తీసుకున్న చర్యలేమిటి? ఇతర ప్రాంతాలలో శ్రీవెంకటేశ్వరస్వామికి సంబంధించిన ప్రాపర్టీస్ ఉన్నాయని చెబు తున్నారు. రూ.500 కోట్లకుపైగా ఉన్నాయని అంటున్నారు. ఉదాహరణకి ముస్సోరిలో రూ.3 కోట్ల విలువచేసే 14 ఎకరాలలో మామిడి తోట ఆక్రమణలకు ఇప్పుడు గురవుతోందని విన్నాము. విజయవాడ విద్యాధరపురంలో 3.72 ఎకరాల టిటిడి స్థలం కబ్జాలో ఉంది, అది వాస్తవమా? శ్రీకాకుళంలో ఒక దాత కోట్లాది రూపాయల విలువ చేసే ఆస్థిని ప్లాట్స్ చేసుకొని వ్యాపారం చేసుకున్నారు, వాస్తవమా? తిరుపతి దేవస్థానం పట్టించుకోలేదు. గతంలో పాలకమండలి సభ్యుడు అభియోగం చేశారు. తమిళనాడులో రూ.20 కోట్లకు పైగా ఉన్న దేవుడి ఆస్థులు, భవ నాలు అన్యాక్రాంతం అయిందని అంటున్నారు. ఇదంతా సీరియస్‌గా ఉంది. ఈ విషయాలని చెప్పవలసిందిగా కోరుతున్నాను. 2005లో రూ.100 కోట్ల శ్రీవారి గులాబి వజ్రం తునాతునకలయిందని వార్త వచ్చింది. అప్పుడు వెరిఫికేషన్ చేశారట. తరువాత చేయలేదు. ఆ వార్త విన్న తరువాత వెరిఫికేషన్ టైమ్ టు టైమ్ చేస్తున్నారా? శ్రీవారి సంపద లిస్ట్ తెలియదు. స్వామివారికి ఉన్న ఆభరణాలు, ఆస్థులు తెలుసుకునే భాగ్యం ఉందా? ఉంటే కల్పించవలసిందిగా కోరుతున్నాను. తెలిపితే సంతోషిస్తాము. 11.5 టన్నుల ఆభరణాలు, కిరీటాలు రూ.50,000 కోట్ల ప్రాపర్టీస్ దేవుడికి ఉన్నాయని చెబుతున్నారు. ఇన్ని రకాల ఆభరణాలు ఉన్నాయి. శాంక్టిటీ, శాంక్టోరియం అయిన ప్రదేశంలో ఈ వార్తలు రావడం హుందాఅయిన విషయం కాదు. రకరకాల వార్తలు వస్తున్నాయి. బాధగా ఉంది. ముఖ్యంగా నేనూ ఇదే దేవుడిని నమ్ముతున్నాను. చాలా బాధపడుతున్నాను. ఇలా జరగకూడదు. తిరుమల తిరుపతి చాలా పవిత్రమైన ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత కలిగిన ప్రదేశం. చాలా చరిత్ర ఉన్న స్థలం. ఇక్కడ సదుపాయాలు ఉన్నాయి. ఇంకా వాటిని ఇంప్రూవ్ చేయాలి. టిటిడిలో చాలా యాక్టివిటీస్ ఉన్నా యని వ్రాశారు. ఎక్కువగా మెడికల్ సదుపాయం ఉంది, దానిని రెట్టింపు చేయండి. దేవాలయానికి డబ్బులు ఉన్నాయి. అక్కడ ఎక్కువగా వివాహాలు చేయడానికి సౌకర్యాలు కల్పించండి. విద్యాలయాలు, వైద్య సదుపా యాలు మొదలైన వాటన్నింటిని మల్టిప్లై చేస్తే ప్రజలకు మంచి జరుగుతుంది. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః వెంకటరెడ్డిగారికి ఈ శాఖను ఇచ్చినందుకు చాలా బాగుంది. నిజంగా వారి మొహం చూస్తేనే వెంకటేశ్వరస్వామివారు కనబడతారు. వారంటే అటువంటి గౌరవం ఉంది. వారు అంత మంచివారనేది నా ఉద్దేశ్యం. టిటిడి ఒక పవిత్రమైన స్థలం. దానికి ఒక ప్రత్యేకత ఉంది. అలాంటి స్థలంలో బీద, ధనవంతులనే బేధం లేకుండా అన్ని రకాల కానుకలు వస్తే, ఈ రోజు రకరకాల వార్తలు వస్తున్నాయి. స్వామివారికి ఎంత ఆస్థి ఉందనే సమాచారాన్ని ఒక లక్ష ప్రతులు తయారుచేసి అందరికి పంచమనండి. లేనట్లయితే, టి.విలో, పత్రికలలో ప్రకటించ మనండి. అప్పుడు దానిని ప్రజలే కాపాడతారు. ఎన్ని వజ్రాలు, వైఢూర్యాలు, కిరీటాలు ఉన్నాయో అన్నీ కూడా

పేపర్లో వస్తే, స్వామి వారికి ఉన్నవి అందరికి తెలుస్తాయి. అర్చకులు తీసుకువెళ్లి తాకట్టు పెట్టారంటే ఆ స్థితి ఎలా ఉంటుంది? అది ఇబ్బందికరమైనది. ఆస్థి మొత్తం అందరికి తెలిస్తే అప్పుడు మిస్‌యూజ్ చేయడానికి తక్కువ ఆస్కారం ఉంటుంది. ఇక మరొక విషయం, అక్కడ కళ్యాణ మండపం పెద్దవి లేకపోవడం మైనస్ పాయింట్. అన్నీ చిన్నచిన్నవి ఉన్నాయి. పెద్ద ఎత్తున కళ్యాణ మండపాలు నిర్మాణం చెస్తే బాగుంటుంది. చాలా మంది అక్కడ కళ్యాణం చేసుకుంటే బాగుంటుందని అనుకుంటారు. కాబట్టి పెద్దవి కళ్యాణ మండపాలు నిర్మించాలని కోరుతున్నాను. టిటిడిలో ఎంఎల్ఏలను బోర్డ్ మెంబర్లుగా వేస్తారు. ఎంఎల్సీలు లేరు. ఎంఎల్సీలను కమిటి సభ్యులుగా వేయమని కోరుతున్నాను. మంత్రిగారు ముఖ్యమంత్రిగారికి రెకమెండ్ చేయాలని కోరుతున్నాను.

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : నేను బలపరుస్తున్నాను.

మ. 1.40

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, టీటీడి బోర్డు మెంబర్‌గా గిడుగు రుద్రరాజు గారిని వేయమనండి ఎవరు కాదంటారు.

(నవ్వులు)

ఎంఎల్సీలను కూడా ఒకళ్ళిద్దరును బోర్డు మెంబర్లుగా వేస్తే ఈ సభకు ప్రాముఖ్యత పెరుగుతుందని నా అభిప్రాయం. బోర్డు మెంబర్లుగా ఉన్న వారు కొంతమంది మంత్రులయ్యారు కాబట్టి కొన్ని పోస్టులు ఖాళీ అయ్యాయి. బోర్డు మెంబర్లుగా అసలు ఎవరెవ్వరున్నారు, ఎన్ని ఖాళీలున్నాయి, ప్రస్తుతమున్న బోర్డు మెంబర్ల సంఖ్య ఎంత, మొదలైన విషయాలు తెలుపవలసిందని ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

టీటీడి పరిసరాలు చాలా చక్కగా ఉంటాయి. టీటీడీ నిర్వహణ చాలా బాగుంది. ఎక్కడ చూసినా పచ్చదనం కన్పిస్తోంది. అక్కడున్న గార్డెన్స్‌ను, వాతావరణాన్ని చూడగానే మనకు ఎక్కడ లేని ప్రశాంతత ఏర్పడుతుంది కాబట్టి ఆ విషయంలో టీటీడి వారిని అభినందించాల్సిందే. స్వామి వారి దర్శనం, గెస్ట్‌హౌస్‌ల విషయంలో మాత్రం చాలా ఇబ్బందులు పడాల్సివస్తోంది. ఎండ అనక, వాన అనక రెండు, మూడు కిలోమీటర్లు క్యూలో నిలబడి ఎంతో దూరం నుండి భక్తులు దైవ దర్శనం కోసం వస్తే ఒక్క నిమిషం కూడా దేవుడు దగ్గర నిలబడనివ్వరు. వెళ్లమని తోసేస్తారు. నెట్టుడే నెట్టుడు.

(నవ్వులు)

చాలా దూరం నుండి స్వామి వారిని చూడాలని వచ్చిన వారికి నిరాశే మిగులుతుంది. గతంలో ఒక టీటీడి అధికారి అన్నట్లు ఒక నిమిషం అంటే సమయం ఎక్కడ సరిపోతుంది. ఒక సెకను, అర సెకను మాత్రమే దర్శనానికి సమయం ఇస్తాం అంటే దీనికి ఏమన్నట్లు నాకు అర్ధం కాదు. కాబట్టి దీని గురించి ఖచ్చితంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఆ విధంగా నెట్టివేయడం మనేది బాగాలేదు. రెండవది, గెస్ట్‌హౌస్ విషయానికి వస్తే ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సీ కావడం సులభమే కాని, గెస్ట్‌హౌస్ దొరకడం మాత్రం దుర్లభం.

(నవ్వులు)

గెస్ట్‌హౌస్‌లన్నీ ఎటు పోతున్నాయో అర్థం కావడం లేదు. మరొక అంశం, తిరుమల వెళ్లిన వారంతా వెంట్రుకలిచ్చి బోడుగుండు గీయించుకోవడం ఒక పవిత్ర కార్యంగా భావిస్తారు.

మిస్టర్ చైర్మన్ : తల నీలాలు సమర్పించడం అంటారు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, తల నీలాలు అన్నా, వెంట్రుకలన్నా ఒకటే అర్థం కాబట్టి వేరే దేశంలో పుట్టినట్లు మాట్లాడతారేమిటి? నేను బోడుగుండు చేయించుకోవడానికి కళ్యాణకట్టకు ఉదయం 7 గంటలకు వెళితే అక్కడున్న వారు ఇప్పుడే తియ్యరు దీనికి టైం ఉందంటే, దీనికి టైం ఏమిటని చాలా ఆశ్చర్యపోయాను.

(ఇంద్రసేన్ రెడ్డి గారు కామెంట్ చేస్తుంటే, దయచేసి రన్నింగ్ కామెంటరీ చేయవద్దని మోహన్‌రెడ్డి గారు రిక్వెస్ట్ చేశారు.)

అధ్యక్షా, 24 గంటలూ దేవస్థానం దగ్గర తలనీలాలు సమర్పించే అవకాశం ఉండాలి కాని ఒక స్పెసిఫిక్ టైం దాకా తీయరంటే, ఉదయాన్నే తలనీలాలు సమర్పించుకొని స్నానం చేసి దర్శనానికి పోవాలనుకున్నవారికి ఇబ్బంది కలుగుతోంది. ఉదయం 7 గంటలు, 8 గంటల దాకా నిలబడాలంటే ఎలా? ఇదేమి పద్ధతి? ఇదేమి రూలు?

మిస్టర్ చైర్మన్ : మంత్రి గారు సమాధానం ఇస్తారు కదా.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు సమాధానమిచ్చినా, 24 గంటలు పనిచేసే విధానం ఉండాలని నా అభిప్రాయం. వాళ్లకిష్టం వచ్చిన టైమ్‌ను పెట్టుకుంటే భక్తులకు అసౌకర్యం కలుగుతోంది. స్వామి వారి దర్శనం చేసుకొని వచ్చిన తరువాత తలనీలాలు సమర్పించాల్సిన పరిస్థితి ఇప్పుడు అక్కడ కనబడుతోంది కాబట్టి మంత్రిగారు ఈ విషయాన్ని గమనించాలి. టీటీడి కార్యనిర్వహణ అధికారేమో విచిత్ర శైలి అధ్యక్షా. వారి గురించి ప్రత్యేకంగా మాట్లాడం లేదు కాని, సెక్రటేరియట్‌లో ఉన్నప్పుడు ఒక తీరుగా ఉంటారు. టీటీడి ఈవోగా వెళ్లిన తరువాత మొత్తం స్టైలే మారిపోతుంది.

(నవ్వులు)

పంచె కట్టుడు విధానం ఏమిటో. సెల్ ఫోన్ రింగ్ అవుతుంది కాని లిఫ్ట్ చేయరు. సొంతగా వాళ్లు కొనుక్కున్నట్లు భావిస్తారు. ఎందరు ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సీలకు ప్రొటోకాల్ ఉందో చెప్పమని సవాల్ చేస్తున్నాను. ఎం.ఎల్.ఏ ల పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు కాని ఎం.ఎల్.సీలంటే టీటీడీలో ఏ మాత్రం విలువ ఇవ్వరు. దర్శనానికి లెటర్ రాసి ఇచ్చినా అది చెత్త బుట్టలోకి వెళ్లిపోతుంది. టీటీడిలో ఈవో, జాయింట్ ఈవో, డెప్యూటీ ఈవో, అసిస్టెంట్ ఈవో అని రకరకాల పోస్టులు. అంతా ఐఏఎస్ ఆఫీసర్లే ఉంటారు. మంత్రిగారి మాట అక్కడ నడవదు కాని అక్కడున్న బంట్రోతు మాట మాత్రం నడుస్తోంది. అతడిని నమ్ముకుంటే దర్శనం కూడా త్వరగా అయిపోతుంది.

(నవ్వులు)

(చైర్మన్ బెల్ మోగించడంతో అధ్యక్షా, వాస్తవాలు చెపుతున్నాను కాబట్టి రెండు నిమిషాలు టైం ఇవ్వండని మోహన్ రెడ్డి గారు రిక్వెస్ట్ చేశారు)

అధ్యక్షా, ఒక పవిత్ర స్థలం గురించి మాట్లాడుతున్నాను. చిన్నప్పటినుండి తిరుమలకు చాలా సార్లు వెళ్లాను. వెంకటేశ్వర స్వామి అంటే చాలా భక్తి, అభిమానం. వచ్చిన భక్తులందరికి మంచిగా స్వామి వారి దర్శనం కావాలి కదా. చాలా కోట్ల మంది జనం స్వామి వారి దర్శనానికి వస్తున్నారు. మంత్రులకు నీలంరంగు బుగ్గ కార్లు ఎందుకిచ్చారు అధ్యక్షా?

మిస్టర్ చైర్మన్ : దానికి, దీనికి సంబంధం ఏమున్నది?

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, దానికి, దీనికి సంబంధం పెడుతున్నాను ఇప్పుడు. ఎట్లా అంటే..

(నవ్వులు)

ప్రజలకు మంత్రి అని ఎలా తెలియాలి? ఈయన మంత్రి, దారి ఇవ్వాలి లేక ఇంపార్టెన్స్ ఇవాలి, విలువ ఇవ్వాలనే దానిని ప్రజలు తెలుసుకునే విధంగా మంత్రులకు బల్బున్న కారు ఇస్తున్నారు. ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సీ లకు ఏమి ఇచ్చారు? ఒక ఖాళీ లెటర్ ప్యాడ్ ఇచ్చారు. దాని మీద రాసిన లెటర్‌ను టీటీడిలో ఎవరూ లెక్కచేయకపోతే మీరే మమ్ములను కాపాడాలి.

(నవ్వులు)

ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సీ లను టీటీడిలో ఎవరూ ఖాతరు చేయడం లేదు. మీరు నమ్మితే నమ్మండి. లేకపోతే లేదు. ఈవో ఏమిటో, డెప్యూటీ ఈవో ఏమిటో, వాళ్ల కథ ఏమిటో కాని ప్రొటోకాల్ అసలు లేదు. మాకు విలువ లేదు. కమిటీలో పోతే మాత్రం మెంబర్లందరిని బ్రహ్మాండంగా చూస్తారనేది వాస్తవం.

(నవ్వులు)

అస్యూరెన్స్ కమిటీలో ఒకే ఒక సారి వెళ్లాను. ఆ ఒక్కసారి దైవ దర్శనం బాగా చేయించారు. ఇక మరల బంద్.

(నవ్వులు)

మిస్టర్ చైర్మన్ : స్వామి విషయం మర్చిపోయి మన విషయం గురించి మాట్లాడుతున్నారు మోహన్‌రెడ్డి గారూ.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, మన విషయం, స్వామి విషయం, ప్రజల విషయం అన్నీ మాట్లాడాలి. అలా మాట్లాడతారు ఏమిటి చైర్మన్ గారూ? మన విషయం లేనిదే ఇదంతా ఉత్తదేనా.

(నవ్వులు)

అది పద్దతి కాదు. ప్రజలను చూడాలి. స్వామిని చూడాలి. ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సీలకు కూడా ప్రొటోకాల్ ఉండాలి. ఇప్పుడే చెప్పాను కదా మంత్రులకిచ్చే నీలంబుగ్గ కార్లు గురించి.

(నవ్వులు)

మిస్టర్ చైర్మన్ : మోహన్‌రెడ్డి గారూ, మీకు ఇచ్చిన సమయం అయిపోయింది.

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖామంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు మోహన్‌రెడ్డి గారికి మనవి చేసేది ఏమిటంటే, మామూలుగా, అత్యంత పవిత్రమైన దేవాలయంలో జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని చర్చ పెట్టుకున్నాం కాబట్టి మన సౌకర్యాలు, భక్తుల సౌకర్యాలు వీటన్నింటి గురించి చర్చించుకోవడానికి మరో సమయాన్ని కేటాయించుకుందాం. టీటీడీ దేవస్థానానికి వెళ్లినప్పుడు మాత్రమే కాకుండా, ఇతర దేవాలయాలకు కూడా సభ్యులు వెళ్లినప్పుడు శాసనసభ్యులకు ఇవ్వవలసిన గౌరవం ఏమిటి లేక ఇతర మంత్రులకు ఇవ్వవలసిన గౌరవం ఏమిటనే దాని మీద సపరేట్‌గా చర్చ పెట్టుకుంటే బాగుంటుంది. స్వామి సొమ్మును హరించి, అక్రమాలు జరుగుతుంటే దాని గురించి చర్చించే సందర్భంలో సభ్యుల సౌక ర్యాల గురించి మాట్లాడుకున్నారనే భావన ప్రజలలో రాకుండా ఉండటానికి, సభ గౌరవం పెరగడానికి ప్రయత్నిద్దాం. సభ్యుల సౌకర్యాల గురించి వేరే సందర్భంలో మాట్లాడుకుందామని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో మాట్లాడవలసింది ఏమిటంటే, తెఫ్ట్ గురించి, స్వామి వారి ఆస్తులను ఎలా ప్రొటెక్ట్ చేయాలి, ఇప్పుడువచ్చినటువంటి నష్టం ఏమిటి, ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి, ఇంకా తీసుకోవలసిన చర్యలు ఏమైనా ఉన్నాయా మొదలైన వాటి గురించి మాట్లాడుకోవాలి. తిరుపతికి సంబంధించినంతవరకు ఎనాక్ట్‌మెంట్ కింద ఒక సపరేట్ యాక్ట్ ప్రకారం టీటీడీ నడుస్తోంది. అన్ని దేవాలయాల మాదిరి ఎండోమెంట్ యాక్ట్ కింద కాకుండా టీటీడీకి ఒక సపరేట్ హోదా, స్థాయి ఉంది. జాతీయంగా, అంతర్జాతీయంగా అత్యంత ప్రాముఖ్యత కలిగినది తిరుమల దేవాలయం కాబట్టి టీటీడీ వరకు పరిమితం చేసి అక్కడి దేవుడి భద్రత, ఆ ఏరియా మంచి,చెడులను గురించి మాట్లాడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రోశయ్య గారూ ఎలా వెళ్లినా అక్కడ ప్రాధాన్యత ఇస్తారు. దానిలో ఎటువంటి అనుమానం లేదు. ఎం.ఎల్.సీలకు ప్రొటోకాల్ చూడమని చెప్పాం తప్ప రెండో అభిప్రాయం గురించి చెప్పలేదు. సబ్జెక్ట్ గురించి కూడా చెప్పాను. ఆస్తుల ప్రకటన, మెంబర్ల ప్రకటన మొదలైన వాటి గురించి కూడా చెప్పాను కదా. మా ఆవేదనను చెపుతున్నాం కాబట్టి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకోదలిస్తే తీసుకోండి లేకపోతే లేదు. వాస్తవంగా జరుగుతున్న దాని గురించి చెప్పాను. ఇప్పుడు ఒక అధికారికి హార్ట్ ఎటాక్ వచ్చి ఆపరేషన్ అయిన తరువాత అతను చాలా ప్రశాంతంగా ఉంటాడు. ఇంతకు ముందు వలె తిక్కతిక్కగా మాట్లాడడు. చీటికిమాటికి కోపగించుకోడు.అలా సడన్‌గా మంచిగా మారి పోతాడు. చాలా బ్రహ్మాండంగా తయారవుతాడు ఎందుకంటే ఆపరేషన్ అయిపోయింది, చావు దగ్గరకు వెళ్లి వచ్చాడు కాబట్టి మానవత్వంతో ప్రవర్తిస్తాడు. అలాగే, తిరుపతి వెళ్లితే మంచిగా మారతారనేది నా అభిప్రాయం. మంచి జరగాలని, దేవుడు మంచి చేయాలనే ఉద్దేశంతో మనందరం తిరుపతి వెళతాం. టీటీడీలో ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సీలను కొద్దిగా జాగ్రత్తగా చూడాలని కోరుతున్నాను. చాలా దూరం నుండి భక్తులు స్వామిని దర్శించుకోవాలని వస్తారు కాబట్టి దైవ దర్శనానికి వచ్చే ప్రజలను నెట్టివేయవద్దని, తనివితీరా స్వామి వారిని దర్శించుకునే అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను. ప్రజలను నెట్టివేయమని చెప్పేది ప్రభుత్వమే కదా. అవుట్ ఆఫ్ సబ్జెక్ట్ పోవడం లేదు. మాకు ఉన్న ఆవేదనను చెపుతున్నాను. సభా నాయకుడుగా రోశయ్య గారు దీని మీద చర్యలు తీసుకోవాలని మీ ద్వారా రోశయ్య గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.50

శ్రీ ఆర్. రెడ్డప్పరెడ్డి (చిత్తూరు) : అధ్యక్షా, రోజురోజుకూ కొండపైన ట్రాఫిక్ పెరిగిపోతోంది. ఇందుకు కింద తిరుపతిలో విజిటర్స్ జోన్ పెట్టి అక్కడ నుండి రోప్‌వే పెడితే బాగుంటుందనే ప్రపోజల్ గతంలో ఉండేది. దానిని అడ్వాన్స్ స్టేజికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రిగారు కొండపైన కట్టడాలు నిలిపివేయమని చెప్పారు. దానికి సొల్యూషన్ ఏమిటంటే అలిపిరి వద్ద తిరుమల పిలిగ్రిమ్స్ జోన్ అని పెట్టి అక్కడనే గెస్ట్‌హౌస్ సౌకర్యాలుపెట్టి, అక్కడ నుండి రోప్‌వే ప్రతిపాదన చేస్తే బాగుంటుంది. Even after 20 to 30 years, we have to go by rope-way. There is no other way. The earlier the better. కాబట్టి మినిష్టరు గారిని మీ ద్వారా ఈ విషయమ్మై పరిశీలించవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. రెండవవిషయం గర్భగుడిలోకి వెళ్లినప్పుడు అక్కడ చాలామంది యాత్రీకులు నిలబడడము మరియు తోపులాట జరుగుతున్నది. దానికేదన్నా ఎస్కలేటర్ లాంటి విధానం పెడితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. మళ్లీ దానికి శాస్త్రాలు అడ్డు వస్తున్నాయి అని చెబితే లాభం లేదు. ఇందాక నాగేశ్వరరావుగారు చెప్పినట్లు శాస్త్రాలను ఏ విధంగానైనా ఇంటర్‌ప్రెట్ చెయ్యవచ్చు. కాబట్టి ప్రజల సౌకర్యార్థం దానిని పెడితే త్రోపులాటలు తగ్గుతాయి. ముఖ్యంగా దీనివల్ల ఇన్‌ఫ్లూయన్స్ ఉన్నవాళ్లు రెండు నిముషాలు అక్కడ నిలబడడము, ఇన్‌ఫ్లూయన్స్ లేని వాళ్లని త్రోసివెయ్యడము ఇవన్నీ జరగకుండా ఉంటాయి. సాధారణంగా ఈనాడు సమాజంలో విలువలు పడిపోయాయి. Crisis of values అన్ని రంగాలలో ఉన్నాయి. తెలియకుండా దేవుని సొమ్ము తింటామేమో పాపం చుట్టుకుంటుందని ఒకప్పుడు దేవుని ట్రస్ట్ బోర్డులో ఉండాలంటే భయపడేవాళ్లు. ఇప్పుడంతా రివర్స్‌గా ఉంది. అక్కడ పదవులను ఆశించేవాళ్లని కొద్దిగా religious bent of mind, honesty, integrity ఉన్నవాళ్లని ఎంకరేజ్ చేస్తే బాగుంటుంది. కొండపైన ఒక పాయింట్ పెట్టి వెహికిల్స్‌ను ఆపుచేసి, ఎలక్ట్రికల్ వెహికిల్స్‌ను పెడితే కాలుష్యాన్ని నియంత్రించవచ్చు. కొండపైన ఎమ్ఎల్ఏ లేదు, ఎమ్‌పి లేదు పిలిగ్రిమ్స్ అందరూ సమానమనే ఉద్దేశ్యంతో శాశ్వత ప్రాతిపదికపై కృషి చేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House then adjourned at 1.54 p.m. to meet again at 10.00 a.m., on Friday the 28th August, 2009)